


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 327 పేజీలు : 10+4 వెల : 6.50





# ప్రజా పాలన

## అభయహస్తం గ్యారంటీలకు శ్రీకారం

రాష్ట్ర మంత్రివర్గం చేతుల మీదుగా

27 డిసెంబర్ 2023న ప్రజా పాలన దరఖాస్తు ఆవిష్కరణ




జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో

**28 డిసెంబర్ 2023 నుండి 06 జనవరి 2024 వరకు దరఖాస్తులు స్వీకరించబడును**

ప్రగతి పథం... సకలజన హితం... మన ప్రజా ప్రభుత్వం!



న్యూఢిల్లీలోని భారత్ మండపంలో మంగళవారం జరిగిన 'వీర్ బాల్ దివస్' కార్యక్రమంలో బ్యాండ్ వాయిస్తున్న చిన్నారులు

# గాంధీభవన్‌కు కొత్త 'దళపతి'!

సమాయత్తమవుతున్న తరుణంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మానిక్‌రావ్ ఠాక్రేను తెలంగాణ బాధ్యతల నుంచి తప్పించారు. గోవా,దామన్,దాద్రానగర్‌హవేలి బాధ్యతలను ఏఐసిసి అప్పగించింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పరిశీలకురాలిగా పని చేసిన దీపాదాస్ మున్షీని రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలిగా నియమించడం వెనుక ఆమె ఎన్నికల సమయంలో నిర్వహించిన పాత్ర అని కాంగ్రెస్‌శ్రేణులు అంటున్నారు. దీపాదాస్‌మున్షీ పార్టీకి విధేయురాలుగానే కాకుండా తెలంగాణలో నాయకుల మధ్య విభేదాలను సమసిపోయేట్లు చేయడంలో పట్టున్న నాయకురాలిగా ఆమె నిరూపించింది.

**ఓటమిపాలైన నేతలకు టిపిసిసి అధ్యక్షపదవి ఇవ్వొద్దనే ఏఐసిసి నిర్ణయం**

అసెంబ్లీ ఎన్నికల్లో తాజాగా ఓటమి పాలైనవారికి టిపిసిసి అధ్యక్షపదవి కట్టబెట్టకుండా వుండాలని ఏఐసిసి బలంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన సీనియర్ నాయకులు మహ్మద్‌షబ్బీర్ అలీ, మధుయష్కీ, అంజన్‌కుమార్ యాదవ్, తూర్పు జయప్రకాశ్‌రెడ్డి టిపిసిసి పదవి కోరుకుంటున్నారని కాంగ్రెస్ వర్గాలలో చర్చ జరుగుతోంది. మరోవైపు పిసిసి క్యానిర్వహక అధ్యక్షుడిగా కొనసాగుతున్న మహేశ్‌కుమార్ గౌడ్ టిపిసిసి అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ స్థానం ఆయన మహ్మద్ షబ్బీర్ అలీ కోసం త్యాగం చేయడం ఆయనకు ప్లస్‌పాయింట్‌గా మారింది. సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి సైతం టిపిసిసి పీఠం అదిష్ఠించాలని కోరుకుంటున్నారు.రేవంత్‌రెడ్డి వర్గం సభ్యుడిగా ఆయనపై ముద్రపడింది.ఇది ఆయనకు సానుకూలంగా మారే అవకాశం వుంది.బాలకొండ మాజీ ఎమ్మెల్యే ఇరావత్ అనీల్ కుమార్ కూడా టిపిసిసి అధ్యక్షుడి రేసులో వున్నారని ప్రచారం జరుగుతోంది. ఏదీ ఏమైన తెలంగాణలో కాంగ్రెస్ గరిష్ఠంగా 16 కనిష్ఠంగా 12 ఎంపి స్థానాలను దక్కించుకోవాలనే కార్యచరణతో ముందుకెళ్ళుతున్నది. అంటే ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగాలని అత్యధిక కాంగ్రెస్ నాయకులు కార్యక్తలు భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వం నుంచి టిపిసిసి తప్పిస్తే బండి సంజయ్‌ని తప్పించిన బిజెపికి పట్టిన గతి రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పడుతుందని టిపిసిసి అధ్యక్షపదవి నిర్వహించే సమర్థత కలిగిన నాయకుడు రేవంత్‌కు ప్రత్యామ్నయంగా కనుచూపు మేరకు ఎవ్వరు లేరని సామాన్య కాంగ్రెస్ కార్యకర్త అభిప్రాయం.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

ీ ం నేను నగరం శివారు ప్రాంతంనుంచి వచ్చాను. 2019లో సాహితీ కన్‌స్ట్రక్షన్‌కు డబ్బులు కట్టాను. బాధితులు చాలామంది ఉన్నాము. ఆకంపెనీ యజమాని డబ్బు తీసుకుని పరారయ్యాడు. పోలీసులకు సమాచారంఇచ్చాం. రెరాలో ఫిర్యాదుచేశాం. గతప్రభఉత్వం దృష్టికి తీసుకెళ్ళాం.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఈకార్యక్రమం ద్వారా మాసమస్యలు పరిష్కారం అవుతుందని ఇక్కడికి వచ్చాం"అని పేర్కొన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:26/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 221400
2nd Prize Rs.7000/- 68034
3rd Prize Rs.3500/-
00998 10099 14413 16785 19581
24431 24522 29458 61960 93129
4th Prize Rs.200/-
0346 0565 0937 1949 2364 2758 2820
3853 6264 6883
5th Prize Rs.100/-
0021 3351 4015 4293 4299 5185 7572
8316 9517 9618
6th Prize Rs.50/-
0052 2079 3232 4891 6331 7731 9023
0156 2192 3237 4899 6596 7766 9075
0215 2211 3286 5043 6622 7826 9119
0391 2270 3322 5060 6664 7956 9156
0395 2282 3472 5151 6859 7996 9234
0442 2626 3492 5177 7032 8147 9369
0485 2670 3544 5199 7058 8386 9408
0632 2712 3795 5541 7077 8469 9686
0890 2724 3868 5797 7146 8478 9734
0898 2928 3995 5809 7224 8588 9815
0916 2990 4099 5946 7323 8630
1582 3002 4330 5949 7493 8828
1596 3040 4469 6015 7497 8900
1801 3145 4762 6056 7525 8909
1812 3161 4841 6203 7529 8928

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 165316
2nd Prize Rs.7000/- 24828
3rd Prize Rs.3500/-
01136 25106 40678 52049 53333
59786 81266 84673 91206 96239
4th Prize Rs.200/-
0011 1650 3851 3900 4967 5178 5461
5598 7163 7876
5th Prize Rs.100/-
1359 3747 5960 6000 6886 6910 6994
8595 9159 9578
6th Prize Rs.50/-
0007 1502 2999 4331 6207 7582 8590
0129 1595 3035 4388 6222 7633 8804
0153 1637 3061 4417 6435 7682 8903
0235 1714 3094 4482 6496 7708 8979
0320 1943 3154 4512 6501 7879 9342
0383 2038 3256 4554 6533 7974 9504
0434 2110 3293 4586 6573 8106 9641
0684 2128 3308 4774 6694 8165 9742
0698 2205 3656 4874 6748 8280 9771
0750 2222 3816 5158 6811 8301 9787
0827 2400 3829 5197 6918 8352
0926 2463 3925 5247 6957 8418
0987 2670 4013 5584 7078 8487
1275 2703 4166 5875 7360 8536
1489 2854 4185 6130 7430 8545

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:26/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 877238
2nd Prize Rs.7000/- 32475
3rd Prize Rs.3500/-
01697 15091 29173 36742 37334
46390 56731 60919 91803 98528
4th Prize Rs.200/-
0570 0976 2884 3454 4058 4136 7538
9395 9522 9991
5th Prize Rs.100/-
0982 1594 2363 3912 4586 4632 4836
6633 6641 7649
6th Prize Rs.50/-
0027 1729 3101 4915 6773 8417 9396
0149 1775 3167 5023 7161 8497 9399
0260 1838 3521 5147 7262 8502 9437
0359 2246 3600 5288 7391 8578 9487
0564 2282 3679 5302 7539 8586 9529
0616 2305 3719 5308 7560 8607 9531
0736 2479 3919 5579 7572 8665 9575
0782 2608 4052 5624 7720 8753 9700
0860 2639 4150 5847 7729 8978 9835
0974 2658 4241 5881 7849 9012 9887
1382 2719 4461 5909 8165 9021
1416 2915 4615 6033 8242 9036
1454 2931 4662 6192 8260 9060
1505 3022 4783 6239 8295 9207
1620 3080 4787 6417 8326 9352

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 775260
2nd Prize Rs.7000/- 12057
3rd Prize Rs.3500/-
23108 35573 45526 58026 62114
74849 78645 90447 91793 98993
4th Prize Rs.200/-
0479 1703 2508 3165 3306 4222 4323
5363 5732 7636
5th Prize Rs.100/-
0009 0165 0953 1032 3274 3413 5810
6414 7524 8810
6th Prize Rs.50/-
0027 1815 2854 4343 6112 7472 8948
0112 1869 2912 4404 6141 7552 8972
0390 1919 3143 4650 6146 7596 9017
0432 2047 3216 4662 6311 7619 9044
0491 2075 3264 4663 6326 7630 9201
0773 2092 3402 4731 6366 7742 9223
1020 2147 3441 4841 6557 7799 9243
1065 2205 3495 5023 6563 7910 9318
1210 2523 3673 5420 6680 7912 9693
1285 2570 3799 5502 6739 7963 9943
1357 2587 3837 5582 6750 8182
1382 2595 3852 5633 6757 8480
1581 2644 3938 5692 6880 8491
1719 2673 4059 5812 7225 8664
1772 2697 4266 5821 7385 8869

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:26/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 417450
2nd Prize Rs.7000/- 52761
3rd Prize Rs.3500/-
08881 26592 26645 31201 40282
66660 66762 89671 93016 93110
4th Prize Rs.200/-
0757 1904 2825 3326 4099 4758 5434
6788 6893 7827
5th Prize Rs.100/-
1465 3637 4121 4218 5411 5584 5779
7924 8113 9967
6th Prize Rs.50/-
0217 0985 2665 4055 6659 7921 9000
0320 1036 2814 4144 6709 7980 9161
0397 1190 2903 4516 6814 8125 9273
0440 1283 3007 4570 6832 8144 9353
0498 1292 3031 4576 6891 8197 9510
0569 1328 3046 5016 6895 8306 9623
0576 1737 3150 5075 6972 8354 9626
0588 1834 3181 5468 7026 8668 9632
0590 1887 3210 5677 7100 8779 9744
0628 1902 3218 5829 7241 8811 9986
0698 1943 3372 5857 7458 8858
0730 2106 3511 6057 7623 8901
0959 2327 3725 6142 7691 8902
0960 2332 3799 6233 7776 8914
0965 2509 3940 6409 7881 8971

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 681196
2nd Prize Rs.7000/- 91318
3rd Prize Rs.3500/-
03585 14073 19292 25944 32932
37461 38999 44493 46925 79971
4th Prize Rs.200/-
0544 2519 3317 3572 3782 4457 5756
6584 7761 7869
5th Prize Rs.100/-
2545 2731 4111 4661 5195 5306 5364
9429 9658 9939
6th Prize Rs.50/-
0041 1985 3292 4551 5890 7702 9203
0076 2163 3305 4584 5923 7864 9247
0083 2190 3444 4647 5983 7962 9469
0162 2198 3471 4675 6138 7972 9501
0188 2210 3623 4869 6424 8077 9652
0202 2229 3696 4939 6446 8239 9737
0521 2231 3720 5041 6457 8301 9790
0555 2308 3823 5166 6558 8308 9829
0704 2535 3831 5189 6839 8475 9878
0866 2630 4006 5420 6927 8476 9930
1093 2634 4197 5425 6976 8603
1407 2711 4219 5526 7165 8644
1543 2945 4264 5617 7308 8672
1805 2948 4450 5661 7579 8781
1962 3144 4506 5806 7637 8923

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:26/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 132735
2nd Prize Rs.7000/- 81388
3rd Prize Rs.3500/-
00715 08913 08925 25225 26893
41372 55001 61734 80382 95622
4th Prize Rs.200/-
4108 4284 4534 5003 5073 5298 6601
9603 9746 9824
5th Prize Rs.100/-
0093 0889 1866 2323 2910 3393 5505
5679 6182 9583
6th Prize Rs.50/-
0068 1807 3479 4972 6602 7894 8821
0357 1865 3545 5119 6789 7979 9004
0400 1928 3610 5140 6797 8003 9234
0621 2111 3943 5203 6798 8011 9334
0628 2284 3952 5269 6826 8017 9419
0684 2286 3958 5339 6889 8139 9510
0823 2352 4079 5543 6997 8207 9523
1013 2417 4181 5841 7021 8211 9533
1052 2515 4380 5957 7087 8262 9649
1056 2596 4485 5964 7175 8399 9735
1089 2726 4490 5999 7519 8476
1101 2752 4567 6226 7577 8497
1121 2757 4676 6457 7698 8611
1287 3371 4925 6487 7794 8628
1405 3421 4957 6527 7875 8708

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 965261
2nd Prize Rs.7000/- 55901
3rd Prize Rs.3500/-
05508 19998 20529 25674 48401
64081 66784 75014 80002 93108
4th Prize Rs.200/-
0661 2271 4194 4509 5984 7886 8020
8796 9354 9825
5th Prize Rs.100/-
0126 0238 1514 1731 2134 3350 5176
6897 9674 9717
6th Prize Rs.50/-
0004 1836 3006 4793 6246 7857 9176
0045 1847 3382 4880 6296 7915 9310
0093 1932 3449 5171 6549 8167 9312
0249 2053 3509 5250 6569 8203 9489
0279 2119 3540 5257 6837 8349 9520
0473 2140 3733 5326 7042 8357 9531
0550 2167 3762 5431 7107 8390 9636
0573 2168 3984 5534 7341 8441 9691
1040 2255 4043 5561 7362 8525 9710
1182 2329 4226 5614 7435 8592 9951
1212 2446 4260 5749 7441 8699
1240 2616 4602 5750 7574 8923
1296 2837 4608 5856 7655 8979
1714 2882 4742 6002 7734 9088
1776 2992 4781 6113 7836 9116

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:26/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 836494
2nd Prize Rs.7000/- 29229
3rd Prize Rs.3500/-
02124 08677 16480 16801 19160
39650 50773 56805 68026 88453
4th Prize Rs.200/-
0348 2916 2950 3893 5108 5567 6983
7238 7601 9805
5th Prize Rs.100/-
0902 3814 5838 5896 6163 6359 8173
8187 9073 9460
6th Prize Rs.50/-
0064 1384 2561 4718 5918 7761 9028
0070 1447 3116 4737 6038 7986 9140
0075 1478 3139 4920 6078 7992 9144
0085 1598 3278 4960 6082 8059 9238
0144 1601 3308 4970 6529 8222 9426
0303 1626 3488 5012 6693 8272 9713
0357 1657 3540 5167 6698 8311 9761
0436 1663 3607 5249 6727 8356 9823
0475 1766 3734 5263 7000 8533 9878
0645 1829 3736 5306 7012 8576 9955
0824 1935 3832 5348 7153 8709
0828 1947 3852 5541 7283 8924
0868 2162 3947 5621 7416 8939
0921 2215 3983 5741 7452 8959
1003 2477 4619 5774 7469 9007

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 935365
2nd Prize Rs.7000/- 47920
3rd Prize Rs.3500/-
28570 29161 41915 51013 71241
72128 72775 73146 85063 85740
4th Prize Rs.200/-
0634 2321 3127 3293 4148 5126 5509
6738 6920 9476
5th Prize Rs.100/-
0779 1035 1579 1604 3248 4596 4654
4942 6872 8808
6th Prize Rs.50/-
0012 1329 3081 4196 6077 7418 8883
0114 1388 3112 4430 6112 7439 9069
0139 1395 3180 4534 6167 7567 9124
0145 1465 3208 4613 6244 7789 9180
0156 1486 3220 5159 6255 7859 9213
0189 1505 3435 5193 6317 8172 9290
0232 1560 3651 5374 6423 8200 9291
0389 1766 3695 5430 6459 8220 9385
0423 1830 3793 5452 6804 8264 9478
0584 1838 3816 5511 6825 8273 9934
0752 1946 3896 5564 6907 8329
0882 2397 3918 5609 6966 8488
1051 2579 3986 5666 7068 8649
1128 2582 3998 5897 7111 8855
1220 2875 3999 5982 7387 8863

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:26/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 347705
2nd Prize Rs.7000/- 93621
3rd Prize Rs.3500/-
14639 25856 36703 47343 47986
58180 69237 69657 71999 82626
4th Prize Rs.200/-
1500 2800 3289 3367 6704 8086 8520
8555 8816 9818
5th Prize Rs.100/-
2533 2980 4493 5983 7175 7391 7908
7984 8991 9432
6th Prize Rs.50/-
0054 1342 3166 4943 6513 7291 8504
0275 1682 3530 4962 6689 7341 8845
0418 1749 3549 5356 6750 7367 9204
0426 1752 3569 5460 6794 7400 9212
0612 1796 3620 5501 6826 7451 9327
0715 1929 3760 5576 6899 7516 9443
0912 2068 3798 5765 6965 7615 9459
0938 2134 3825 5794 6982 7722 9531
0977 2167 3863 5846 7003 7742 9620
0992 2337 3990 5889 7060 7759 9986
1151 2368 4019 6138 7112 7803
1166 2523 4119 6169 7132 7968
1173 2791 4225 6210 7135 8024
1293 2975 4270 6453 7253 8080
1302 3036 4806 6461 7260 8457

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 946257
2nd Prize Rs.7000/- 79955
3rd Prize Rs.3500/-
13575 24532 35762 46607 57650
68639 79161 81672 92245 92833
4th Prize Rs.200/-
0268 1539 2001 3586 4029 7136 7348
7932 8480 9182
5th Prize Rs.100/-
0294 0296 1598 2075 2297 3393 6017
6804 7017 9736
6th Prize Rs.50/-
0303 1750 3137 4761 6137 7891 9274
0360 1768 3159 4913 6299 7945 9325
0504 1773 3447 5003 6507 7958 9391
0562 1784 3449 5144 6530 8011 9443
0598 1844 3610 5197 6534 8173 9531
0718 1871 3723 5236 6642 8179 9549
0739 2059 3725 5293 6763 8316 9667
0786 2257 3962 5400 6854 8367 9778
1011 2606 4103 5501 6923 8556 9948
1072 2610 4232 5566 6958 8786 9953
1178 2649 4282 5571 7101 8793
1200 2656 4386 5655 7310 8800
1287 2855 4457 5773 7320 9077
1384 3122 4470 5828 7471 9200
1749 3126 4710 6085 7682 9250

# పెండింగ్ నిధులివ్వండి

రావాల్సిన హక్కులను సాధించటంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రధానితో చర్చించామని ఈ సందర్భంగా వెల్లడించారు. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం 2015 నుంచి 2021 వరకు ప్రతి ఏటా రూ.450 కోట్లు చొప్పున రూ.2250 కోట్లను కేంద్రం విడుదల చేసిందని, 2019-20,2021-22, 2022-23,2023-24 సంవత్సరాలకు సంబంధించి పెండింగ్ గ్రాంట్లు రూ.1800 కోట్లు విడుదల చేయాలని సిఎం,డిప్యూటీ సిఎం ప్రధానమంత్రిని కోరారు. పెండింగ్‌లో ఉంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2233.54 కోట్లు(2022-23కు సంబంధించి రూ.129.69 కోట్లు, 2023-24కు సంబంధించి రూ.1608.85 కోట్లు) వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం కోసం మొదటిసారి ప్రధానిని మర్యాద పూర్వకంగా కలిశామని తెలిపారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీని సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్ట ప్రకారం రెండు రాష్ట్రాల్లోనూ ఒక్కో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని తెలిపారని, అందుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించినందున తెలంగాణలోనే అదే మాదిరి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరామని భట్టి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఐటిఐఆర్ ప్రాజెక్టును మంజూరు చేయాలని కోరామని వివరించారు. తెలంగాణకు ఒక ఐఐఎం,సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని అడిగామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేతల ఆర్థిక అరాచకత్వం వల్ల ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయిందని ఆయన విమర్శించారు. అప్పుల్లో కూరుకున్న తెలంగాణకు ఆర్థిక సాయం చేయాలని ప్రధానిని విజ్ఞప్తి చేశామని చెప్పారు. కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న నిధులు త్వరగా విడుదల చేయాలని కోరినట్లు వెల్లడించారు. తాము చేసిన విజ్ఞప్తుల పట్ల ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇస్తామన్నారని తెలిపారు. ఎఫ్ఆర్‌బిఎం పరిమితి సడలింపు గురించి అడగలేదని వివరించారు. కానీ విభజన చట్టం ప్రకారం ఇవ్వాల్సినవి మంజూరు చేయాలని కోరామన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి కూడా ప్రధానికి వివరించామని పేర్కొన్నారు. ఒక రాష్ట్రానికి కేంద్రం చేసే సహాయాన్ని చేస్తామని ప్రధాని అన్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిశాఖాపరంగా కేంద్రం నుంచి పెండింగ్ నిధులు గురించి నివేదిక ఇచ్చామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేసినం దని ఆరోపించారు. కేంద్రం నుంచి రావాల్సినవి గత ప్రభుత్వం తీసుకురాలేక పోయిందని, మేము తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

**ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లిన అంశాలు**

రాష్ట్రంలో 14 రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రతిపాదనలు పంపించాం, అందులో కేవలం రెండింటికీ ఆమోదం తెలిపారు. మిగతా 12 రహదారుల అప్‌గ్రేడ్‌ను ఆమోదం తెలపాలి. ములుగులోని గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం పూర్వఖమ్మం జిల్లాలో ఉక్కు కర్మాగారం(బయ్యారం స్టీల్ ప్లాంట్) ఏర్పాటుకు కేంద్రం హామీ ఇచ్చినందున దానిని వెంటనే నెరవేర్చాలి. అలాగే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సి ఉండగా పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తామని రైల్వేశాఖ ప్రకటించింది. దానికి అదనంగా కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. 2010లో నాటి కేంద్ర ప్రభుత్వం బెంగుళూర్,హైదరాబాద్‌లకు ఐటిఐఆర్‌ను ప్రకటించింది. కానీ 2014లో కేంద్రంలో ప్రభుత్వం మారిన తర్వాత హైదరాబాద్ ఐటిఐఆర్‌ను పక్కన పెట్టారు. హైదరాబాద్ ఐటిఆర్‌ను వెంటనే పునరుద్ధరించాలి. పిఎం మిత్రం కింద గుర్తించిన ఏడె మెగా జౌళి పార్కుల్లో వరంగల్‌లోని కాకతీయ మెగా జౌళి పార్కును బ్రౌన్ ఫీల్డ్ పార్కుగా ప్రకటించడంతో దానికి రావాల్సినన్ని నిధులు రానందున వెంటనే దానిని గ్రీన్‌ఫీల్డ్‌లోకి మార్చాలి. ప్రతి రాష్ట్రానికి ఐఐఎం మంజూరు చేయాలనే ప్రతిపాదన ఉంది. తెలంగాణలో ఐఐఎం లేనందున హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలి. అందుకు తగిన స్థలం అందుబాటులో ఉంది. కేంద్రం కోరితే ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రెండు సైనిక పాఠశాలలు రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో సైనిక స్కూల్ లేనందున సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో సైనిక పాఠశాల ఏర్పాటు చేయాలి. భారతీయ సైన్యానికి సంబంధించిన ప్రధాన కార్యాలయాలు అన్ని ప్రాంతాల్లో ఉన్నా దక్షిణాదిలో లేనందున పుణెలో ఉన్న ప్రధాన కార్యాలయాన్ని సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు తరలించాలి. రాష్ట్ర పునర్విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లోని ప్రభుత్వ సంస్థల విభజన,పదో షెడ్యూల్‌ని సంస్థల అంశాలను పరిష్కరించాలి. ఢిల్లీలోని ఉమ్మడి భవన్ విభజనకు సహకరించాలని ప్రధాని నరేంద్రమోడికి సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

# 28న తెలంగాణలో అమిత్‌షా పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్26:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటన ఖరారైంది. డిసెంబర్ 28న మధ్యాహ్నం 12.05 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న అమిత్‌షా... అక్కడి నుంచి నేరుగా నోవాటెల్ హోటల్‌క వెళ్తారు. నోవాటెల్‌లో మధ్యాహ్నం 12.20 గంటల నుంచి 1.45 గంటల వరకు పార్టీ ముఖ్యనేతలతో సమావేశమవుతారు. అనంతరం 1.50 గంటలకు కొంగర కలాన్‌లో జరిగే బిజెపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొననున్నారు.

# నేటి నుంచి జనవరి 10 దాకా పెండింగ్ చలాన్ల రాయితీ.. ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ట్రాఫిక్ చలాన్ల విషయంలో సర్కారు ఈ నెల 22వ తేదీన ప్రకటించిన రాయితీకి సంబంధించి మంగళవారం జిఓ విడుదల అయ్యింది. ఆర్టీసీ బస్ డ్రైవర్లకు, తోపుడు బళ్ల వారికి 90 శాతం, ద్విచక్ర వాహనాలకు 80 శాతం, ఫోర్ వీలర్లు, ఆటోలకు 60 శాతం, భారీ వాహనాలకు 50 శాతం వరకు సర్కారు డిస్కౌంట్ ప్రకటించడం తెలిసిందే. దీనిపై అధికారికంగా ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఈ జిఓ మేరకు మంగళవారం నుంచి జనవరి 10 వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను చెల్లించేందుకు అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలో 2022 మార్చి 31వ తేదీ వరకు రెండు కోట్ల 40 లక్షల పెండింగ్ చలాన్లు వుండగా వీ టిని తగ్గించుకునేందుకు గత ఏడాది సర్కారు రాయితీ ఇవ్వడం తెలిసిందే. అప్పట్లో 45 రోజుల పాటు రాయితీ చెల్లింపులకు అవకాశం లభించగా సర్కారుకు 300 కో ట్ల రూపాయల ఆదాయం రావడం విదితమే. అప్పట్లో 65 శాతం వరకు పెండింగ్ చలాన్ల చెల్లింపులు జరగగా ఆ తరువాత చలాన్లు మళ్లీ పెరిగి ఇప్పుడు రెండు కోట్ల వరకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో వీటిని తగ్గించుకునేందుకు సర్కారు రాయితీ ప్రకటించింది. తాజా రాయితీ ద్వారా సర్కారు ఖజానాకు కనీసం 250 కోట్ల రూపా యల వరకు ఆదాయం లభిస్తుందని అధికారులు అంచనా వేయసాగారు.



కోల్‌కతాలోని ఓ గురుద్వారాలో మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# తాజా కొవిడ్‌లో మొదటి మరణం

రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో 8 పాజిటివ్ కేసులు కొత్తగా నమోదయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 59 పాజిటివ్ కేసులు కొనసాగుతున్నాయి. ఈ రోజు నలుగురు కరోనా పాజిటివ్‌కి చికిత్స తీసుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రిలో ఇద్దరు మరణించగా వారికి కరోనా పరీక్షలను నిర్వహిస్తే పాజిటివ్‌గా వచ్చినట్టు తేలిందని వైద్యులు ప్రకటించారు. అయితే వారు కరోనా కోసం చికిత్స తీసుకోవడానికి రాలేదని వారు దీర్ఘకాలిక రోగాలలో బాధపడుతూ ఇతర రోగాలకు చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికివచ్చారని.. వారికి ఆపరేషన్ చేయాల్సి రాగా.. అందుకోసం కరోనా పరీక్షను నిర్వహించగా వారికి పాజిటివ్ వచ్చినట్టు వైద్యులు చెబుతున్నారు. తెలంగాణలో కరోనా మరణంపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. రాష్ట్రంలో కొవిడ్ కారణంగా ఎవరూ మరణించలేదని తెలిపారు. కొవిడ్ మరణం నమోదు అంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని వెల్లడించారు. ఉస్మానియాలో మరణించిన వ్యక్తులకు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పారు. కరోనాపై అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, రాష్ట్రంలో కొవిడ్ టెస్టులను రోజుకి 4 వేలకు పెంచామని మంత్రి తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ కొవిడ్‌పై అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. కొత్త వేరియంట్‌తో దగ్గు, జలుబు, జ్వరం లక్షణాలు ఉంటాయని.. కొత్త వేరియంట్ ప్రమాదకరమైంది కానప్పటికీ ప్రజలు జాగ్రత్తలు పాటించడం మంచిదని అటు వైద్యులతోపాటు.. ఇటు ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది.

**రాష్ట్రంలో మరో 8 కరోనా పాజిటివ్ కేసుల నమోదు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్26:** గడిచిన 24 గంటల్లో తెలంగాణలో 8 కోవిడ్ పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజులో 1333 కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయగా 8 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు మంగళవారం సాయంత్రం రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ బులిటెన్ విడుదల చేసింది. కొత్తగా నమోదైన ఎనిమిది కేసులు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ఒక్కరోజు వ్యవధిలో కరోనా మహమ్మారి నుంచి నలుగురు కోలుకోగా... మరో 59 మంది చికిత్స తీసుకుంటున్నట్లు వైద్యఆరోగ్య శాఖ తెలిపింది. మరో 30 మంది రిపోర్టులు రావాల్సి ఉందని ఆరోగ్యశాఖ పేర్కొంది. ఇక తాజా కేసులతో రాష్ట్రంలో ఇప్పటి వరకు(మహమ్మారి ప్రారంభం నుంచి) కరోనా కేసుల సంఖ్య 8,44,566కు చేరుకుననట్లు వైద్య ఆరోగ్యశాఖ తన బులిటెన్‌లో తెలిపింది. ఇప్పటి వరకు 8.40.396 మంది కోవిడ్ నుంచి బయటపడ్డారు. ఇప్పటి వరకు కోవిడ్ కారణంగా రాష్ట్రంలో 4,111 మంది మృత్యువాతపడ్డారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పోస్టుల కసరత్తు

## సోనియా, ఖర్గేలతో రేవంత్ భేటీ, నేడు హైదరాబాద్‌కు రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్26:** ప్రధాని నరేంద్రమోడీతో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యేందుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఢిల్లీ వెళ్లారు. ప్రధానితో భేటి ముగిసిన అనంతరం రాత్రికి అక్కడే ఉండి పలువురు కాంగ్రెస్ పెద్దలను కలిశారు. ముందుగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ పక్ష నేత, పార్టీ అధినేత్రి సోనియాగాంధీతో సమావేశం అయ్యారు. మొదట ఢిల్లీలోని ఆమె నివాసానికి చేరుకున్న సిఎం రేవంత్ పార్లమెంట్ ఎన్నికలు, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం. అలాగే ప్రధాని మోడీతో భేటీ గురించి సోనియాగాంధీకి వివరించినట్లు సమాచారం. సోనియాతో భేటీ అనంతరం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో కలిసి సిఎం రేవంత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశాన్ని ప్రధానంగా చర్చించారని తెలుస్తోంది. అయితే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున తీసుకోవాల్సిన చర్యలపై అధిష్ఠానం సలహాలు తీసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు పార్లమెంట్ ఎన్నికలపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. బుధవారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తిరిగి హైదరాబాద్‌కు రానున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి పూర్తి, ఆరుద్ర రా.11.25,
వ.ఉ.7.08-8.49,
దు.ఉ.11.46-12.30
శుభసమయం ఉ.5.30-6.10, మూల కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆశించిన ఋణాలు లభిస్తాయి. ముఖ్యమైన పనులలో జాప్యం చోటు చేసుకుంటుంది.

**వృషభం :** మధ్యవర్తిగా వ్యవహరించి ఒక శుభకార్యాన్ని సానుకూల పరుస్తారు.

**మిథునం :** ధనాదాయ మార్గాలు కలిసి వస్తాయి. మేలు కలిగించే ఉత్తర్వులను అందుకోగలుగుతారు.

**కర్కాటకం :** మీ సలహాలు, సూచనలు సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు తీసుకుంటారు.

**సింహం :** మీలోని ప్రతిభాపాటవాలకు తగిన విధంగా అవకాశాలు అందివస్తాయి.

**కన్య :** ప్రతిష్ఠాత్మకమైనటువంటి సంస్థలలో సభ్యత్వం లభిస్తుంది. సొంత నిర్ణయాలు లాభిస్తాయి.

**తుల :** జ్యోతిష్యం, వాస్తు వంటి సనాతన సాంప్రదాయ విద్యలపైన మక్కువ చూపుతారు.

**వృశ్చికం :** అలంకార సామాగ్రి, గృహోపకరణ సామాగ్రి వ్యాపారస్తులకు అనుకూలం.

**ధనుస్సు :** సర్దుకుపోయే వ్యక్తిత్వం వలన లబ్ధిని పొందుతారు. పాత ఋణాలు తీరుస్తారు. వస్తు లాభం.

**మకరం :** ఆదాయ, వ్యయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. సమధర్మాన్ని పాటిస్తారు.

**కుంభం :** లక్కీడ్రాలు, స్పెక్యులేషన్స్ వంటి వాటికి దూరంగా ఉండటం మంచిది. వాహన యోగ సూచన.

**మీనం :** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు. శక్తిని మించి వాగ్దానాలు చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేడే సింగరేణి ఎన్నికలు

పర్యవేక్షించేందుకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ నుండి 13 మంది అధికారులను నియమించారు. సింగరేణి కాలరీస్ వ్యాప్తంగా 6 జిల్లాల పరిధిలో మొత్తం 11 డివిజన్లు ఉన్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం ఈ డివిజన్లలో సింగరేణి ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల పోలింగ్ కోసం 700 మంది సిబ్బందిని వినియోగించారు. ఓటింగ్‌లో సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న సిబ్బందిలో 39,749 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీటి నిర్వహణ కోసం నియమించిన అధికార్లతో పాటు, ప్రభుత్వం తరపు నుండి పోలీస్, రెవెన్యూ శాఖలు సింగరేణి గుర్తింపు సంఘానికి జరుగుతునన ఎన్నికలకు సహకరిస్తాయి. ఎన్నికల విధుల్లో వినియోగించే సిబ్బందికి ఇప్పటికే నాలుగు చోట్ల శిక్షణ ఇచ్చారు. గోదావరి ఖనిలో రామగుండం రీజియన్‌కు సంబంధించిన వారికి, బెల్లంపల్లి రీజియన్‌కు సంబంధించి మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోను, కొత్తగూడెం రీజియన్‌కు సంబంధించి కొత్తగూడెంలో, భూపాలపల్లి రీజియన్ పరిధిలో ఎన్నికలు నిర్వహించే సిబ్బందకి భూపాలపల్లి కేంద్రంగా శిక్షణ ఇటీవలే శిక్షణను పూర్తి చేశారు. కాగా ఎన్నికలు నిర్వహించి రోజునే ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 27వ తేదీ రాత్రి పొద్దుపోయిన తర్వాత తుది ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉందని ఎన్నికల అధికారి వెల్లడించారు. సింగరేణి వ్యాప్తంగా ఉనకప 11 డివిజన్లలో అత్యధిక డివిజన్లలో విజయకేతనం ఎగరవేసిన కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా ఆవిర్భవించనుంది. సింగరేణి కార్మికుల సమస్యలతో పాటు, సంస్థ యాజమాన్యంతో జరిగే చర్చల్లో గుర్తింపు పొందిన కార్మిక సంఘానికి మాత్రం పాల్గొనే అవకాశం ఉంటుంది. కాగా సింగరేణి ఎన్నికల నిర్వహణ కోసం ఈ నెల 27వ తేదీని ఖరారు చేస్తూ హైదరాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఇటీవల అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగిన నేపథ్యంతో సింగరేణి ఎన్నికలను వాయిదా వేయాలని రాష్ట్ర సర్కార్‌తో పాటు, వివిధ కార్మిక సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి. అయితే ముందు అంగీకరించిన విధంగా ఈ నెల 27వ తేదీన సింగరేణి కాలరీస్‌లోని గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరపాల్సిందేనని ధర్మాసనం ఆదేశాలు ఇవ్వడంతో అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 327 పేజీలు : 10+4 వెల : 6.50

నేటి నుంచి జనవరి 10 దాకా
పెండింగ్ చలాన్ల రాయితీ 2లో

తమిళిసై పోటీకి
అధిష్టానం గ్రీన్‌సిగ్నల్! 7లో


# పెండింగ్ నిధులివ్వండి



న్యూఢిల్లీలో మంగళవారం ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి

## పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించాలి
## హైదరాబాద్ ఐటిఆర్‌ను వెంటనే పునరుద్ధరించాలి
## స్టీల్‌ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి
## బిఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం..
## ప్రధానికి వివరించామన్న సిఎం రేవంత్
## ఎఫ్ఆర్‌బిఎం పరిమితి సడలింపుపై అడగలేదు
## ప్రధాని నరేంద్ర మోడీతో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్26:** ప్రభుత్వ పరంగా, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధాని నరేంద్రమోడీని కలిశామని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సమాఖ్య స్ఫూర్తిలో భాగంగానే ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిశామని ఈ సందర్భంగా చెప్పారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంగళవారం సాయంత్రం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆయన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను వారు ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రధానిమోడీతో జరిగిన భేటీకి సంబంధించిన విషయాలను సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో డిప్యూటీ సిఎం విక్రమార్క తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడించారు. నీళ్లు,నిధులు, నియామకాలు కోసం కొట్లాడి తెలంగాణను తెచ్చుకున్నామని ఆయన గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం ≫2



# తాజా కొవిడ్‌లో మొదటి మరణం

## ఉస్మానియాలో మృతి కొవిడ్ వల్ల కాదు: వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ
## ఇద్దరు జూనియర్ డాక్టర్లకు పాజిటివ్
## రాష్ట్రంలో 8 కరోనా కేసులు నమోదు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు పెరగడమే కాకుండా ఏకంగా రెండు మరణాలు కూడా జరిగాయని ప్రచారం సాగుతోంది. అయితే అవి కరోనాతో జరిగిన మరణాలు కావని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఉస్మానియాలో మరణించిన ఇద్దరు కూడా ఇతర ఆరోగ్య సమస్యలతోపాటు దీర్ఘకాలిక వ్యాధులతో చికిత్స పొందుతూ మరణించారని ప్రకటించారు. ఉస్మానియా ఆసుపత్రిలోని ఇద్దరు జూనియర్ డాక్టర్లకు కరోనా పాజిటివ్‌గా తేలింది. అయితే అది జేఎన్-1 వేరియంటా? కాదా? అనేది పరీక్షల అనంతరం స్పష్టమవుతుందని డాక్టర్లు తెలిపారు. తగ్గుముఖం పట్టిందనుకున్న కరోనా మహమ్మారి మరోసారి విస్తరిస్తోంది. రోజు రోజుకి రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ≫2

# గాంధీభవన్‌కు కొత్త 'దళపతి'!



## పిసిసి చీఫ్ రేసులో పలువురు
## లోక్‌సభ ఎన్నికలకు ముందా! తర్వాతా?
## జోరుగా సాగుతున్న చర్చలు

**హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్యరావు ఠాక్రే స్థానంలో దీపాదాసు మున్షీని నియమించడంతో ఇక టిపిసిసి అధ్యక్షుడి మార్పుపై రాజకీయవర్గాలలో వూహాగానం మొదలైంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవి బాధ్యతలు తీసుకున్నప్పటికి ఇంకా టిపిసిసి అధ్యక్షపదవిని నిర్వహిస్తున్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా 73 నియోజకవర్గాలు సందర్శించి సుమారు 86 బహిరంగసభల్లో పలు వీధుకూడలి సమావేశాల్లో రోడ్‌షోషలలో ఆయన పాల్గొని చెమటోడ్చారు. రేవంత్‌రెడ్డి పరిశ్రమ కారణంగా నిస్తేజంగా వున్న కాంగ్రెస్‌కు జవసత్వాలు వచ్చాయనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీని నియమిండచంతో ఇక లోక్‌సభ ఎన్నికల ముందే టిపిసిసి అధ్యక్షుడి మార్పు కూడా వుంటుందని అంతా భావిస్తున్నారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్‌సభ్యులు గెలిపించే సత్తా సిఎం బాధ్యతలు నిర్వహిస్తున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి మాత్రమే ఉందని ఆయన నేతృత్వంలోనే ఎన్నికలు జరుగాలని కాంగ్రెస్ శ్రేణుల్లో అత్యధికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఠాక్రే స్థానంలో దీపాదాస్ మున్షీ రావడంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడి మార్పు తథ్యం అది లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతుందా? లేక లోక్‌సభ ఎన్నికల తరువాత జరుగుతుందా? అనే చర్చ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రంగా కొనసాగుతోంది. మాణిక్‌రావ్‌ఠాక్రే ఎన్నికల ముందు వామపక్షాలతో, బిసి,ఎస్సీ కులసంఘాల నేతలను ముఖ్యంగా వైసిపి ఎంపి ఆర్ కృష్ణయ్యను గాంధీభవన్‌కు రప్పించి వారితో సమావేశం కావడం తీవ్ర విమర్శలకు దారితీసింది.ఎన్నికల సమయంలో పార్టీకి నష్టం కలిగించేరీతిలో వ్యవహరించారనే ఆరోపణలు ఆయన ఎదుర్కొనాల్సి వచ్చింది.ప్రోటోకాల్ వాహనంలో కాకుండా ప్రైవేటు వాహనాల్లో ఠాక్రే వెళ్ళడంతో వివాదాలకు కేంద్ర బిందువయ్యారు. అంతేకాదు ఠాక్రే, రాష్ట్ర నాయకత్వంతో బేధాభిప్రాయాలున్న నాయకులను ఏకతాటిపై తీసుకురాలేక పోవడాన్ని ఏఐసిసి తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. అందుకే పార్లమెంట్ ఎన్నికలకు ≫2



ఖమ్మంలో మంగళవారం ప్రజాపాలన సన్నాహక సమావేశంలో మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి, పొంగులేటి

# రేపటి నుంచే ప్రజాపాలన

## ఆరు గ్యారంటీల అమలుకు చర్యలు
## జనవరి 6 దాకా దరఖాస్తుల స్వీకరణ
## అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో సభలు: మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి

**ఖమ్మం, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** 6గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం అమలుకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులతో మంత్రులు ప్రజా పాలన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.... ఈ నెల 28 నుండి జనవరి 6వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. పేద ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. పథకాలు అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదవారి నుండి వచ్చే ప్రతి దరఖాస్తుకు సానుకూలంగా స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని, పరిధికి మించితే మంత్రుల దృష్టికి తేవాలని అన్నారు. గత 10ఏండ్లలో రాష్ట్రంలో పేదవారికి ఇల్లు, రేషన్, ఆరోగ్యం, ఉద్యోగాలు ఇవ్వలేక పోయామన్నారు. ప్రజా పాలనలో గ్రామ సభలు చేపట్టి సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించాలన్నారు. మహిళలకు ఫ్రీ బస్ ప్రయాణం ఎంతో మంది మహిళలు పనులకు వెళ్ళడానికి స్వంత అవసరాలకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంచి అమలు చేస్తున్నామన్నారు. 100 రోజులలోనే హామీలన్ని అమలు చేస్తామన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో పేదలు, గిరిజనులు ఎక్కువగా ఉంటారని, బాధ్యతగా, సమన్వయంతో టీమ్‌గా విధులు నిర్వర్తించాలని, అధికారులు 18గంటలు కష్టపడాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... 6గ్యారంటీలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేనప్పటికి ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. ప్రజా పాలనపై అధికారులు స్పష్టత రావాలని, కార్యక్రమం బాగుగా జరిగిందనే కీర్తి పొందాలన్నారు. అనంతరం రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..... ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి స్వీకారం చుట్టిందని, ఈ నెల 28 నుండి జనవరి 6వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలోని ప్రతీ వార్డులలో సభ నిర్వహించి, ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. గ్రామ సభల షెడ్యూల్ ముందస్తుగా తెలియజేయాలని, ప్రణాళికాబద్ధంగా ప్రజలు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖమ్మం జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో మంగళవారం ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న అధికారులు

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**హైదరాబాద్, డిసెంబరు 26,ప్రభాతవార్త:** అర్థరాత్రి, తీవమైన చలి, వందల కిలోమీటర్ల దూరం ఇవేవీ వారికి అడ్డం కావట్లేదు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభవన్ ఎదుట వేకువజామునుంచే వరుసలో నిలుచుంటున్నారు. ప్రజవాణికి వస్తున్న ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారం అయితే చాలా తమకు ఇవన్నీ కష్టాలుగా అనిపించవు అంటున్నారు. ఉదయం 10గంటలలోపు చేరుకున్నవారే ఆర్జీ చేసుకునేందుకు అర్హులు అని ప్రభుత్వం తేల్చిచెప్పడంతో ఎలాగైనా క్యూలో నిల్చునేందుకు అర్థరాత్రి బయలుదేరి వస్తున్నారు. ఇలా మంగళవారం ఉదయం 5గంటలకే పలువురు ఆర్జీదారులు ప్రజాభవన్‌కు చేరుకుని లైన్‌లో నిల్చున్నారు. ఉదయం 10గంటలకే వందలసంఖ్యలో క్యూకట్టగా అధికారులు వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మంగళవారం మొత్తం2715 దరఖాస్తులు స్వీకరించగా అందులో పెన్షన్లు,డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ఉద్యోగాల ఆర్జీలు ఎక్కువగా ఉన్నాయి. ఈసందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన మనుగూరి నాగన్న మాట్లాడుతూ 'సంవత్సరం నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాను. దీనికి సంబంధించిన ఇన్‌జెక్షన్ ఖర్చుతో కూడుకుంది. మందులు, టెస్టులకు చాలా ఖర్చు అవుతుంది. ప్రజవాణి ద్వారా వైద్య పరంగా ఖర్చుకోసం కాస్త సాయం లభిస్తుందని ఇక్కడి వచ్చాను. అర్థరాత్రి ఇక్కడికి వచ్చి క్యూలో నిలబడ్డాను. ఆరోగ్యశ్రీ కార్డు కిడ్నీ ఇంజెక్షన్‌కు వర్తించదని చెబుతున్నారు "అని నాగన్న పేర్కొన్నారు. అలాగే పలువురు బాధితులు మాట్లాడుతూ ≫2

# ఇక పంటల బీమా!

## రైతాంగాన్ని ఆదుకొనేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయం
## వచ్చే వానాకాలం నుంచి అమలు యోచన



**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాల తో ఏటా పంటలను నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో సరికొత్తగా పంటల బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చే దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నట్లుగా కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకానికి రూపకల్పన చేస్తోంది. ఈ పంటల బీమా పథకాన్ని రైతు యూనిట్‌గా చేసుకుని అమలు చేయనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. పంటల బీమాలో రైతులు కనీస సొమ్మును ప్రీమియంగా చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని తన వాటాగా ప్రభుత్వం భరించనుంది. కాగా తెలంగాణలో రెండేళ్లుగా పంటల బీమాకు దిక్కు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని (పీఎంఎఫ్‌బీవై) రాష్ట్రంలో అమలు చేయడంలో వ్యవసాయ శాఖ తీవ్ర ఉదాశీన వైఖరి అవలంబించడంతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందడం లేదు.

దీంతో భారీ వర్షాలు, వరదలు తదితర ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు వంటి వాటితో పంటలు దెబ్బతినడంతో వాటికి పెట్టిన పెట్టుబడులను కోల్పోయి రైతాంగం ఆర్థిక నష్టాల ఊబిలో కూరుకుపోతోంది. దేశ వ్యాప్తంగా 2016-17 సంవత్సరం నుండి పీఎం ఫసల్ బీమా యోజన పథకం పేరుతో కేంద్రం వ్యవసాయ పంటలకు బీమా పథకాన్ని అమలు చేస్తుస్తోంది. ఈ పథకం కింద టెండర్ల ద్వారా ఖరారు చేసిన ప్రీమియం మొత్తంలో రైతులు వానాకాలం పంటలకు గరిష్టంగా 2 శాతం, యాసంగి పంటలకు 1.5 శాతం, వాణిజ్య, ఉద్యాన పంటలకు 5 శాతం ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన ప్రీమియం సొమ్మును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలి. ఈ పథకాన్ని 2020 సంవత్సరం నుండి కేంద్రం అమలు చేసే విషయంలో కేంద్రం స్వచ్ఛందం చేసి రాష్ట్రాలకే నిర్ణయాన్ని వదిలివేసింది. అయితే రెండేళ్లుగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు గత ప్రభుత్వం ఆసక్తి చూప లేదు. ఇక ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, గుజరాత్, జార్ఖండ్ తదితర కొన్ని రాష్ట్రాలు ఈ పథకం స్థానంలో తమ సొంత పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు కేవలం ఒక్క రూపాయి ప్రీమియంతోనే పంటల బీమాను అమలు చేస్తోంది. కానీ తెలంగాణలో మాత్రం కేంద్ర బీమా పథకాన్ని అమలు చేయకుండా, సొంత బీమా పథకాన్ని తీసుకురాకపోవడంతో పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఈ నేపథ్యంలో రేవంతరెడ్డి సర్కార్ కొత్త బీమా పథకాన్ని తెర ముందుకు తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది. వ్యవసాయ అధికారులు ఈ పథకానికి సంబంధించిన కసరత్తు పూర్తి ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసకెళ్లిన తదుపరి ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోనుంది. ఈ కొత్త పంటల బీమా పథకాన్ని వచ్చే వానాకాలం సీజను నుండి అమలు చేసే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

# నేడే సింగరేణి ఎన్నికలు

## 11 డివిజన్లలో 84 పోలింగ్ కేంద్రాలు
## 13 మంది కేంద్ర అధికారుల పర్యవేక్షణ
## ఓటు హక్కు వినియోగించుకోనున్న 39,749 మంది
## సాయంత్రం ఫలితాల వెల్లడి

**హైదరాబాద్/ గోదావరిఖని డిసెంబరు 26, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘానికి ఈ నెల 27న జరుగుతున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలింగ్ తదుపరి అదే రోజు ఓట్ల లెక్కింపు కార్యక్రమం కూడా నిర్వహించ నున్నారు. ఈ ఎన్నికలను ≫2

## మెజారిటీ ఎంపి సీట్లు
# గెలుస్తాం
## రాష్ట్ర కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, డిసెంబర్ 26,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే తెలంగాణాలో మెజార్టీ లోక్‌సభ నియోజకవర్గాలలో గెలుస్తామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల కొత్త ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ఆత్మవిశ్వాసం ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి, మజ్లిస్ 3పార్టీలు ఒక్కటేనని, గతంలో సాధించిన సీట్లకంటే ఎక్కువ సీట్లలో కాంగ్రెస్‌గెలుపుఖాయమని ఆమె అన్నారు. బిఆర్ఎస్,బిజెపి,ఎంఐఎం పైకి రాజకీయ విభేధాలు వున్నట్లు ప్రదర్శిస్తారని కానీ ఈ 3 పార్టీలు పరోక్షంగా కలి సి పనిచేస్తున్నాయని మున్షీ ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్‌లో కార్యకర్త నుంచి మొదలు కొని ఉన్నత స్థాయి నాయకగణంపై అవగాహన ఉందని ఆమె తెలిపారు. తెలంగాణ ప్రజల ఆచార అలవాట్లు సంస్కృతి వైరుద్యాలపై అవగాహన ఉండటంతో క్షేత్రస్థాయిలో ప్రజలలో వెళ్ళే అవకాశం వుందని ఆమె ధీమాను వ్యక్తం చేశారు. జనవరి మొదటి వారం తెలంగాణ పర్యటనకు వెళ్ళుతానని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశాలు దక్కని నాయకులకు, ఓడిన సీనియర్ నేతలకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రభుత్వ నిర్వహణలో వారివారి స్థాయి బట్టి ఉపయోగించుకునేలా సూచనలు హైకమాండ్‌కు ఇస్తానని ఆమె తెలిపారు. సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ తీర్మాణం చేయడం మంచి పరిణామం అని ఆమె అన్నారు. ఈసారి సోనియాగాంధీ ఎక్కడ నుంచి పోటీలో వుంటారో ఏఐసిసి లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కమిటి నిర్ణయిస్తుందని అది నాకు తెలియనిది నా పరిధిలో లేని అంశమని ఆమె విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గాంధీ కుటుంబం తెలంగాణ నుంచి పోటీలో వుంటే పార్టీకి ఉపయోగపడుతుందని మొత్తం 17స్థానాలు తమపార్టీ గెలుచుకోవడానికి అవకాశాలు మరింత మెరుగుపడుతుందని ఆమె అన్నారు.

వార్త

లక్షలాది ప్రజల జీవితాలను దుర్భర దారిద్ర్యానికి గురిచేసి, నాశనం చేసే అస్తవ్యస్త రాజకీయాలు ప్రమాదకరం.

-గోథే

# రాక్షసక్రీడకు అంతంలేదా?

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంతగా కొనసాగుతున్నా పాలకులు ర్యాగింగ్ కారకులైన వారిపై నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులు ఆందోళనకు దిగి ధర్నాలు, నిరసనలు చేయడంతో చర్యలు తీసుకున్నా ఆ తర్వాత గుట్టుచప్పుడు కాకుండా ఉపసంహరించిన సంఘటనలు కోకొల్లలు. చాలా స్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్టప్రకారం శిక్షలు వేయించడంలో అధికారులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ర్యాగింగ్ భూతాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలేందుకు 1997లో తీసుకువచ్చిన చట్టం నేటికీ కాగితాల్లోనే పరిమితమవుతున్నదేమోననిపిస్తున్నది. ర్యాగింగ్ అనండి, వేధింపులు అనండి వీటి కారణంగా గతంలో నాగార్జున యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఒక విద్యార్థిని బలవంతపు మరణానికి పాల్పడింది. ఈసంఘటన బయటపడకుండా చేయగలిగినదంతా కొందరు అధికారులు చేయగలిగారు. కానీ తోటి విద్యార్థులు స్పందించి నోరు విప్పడంతో ఒక్కొక్కటి వెలుగుచూసింది. ఆలస్యంగానైనా ఆనాటి ప్రభుత్వం విచారణకు ఒక కమిటీని వేసింది. ఈ సందర్భంగా మృతి చెందిన విద్యార్థిని తాను ఏపరిస్థితిలో ఆత్మహత్య చేసుకుంటున్నదో తండ్రిని ఉద్దేశిస్తూ ఆమె రాసిన వ్యాఖ్యలు ఎంతటి పాషాణహృదయాలకైనా కన్నీళ్లు తెప్పిస్తాయి. ఆమె చివరిగా తన చావుకు కారణం ఎవరో వాళ్లకు తెలుసు. వాళ్లు తెలుసుకుంటే చాలు. ఇంకెవరిని నాలా బాధపెట్టకూడదు అని ఆ డైరీ రాసి కన్నుమూసింది. ఆ తర్వాత కూడా తెలుగు రాష్ట్రాల్లో ఈ ర్యాగింగ్ వికృత క్రీడ ఏమాత్రం ఆగడంలేదు. మొన్నశనివారం వరంగల్‌లో ఒక ప్రొఫెషనల్ కాలేజీలో ర్యాగింగ్ బయటపడింది. సస్పెన్షన్ లాంటి చర్యలు తీసుకున్నట్లు చెప్తున్నారు. అంతకుముందు కూడా అక్కడే సీనియర్ వేధింపులు భరించలేక పిజి చేస్తున్న విద్యార్థిని బలవంతపు మరణానికి పాల్పడింది. ఇలా అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కంటితుడుపు చర్యలు తీసుకుంటున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దంలోనే ఆరంభమైనట్లు చెప్తారు. రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించు కొని కాలేజీలో అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృత క్రీడగా మారి పోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కు కొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు తోడు కావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరింది. ఇప్ప టికే ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థులు బలైపోయా రు. అకారణంగా ఉజ్వల భవిష్యత్ ఉన్న పిల్లలను కోల్పో యిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుందో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా విద్యాభ్యాసానికి స్వస్తి చెప్తున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తర్జన భర్జనలు చాలా జరిగాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రమైన చట్టమే తీసుకువచ్చారు. ఆ చట్టప్రకారం వేధింపులకు గురి చేసినా ఆరునెలల జైలుశిక్షతో ప్రారంభమై అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయితే ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. అన్నింటికంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేగాక వారిని ఎక్కడ చేర్చుకోరాదని పటిష్టమైన చట్టమే చేశారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే మనసు పాలకులకు లేకుండాపోతున్నది. అందుకే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ రాక్షసక్రీడ పెరిగిపోతున్నది. సంఘటనలు జరిగినప్పుడు నాలుగైదు రోజుల పాటు అధికారులు, నేతలు హడావుడి చేయడం, ఆతర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. గత రెండు దశాబ్దాలుగా ఎన్ని ర్యాగింగ్ కేసులు జరిగాయి? ఎన్నింటిలో సమర్థవంతమైన దర్యాప్తు జరిపి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేసి శిక్షలు వేయించగలిగారు? రికార్డులు పరిశీలిస్తే డొల్లతనం బయటపడుతుంది. కమిటీలు, దర్యాప్తులతో కాలక్షేపం చేయకుండా రాజకీయాలకు అతీతంగా ర్యాగింగ్‌పై పాల్పడేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ఈ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లేనప్పుడు ఈ చట్టాలు, చర్చలు, కమిటీలు దర్యాప్తులు అన్నీ నిష్ప్రయోజనమే.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.



హిపొక్రేట్స్

# ‘పత్రా’లలో ప్రజాభిమతం ప్రతిబింబించాలి

**ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు. ప్రజల అభిమతం మేరకు ఆకాంక్షల మేరకు పాలన జరగాలి. కొత్తపాత్రలో రెండు పార్టీలు ఒదిగిపోవాలి. ప్రజల కోసం పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఎంతబలంగా పనిచేస్తే ప్రభుత్వాలు అంత బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. కాబట్టి తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం పోరాడిన పార్టీని ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆదేశించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక అవకాశం ఇస్తూరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబట్టే బాధ్యతను అప్పచెప్పారు. కాబట్టి రెండు పార్టీలు రెండు పక్షాలు ప్రజలకోసం బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిద్దాం.**

**డాక్టర్ తిరునహరి శేషు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. తొలిసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తూ రాష్ట్ర శాసనసభలో చర్చకు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి శ్వేత పత్రంలో బడ్జెట్‌లో కేటాయింపులు వాస్తవిక వ్యయం మధ్య అంతరం, రాష్ట్ర అప్పుల గురించి ప్రస్తావిస్తే రెండవ శ్వేత పత్రంలో మాత్రం విద్యుత్ రంగనష్టాల గురించి ప్రధానంగా ప్రస్తావించారు. అధికార పక్షం విడుదల చేసిన శ్వేతపత్రాలకు జవాబుగా ప్రతిపక్షం కూడా స్వేద పత్రం విడుదల చేసి తమ పాలనలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టామని ప్రభుత్వ శ్వేతపత్రాన్ని తిప్పి కొట్టే ప్రయత్నం చేసింది. గత ప్రభుత్వం తన పది సంవత్సరాల పాలన కాలంలో వివిధ మార్గాల ద్వారా పెద్దఎత్తున రుణాలను సేకరించడం వలన రాష్ట్రం అప్పుల కుప్పగా మారిపోయిందని ప్రభుత్వం శ్వేత పత్రంలో ప్రధానంగా చూపించే ప్రయత్నం చేసింది. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వ బడ్జెట్, బడ్జెటేతర రుణాలు కలిపి ఐదు లక్షల 99వేల కోట్ల రూపాయలను సేకరించడం వలన రాష్ట్ర మొత్తం అప్పు ఆరు లక్షల 71 వేల కోట్ల రూపాయలుగా ఉందని ప్రభుత్వం చెబుతుంది. ఈ పది సంవత్సరాల కాలంలో రాష్ట్రరుణాలు 24.5శాతం పెరిగినాయి. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలోని మరొక కీలక అంశం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గత ప్రభుత్వం పది బడ్జెట్‌లను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌లలో కేటాయింపులకి వాస్తవిక వ్యయానికి 20 శాతం అంతరం ఉందని ప్రస్తుతం చెబుతుంది. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టినా వాస్తవిక వ్యయంలో మాత్రం తేడాలు ఉన్నాయి. పేద ప్రజలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినా ఖర్చు చేయ లేదు. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు కీలకమైన విద్య వైద్యరంగాలపై బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం తన శ్వేతపత్రంలో పేర్కొంది. 13వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్‌కి దిగజారిపోయిందని ప్రస్తుత ప్రభుత్వం చెప్తుంది. 10 సంవత్సరాలలో 14 లక్షల 80వేల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదనలు చేస్తే వాస్తవంగా ఖర్చు చేసింది మాత్రం 12లక్షల 24వేల కోట్లరూపాయలే ప్రభుత్వం విడుదల చేసిన రెండో శ్వేతపత్రంలో తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలకి 1.14 లక్షల కోట్ల రూపాయల భారం ఉందని ప్రస్తుత ప్రభుత్వం చెప్తుంది. డిస్కముల నష్టాలు 62వేల కోట్ల రూపాయలు, విద్యుత్ సంస్థల అప్పులు 78వేల కోట్ల రూపాయలు, 28వేల కోట్ల రూపాయల బకాయిలతో విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం కోలుకోలేని దెబ్బతీసిందని ప్రస్తుత ప్రభుత్వం తన శ్వేత పత్రంలో పేర్కొంది. గత ప్రభుత్వం బడ్జెట్ నిర్వహణలో విద్యుత్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అప్పుల విషయంలో ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదని కొత్తగా




అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చెప్తుంది. ప్రభుత్వ శ్వేత పత్రాల ద్వారా గత ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలకి శాసనసభలో సమాధానాలు చెప్పిన గత ప్రభుత్వం ప్రస్తుత ప్రతిపక్షం నష్ట నివారణ చర్యలలో భాగంగా తమ పార్టీ కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో స్వేదపత్రం ద్వారా ప్రభుత్వ శ్వేతపత్రంలో వాస్తవాలఉ వక్రీకరించిందని మా పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టామని చెప్పే ప్రయత్నం చేసింది. మా పాలన పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో విధ్వంసం నుండి వికాసం, సంక్షోభం నుండి సంక్షేమం వైపు రాష్ట్రాన్ని నడిపించామని చెప్పే ప్రయత్నం ప్రతిపక్షం చేసింది. మాపై కోపంతో రాష్ట్రాన్ని విఫల రాష్ట్రంగా చిత్రీకరించి రాష్ట్ర ప్రతిష్ట దిగజార్చటం వలన పెట్టుబడులు ఎలా వస్తాయి? అంతర్జాతీయ సంస్థలు ఎలా పెట్టుబడులు పెడతాయని ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టే ప్రయత్నం చేస్తుంది. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం తక్కువగానే అప్పులు చేసిందని ఆఅప్పులతో, దరిదాపు 50 లక్షల కోట్ల రూపాయల సంపదను సృష్టించామని చెప్పుకునే ప్రయత్నం ప్రతిపక్షం చేస్తుంది. విద్యుత్ కేంద్రాలు, మెడికల్ కాలేజీలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ నూతన హాస్పిటల్స్, కలెక్టరేట్ భవనాల నిర్మాణం, సచివాలయం గురుకులాలు, మౌలిక వసతుల కల్పన ఆధ్యాత్మిక సంపద పెట్టుబడులతో రాష్ట్రంలో సంపద సృష్టించామని రాష్ట్రాన్ని విధ్వంసం నుండి వికాసంవైపు నడిపించామని గత ప్రభుత్వం తన స్వేదపత్రంలో చెపుతుంది. మా పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రం ఆదాయం 14 లక్షల కోట్ల రూపాయలకు పెరగటమే కాదు. మూడు లక్షల 17వేల రూపాయల తలసరి ఆదాయంతో దేశంలోనే తెలంగాణని మొదటిస్థానంలో నిలబెట్టామని స్వేద పత్రంలో చెప్పారు. తెలంగాణ నిర్మాణంలో మీరు చూపించిన స్వేదం కంటే మీ అప్రజాస్వామిక రాజరికపాలన పోవాలని ప్రజలు భావించారు. కాబట్టే మీకు ప్రతికూల ఫలితం ఎదురైంది. గత ప్రభుత్వం రూపొందించిన టి.ఎస్.ఐపాస్, ఐటి పాలసీ కొంతమేరకు తెలంగాణలో సంపద సృష్టికి దోహదపడిందేమో కానీ మెజార్టీ ప్రజల సంక్షేమం పట్ల మీ ప్రభుత్వవైఖరి ప్రజలలో వ్యతిరేకతను మూటకట్టిందనే చెప్పాలి. పెన్షన్, బీమా, బందులతోటే ప్రజాసంక్షేమం అనే మీ భావనను ఆత్మగౌరవం మెండుగా ఉన్న తెలంగాణ ప్రజలు తిరస్కరించారని ఇప్పటికైనా గత ప్రభుత్వం గుర్తించాలి. అదే మొండి వాదనతో భవిష్యత్తు రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మరు అనే విషయాన్ని కూడా గ్రహించాలి. అయితే అధికారపక్షం శ్వేతపత్రంలో ప్రతిపక్షం స్వేదపత్రంలో చెబుతున్న విషయాలను తెలంగాణ శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో ప్రచారాస్త్రాలుగా చెప్పినవే. వాటిపైన ప్రజలు తమ స్పష్టమైన తీర్పుని ఇచ్చారు అనే విషయాన్ని రెండు పక్షాలు గుర్తించాలి. గత ప్రభుత్వం భౌతిక సంపదను సృష్టించడానికి ఆరాటపడినంతగా మానవ సంపద, దాని మనుగడపై దృష్టి పెట్టలేదు అనేది వాస్తవం. సచివాలయం కూలగొట్టి కట్టడానికి చూపిన శ్రద్ధ పేదల ఇళ్లపథకం పట్ల చూపలేదు. యువతఉపాధి, ఉద్యోగాల పట్ల చూపలేదు. కాబట్టే గత ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి మార్పు కోరుకున్నారు. ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు. ప్రజల అభిమతం మేరకు ఆకాంక్షల మేరకు పాలన జరగాలి. కొత్తపాత్రలో రెండు పార్టీలు ఒదిగిపోవాలి. ప్రజల కోసం పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఎంతబలంగా పనిచేస్తే ప్రభుత్వాలు అంత బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. కాబట్టి తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం పోరాడిన పార్టీని ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆదేశించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక అవకాశం ఇస్తూరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబట్టే బాధ్యతను అప్పచెప్పారు. కాబట్టి రెండు పార్టీలు రెండు పక్షాలు ప్రజలకోసం బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిద్దాం. ●

# ఆన్‌లైన్ ఉన్నా..‘లైన్ల’లో నిల్చోవాల్సిందేనా?

**ఫిరోజ్ ఖాన్**

ప్రజాపాలన పేరుతో డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు ప్రజల వద్దకు వెళ్తామని తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వం చెప్పింది. ప్రతిరోజు ఉదయం ఒక గ్రామంలో 8-12 గంటల వరకు, మధ్యాహ్నం మరో గ్రామంలో 2-6 గంటల వరకు గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నది. అక్కడే ఆరు గ్యారంటీల అమలుకు దారఖస్తులను స్వీకరించి, అర్హులను ఎంపిక చేస్తామని వెల్లడించింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీళ్లు, నీడ సౌకర్యాలు కల్పిస్తామని, రద్దీని కంట్రోల్ చేయడానికి, తొక్కిసలాట జరగకుండా ఉండడానికి పోలీసులు ఉంటారని చెప్పింది. ప్రపంచమంతా ఆన్‌లైన్ మయం అయ్యాక ప్రజలను గంటల తరబడి లైన్లలో నిల్చోబెట్టి దరఖాస్తులను స్వీకరించాల్సిన అవసరం ఎందుకొస్తున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. ఆధార్ అప్‌డేట్‌ను అనధికారికంగా తప్పనిసరి చేయడంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఒకరోజు టోకెన్ తీసుకోవడానికి, వారిచ్చిన తేదీ ప్రకారం వాటిని అప్‌డేట్ చేసుకోవడానికి రెండు రోజుల పాటు గంటల తరబడి లైన్లలో నిల్చుంటున్నారు. రేషన్ కార్డును కూడా అప్‌డేట్ చేసుకోవాలని చెప్పడంతో అక్కడకూడా అదే సమస్య ఎదురవుతున్నది. ప్రజలు రోజుల తరబడి పనులన్నీ విడిచిపెట్టి వీటి వెనుకాలే తిరగాల్సి వస్తున్నది. ఇప్పుడు సిక్స్ గ్యారంటీస్‌కు అర్హుల ఎంపిక పేరుతో ప్రభుత్వం మళ్లీ గ్రామసభలంటూ తేదీలు ఫిక్స్ చేయడం, గంటల తరబడి నిల్చునేలా చేయడం ప్రజలకు ఇబ్బందే. అర్హుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం ఉండదని ఓవైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా ‘కాంగ్రెస్’ మార్క్ కనిపించేందుకే ప్రజాపాలన నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతున్నది. అర్హులను ఎంపిక చేసేటప్పుడు గ్రామ, మండల, జిల్లా పార్టీ నాయకులు అక్కడే ఉండేలా ఇప్పటికే గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. దీంతో పార్టీకి మైలేజ్ వస్తుందని ప్రభుత్వ పెద్దలు భావించినా, ఇక్కడే ప్రజలకు అసలు సమస్య ఎదురయ్యే అవకాశమున్నది. సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్‌ను ఆహ్వానించాలని చెప్పినా’ పార్టీ మార్క్’ కోసం వారి సూచనలు పరిగణనలోకి తీసుకోకపోయే ప్రమాదమున్నది. దీంతో కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు అధికారులపై పెత్తనం చెలాయించే అవకాశమూ కనిపిస్తున్నది. తద్వారా అర్హుల ఎంపికలో అక్రమాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. 64 స్థానాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించారు. కానీ అదే సమయంలో 39 స్థానాలతో బిఆర్ఎస్, 8స్థానాలతో బిజెపి, 7స్థానాల్లో ఎంఐఎం గెలుపొందాయి. దీంతో సభలో ప్రతిపక్షం కూడా బలంగానే కనిపిస్తున్నది. ఇలాంటి సమయంలో పార్టీకి మైలేజీ తీసుకురావడానికి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కుట్ర జరుగుతున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట ఓడిపోయిన అభ్యర్థులకు, పార్టీ నేతలకు ప్రాధాన్యత ఇస్తామని ఇప్పటికే పార్టీ పెద్దలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. దీంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కాకుండా పార్టీకి పెత్తనం ఇచ్చినట్లవుతుంది. దీంతో ప్రజల నిర్ణయాన్ని ప్రభుత్వమే ప్రశ్నించినట్లవుతుంది. ప్రభుత్వ ఉద్దేశ్యాలు మంచివైతే పథకాల కోసం లబ్ధిదారుల ఎంపికను ఎలాంటి డెడ్‌లైన్ లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలి. పార్టీలతో సంబంధం లేకుండా, పక్షపాతంగా వ్యవహరించకుండా అర్హులను ఎంపిక చేయాలి. పార్టీనేతలకు ప్రాధాన్యతనివ్వడం తప్పుకాకపోయినా ప్రతిపక్షం పేరుతో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేల సూచనలను పట్టించుకోకపోతే ప్రజల ఎంపికను ప్రభుత్వం ప్రశ్నించినట్లే. ●

# ప్రజావాక్కు



## పేలుడు పదార్థాల నిల్వ

రాష్ట్రవ్యాప్తంగా పేలుడు పదార్థాలు నిల్వచేసే గోదాములు అనేక చోట్ల నిర్వహించబడుతున్నాయి. గ్రానైట్, క్రషర్లు, తదితర మైనింగ్ నిర్వహణకు ఉపయోగించే పేలుడు పదార్థాల నిల్వచేసే గోదాముల పట్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల నిర్వహణ పట్ల విధి విధానాలు, నియమనిబంధనలు ప్రకటించాల్సిన అవసరంఉంది. ఇక వరంగల్‌జిల్లా నల్లబెల్లిమండల కేంద్రంలో పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల నిర్వహణ ఆ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారుతున్నది. ఈ నేపథ్యంలో పేలుడు పదార్థాలను నిల్వ చేసేందుకు నియమనిబంధనలు పాటిస్తున్నారా?అనేది అధికారులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

-కోగిల చంద్రమౌళి, వరంగల్‌జిల్లా

## సంక్షేమ పథకాలకు ధనమెక్కడిది?

సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధపడుతూ ఉన్నాయి. దీనికి ధనం ఎవరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజానాయకులుకానేకాదు. బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, పేదవర్గాల వారు అంతకన్నా కానే కాదు. అత్యధిక సంపన్నులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉంటాయి. వారి నుండి పార్టీ ఫండింగ్ పొందడానికి ఆయా రాజకీయ పార్టీలు వారికి తగిన విధంగా సహాయం చేస్తూ ఉంటాయి. వారు పన్నులు చెల్లించడం లేదనేది నిజం. పేద వర్గాల వారి పేదరికం డెఫినిషన్ మారిపోయింది. రిచ్ పీపుల్ ఏమి అనుభవిస్తున్నారో, ఎలాంటి వస్తువులు వాడుతున్నారో పేదవారు కూడా అలాంటివే వాడుతున్నారు.

వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## అందరికి విద్యనందించాలి

విద్యలేనివాడు వింత పశువు. కనుక విద్యను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి. విద్య ఒకేలాగ ఉండదు. అది మారుతుంది. సమాజంతోపాటు విద్య మారుతుంది. కనుక విద్యకు ప్రతిప్రభుత్వం మొదటి స్థానంఇవ్వాలి. సిలబస్ కఠినంతరం చేయాలి. సిలబస్ సులభంగా ఉంటే విద్యపై నిర్లక్ష్యం ఉంటుంది. పాస్‌మార్కులు నలభైశాతం నిర్ణయించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

## బాలికల చదువులపై ఆంక్షలు

**అఫ్ఘానిస్థాన్** తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమ చదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. రెండు దశాబ్దాలపోరాటం తర్వాతనాటో, అమెరికా సేనలు 2021సెప్టెంబర్‌లో అఫ్ఘానిస్థాన్ నుంచి నిష్క్రమించాయి. అనంతరం కొద్ది రోజులకే తాలిబన్ల కన్ను బాలికల చదువులపై పడింది. ఆరో తరగతి నుంచి చదవడానికి వీలు లేదని ఆంక్షలుపెట్టింది. 2022 డిసెంబర్‌లో ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వానికి అధికార గుర్తింపునివ్వడం సాధ్యపడదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు. తాలిబన్ల చర్యఉన్న చదువును చదవాలనే బాలికల ఆశలకు గొడ్డలిపెట్టు. యూనిసెఫ్ ప్రపంచ దేశాలు స్పందించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఆంధ్రకి గమ్యం ఆరోగ్య సమాజం

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త క్రీడోత్సవం ఆడుదాం ఆంధ్ర. డిసెంబరు 26 నుండి ఫిబ్రవరి 10వరకూ వివిధ దశల్లో జరిగే ఈ ఆటల పండుగ దేశంలోనే వినూత్నం. రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో ఆస క్తి ఉన్న పౌరులందరూ పాల్గొనే అవకాశం కల్పించిన ఆటల పోటీల ద్వారా లక్షలాదిమంది పాలు పంచుకోవడం బహుశా ఏ దేశంలోనూ జరిగి ఉండదు. ఆరోగ్య సమాజం ఏర్పాటు ధ్యేయం సాధనంలో ఈ కార్యక్రమం కీలకం కానుంది. మనదేశంలో క్రీడా సంస్కృతి రానురాను తగ్గిపోతోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల తారతమ్యం లేకుండా త్వరితంగా మాయమవుతుంది. ఫలితంగా ఎంతో క్రీడా శక్తి నిరుపయోగంగా మారుతోంది. నూరు కోట్ల ప్రజలున్నా అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు వేళ్ల మీద లెక్కించే సంఖ్యలో ఉండడం దీనికి సాక్ష్యం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## రుణాలు మంజూరు చేయాలి

**బడా వ్యాపారులను** కాకుండా చిరువ్యాపారులను సముచిత రీతిలో ప్రభుత్వంఆదుకోవాలి. చాలామంది చిరు వ్యాపారులు, ఈ చిన్నవ్యాపారంపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ఇలాంటి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేస్తే, వారికి ఆర్థిక స్వావలంబన కలిగి ఆర్థికంగా బలపడతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కాశ్మీర్‌లో సహజ న్యాయానికి కత్తెర?

**నాదెండ్ల శ్రీనివాస్**

జమ్మూ-కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి హామీ ఇచ్చిన ఆర్టికల్ 370ను రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసి, కేంద్ర పాలిత ప్రాంతం స్థాయికి కుదించిన మోడీ ప్రభుత్వం చర్యలు సబబేనంటూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అయితే సుప్రీం కోర్టు తీసుకున్న ఈ చర్యలు జాతీయ సమైక్యతకు తీరని హానిని కల్గిస్తాయి. సుప్రీం కోర్టు తీర్పుతో అందరూ సృజనాత్మకంగా, కలిసికట్టుగా ఎదగడానికి వీలు కల్పించే సమాఖ్య చట్రానికి తూట్లు పడ్డాయి. ఒకే దేశం, ఒకే జాతి, ఒకే చట్టం పేరుతో జాతీయ స్థాయిలో భావోద్వేగాలు ప్రేరేపించి, భారతీయ సమాజాన్ని మొత్తంగా అతి తీవ్ర జాతీయవాదం వైపు, సైనికీకరణ మనస్తత్వం వైపు నడిపించడానికి ఆర్ఎస్ఎస్ సాగిస్తున్న ప్రయత్నానికి ఈ తీర్పు అండగా నిలబడుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దును సమర్థించిన సుప్రీం కోర్టు జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని నిరాకరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం రాజ్యాంగాన్ని తీవ్రంగా ఉల్లంఘించిన కార్యనిర్వాహకులను బాధ్యులను చేయడంలో సుప్రీం కోర్టు వైఫల్యాన్ని తేటతెల్లం చేసింది. అంతేకాక రాజ్యాంగం పట్ల ప్రజల విశ్వాసాన్ని కూడా సుప్రీంకోర్టు దిగజార్చింది. ఆర్టికల్ 370 జమ్మూ-కశ్మీర్‌కు సార్వభౌమాధికారాన్ని ఇవ్వలేదు, కానీ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంలో ఇది కీలకమైనది. ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగ రక్షణకల్పించడం అనేది సుప్రీంకోర్టు పేర్కొన్నట్లు కేవలం ‘అసమాన సమాఖ్య’ అంశం మాత్రమే కాదు, భారత దేశంతో కశ్మీర్ విలీన చరిత్రలో దాని మూలాలు ఉన్నాయి. ఆర్టికల్ 370 వంటి కొన్ని ప్రత్యేక హక్కులను కలిగి ఉన్న అనేక ఇతర రాష్ట్రాలు భారతదేశంలో ఉన్నాయి. కానీ దురదృష్టవశాత్తు సుప్రీం కోర్టు జమ్మూ, కశ్మీర్‌ను మాత్రమే అసమానత సమాఖ్య కేసుగా ప్రకటించింది. ఆపై అసమానతలను సరిదిద్దే పేరుతో, జమూకశ్మీర్ రాష్ట్ర హోదాను రద్దుచేసి, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించి కేంద్ర ప్రభుత్వ చర్యలను విస్మరించింది. జమ్మూ -కశ్మీర్‌ను రాష్ట్రంగా ఏర్పాటు చేసి నాలుగేళ్ల గడిచినా శాసనసభ ఎన్నికలు జరగకపోవడం మౌఖిక హామీ ఆధారంగా సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దోషిగా ప్రకటించడం దుర్భష్టకరం. ఈచర్య రాజ్యాంగ ఔచిత్యాన్ని విస్మరించింది. రాజకీయ ప్రతిపక్షాన్ని, ప్రాథమిక హక్కులను అణచివేసే కశ్మీర్ లోయ నమూనా ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని తోసిపుచ్చేందుకు ఉపయోగించబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం ముందుముందు మరింత పేట్రేగిపోతుంది. ఈ ఆర్టికల్ కశ్మీర్‌కు స్వతంత్ర హోదా కలిపిస్తుంది. రక్షణ, విదేశాంగ వ్యవహారాల్లో మినహా ఈరాష్ట్రానికి సంబంధించి ఏ చట్టం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఆరాష్ట్ర ప్రభుత్వ అనుమతితో మాత్రమే చేయాల్సి వుంటుంది. కానీ అలాంటి ప్రక్రియ యేదీ లేకుండా కేంద్రం ఏకపక్షంగా ఈ ఆర్టికల్‌ను రద్దుచేసింది. పైగా అక్కడ ప్రజా ప్రభుత్వమేదీ లేని సమయాన్ని, రాష్ట్రపతి పాలన ద్వారా తమనియంత్రణ కొనసాగుతున్న సమయాన్నీ ఒక అవకాశంగా తీసుకుని ఈ చర్యకు తెగబడింది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా చేయడానికి సన్నాహంగానే అక్కడ రాష్ట్రపతి పాలన విధించి ఈ దుర్మార్గానికి ఒడిగట్టింది.




కానీ సుప్రీంకోర్టు ఇవేవీ పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ప్రభుత్వమే లేనప్పుడు ఇక అనుమతులకూ, అభిప్రాయలకూ ఆస్కారమే లేదన్నట్లుగా వ్యవహరించడం న్యాయమేనా?ఈ ఆర్టికల్ ద్వారా కశ్మీర్‌కు కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయి. అయితే ఇవన్నీ సుప్రీం ధర్మాసనం గమనంలో ఉన్నాయో లేవో తెలియదు గానీ ఇకపై దేశంలోని అన్ని రాష్ట్రాల వలనే జమ్మూ కశ్మీర్ కూడా అతి తన తీర్పులో వ్యాఖ్యానించింది. దీంతో 371 అధికరణం ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో పాటు దాఖలు పడిన హక్కులు కూడా కశ్మీర్‌లకు లేకుండాపోతాయా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. బ్రిటిష్ ఇండియా రూపుదిద్దుకున్న జాతీయ ఆకాంక్షలతో గానీ జాతీయోద్యమ ఆదర్శాలతోగానీ, రాజ్యాంగ రూపుకల్పనా ప్రక్రియతోగానీ ఏమాత్రం సంబంధం లేనిశక్తులు నేడు దేశాన్ని పాలిస్తున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం భావనకు విరుద్ధంగా హిందూ రాష్ట్ర భావనను ప్రాచుర్యంలోకి తెచ్చిన సావర్కర్, హెగ్డేవార్ గోల్వాల్కర్ వంటి వారు అప్పట్లో తమ ప్రజల మద్దతును కూడగట్టుకోలేకపోయారు. గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మౌలానా అబుల్ కలామ్ అజాద్, భగత్ సింగ్, కమ్యూనిస్టులు అనేక అంశాలలో భిన్నాభిప్రాయాలు కలిగి ఉన్నప్పటికీ స్వాతంత్ర్యానంతరం భారత దేశం ఒక ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద దేశంగా, ఆధునిక, నాగరిక శాస్త్రీయ వివేచనగల సమాజంగా వుండాలని గట్టిగా భావించారు. మహమ్మదాలీ జిన్నా, సావర్కర్ ప్రతిపాదించిన ద్విజాతి సిద్ధాంతాన్ని వారు గట్టిగా ఎదుర్కొన్నారు. బ్రిటీష్ పాలకుల విభజించి పాలించే కుటిల నీతిని ప్రతిఘటించారు. దేశ విభజన తప్పని పరిస్థితుల్లో జాతీయ నాయకత్వం విభజన గాయాలను త్వరితగతిన మాన్పే ప్రయత్నం చేసింది. స్వదేశీ సంస్థానాలలోని ప్రజా పోరాటాలను జాతీయోద్యమం గట్టిగా బలపర్చింది. సంస్థాన పాలకుల అభిప్రాయాల కంటే స్థానిక ప్రజల అభిప్రాయాలకే విలువ ఇవ్వాలని ఒక మౌలిక సూత్రానికి నాయకత్వం ప్రాధాన్యం ఇచ్చింది. 1935భారత చట్టం, 1947భారత స్వాతంత్ర్యచట్టం, రాజ్యాంగ పరిషత్తులో జరిగిన చర్చలు, రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణలు నాటి పరిస్థితులను తేటతెల్లంచేస్తాయి. జాతీయోద్యమ నాయకత్వపు ఆలోచనలను, అవగాహనలను ఆ నేపథ్యంలో పరిశీలించాల్సి వుంటుంది. అయితే అప్పట్లో సమాజాన్ని ఒప్పించడంలో విఫలమైన హిందూ రాష్ట్రవాదులు అనంతర కాలంలో నిర్వహిస్తూ వచ్చారు. ముఖ్యంగా జమ్మూ-కశ్మీర్ విషయంలో జాతీయోద్యమ నేతల వైఖరులను వక్రీకరించారు. నేతలమధ్య లేనిపోని వైరుధ్యాలను సృష్టించారు. వారిని నేరస్థులుగా చూపించారు. 370 అధికరణాన్ని బూచిగా చిత్రీకరించారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా వుండటానికి 370అవకాశం కల్పించిన వాస్తవాన్ని తల్లకిందులుగా ప్రచారం చేస్తూ వచ్చారు. ఇప్పటికే 370ను రద్దు చేసిన కేంద్రం నేడు వేలాది మంది రాజకీయ నేతలను నిర్బంధించి, వార్తా, ప్రసారాల సాధనాలను చివరకు న్యాయస్థానాల్ని కూడా నియంత్రించి, కమ్యూనికేషన్ వ్యవస్థలను బంద్‌చేసి, కశ్మీర్‌లో నేడు అంతా సవ్యంగానే వుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రభుత్వచర్యలు సమస్యను మరింత సంక్లిష్టం చేసింది. ప్రజల మనోగతాన్ని గౌరవించాలన్న జాతీయోద్యమ ఆదర్శాన్ని నేటిపాలకులు తుంగలో తొక్కారు. ప్రజాభిప్రాయాన్ని సైనిక బలం ద్వారా అణచడానికి చూస్తున్నారు. ఇటువంటి చర్యల ద్వారాసమస్య పరిష్కారంకాదు. ఆపేరుతో మరిన్ని భావోద్వేగాలను సృష్టించడం, నియంతృత్వాధికారాలను కేంద్రీకృతం చేసుకోవడం, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చడం లక్ష్యంగా పాలకులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. పాలకుల కుట్రలను, తప్పుడు ప్రచారాలను ఎదిరించి, భారత రాజ్యాంగ మౌలిక భావనలను రక్షించుకోవడం మనముందున్న తక్షణ కర్తవ్యం. ●

# రామమందిర ప్రారంభోత్సవానికి వామపక్షాలు దూరం

## స్పష్టత లేని కాంగ్రెస్ ధోరణి

## అద్వానీ, జోషిల హాజరుపై సందేహాలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** అయోధ్యలోప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంబోత్సవ కార్యక్రమానికి పలువురు నేతలు వెళ్లకూడదన్న నిర్ణయాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా వామపక్షాలకు చెందిన నాయకులు అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం అధికార బిజెపి వాడుకుంటున్నదని మతాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం వీలుకాదని అన్నారు. వీరంతా కూడా రామమందిర ప్రారంభోత్సవ ఆహ్వానాలను తిరసనకరించారు. సిపిఎం నాయకురాలు బృందాకారత్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాను సారం ఈ కార్యక్రమానికి వెళ్లకూడదని నిర్ణయిం చినట్లు తెలిపారు. మతపరమైన విశ్వాసాలు ఎవరికైనా ఉంటాయని అయితే రాజకీయాలతో ముడిపెట్టకూడదని ఆమె పేరొనకన్నారురు. మతా న్ని రాజకీయాఆలకు ఆయుధంగా వాడుకోవడాన్ని తమ పార్టీ వనయతిరేకిస్తుందని కారత్ తెలిపారు. ఈవిమర్శలపై కేంద్రమంత్రి మీనాక్షి లేఖి మాట్లాడుతూ ఆహ్వానాలు అందరికీ పంపిం చామని, అయితే రాముడి నుంచి పిలుపు వచ్చిన వారంతా వస్తారని అన్నారు. కాంగ్రెస్ మాజీ నేత కపిల్‌సిబాల్‌మాట్లాడుతూ రాముడు తన గుండెల్లో ఉన్నాడని, అందువల్ల తాను ఈ వేడుకకు అత్య వసరంగా వెళ్లాలని భావించడంలేదని, ఎన్నికలకు ముందు బిజెపి తన బలప్రదర్శనకోసమే ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిందన్నారు. రాముడు ప్రవచించిన సత్యాన్వేషణ, సర్వమత సహనం, త్యాగం, పరస్పర గౌరవం బోధించాడని, అయితే ఆచరణలో ప్రస్తుతం వాటికి విరుద్ధంగా నడుస్తున్నారని ఎద్దేవాచేసారు. సిపిఐ పార్టీ కూడా రామమందిర కార్యక్రమానికి హాజరుకావడంలేదని ప్రకటించింది. మతపరమైన కార్యక్రమాలను రాజకీయాలకు ముడిపెట్టడం, ఎన్నికలకోసం బలప్రదర్శనగా ఉందని అందుకే తమ పార్టీ హాజరుకావడంలేదని ప్రకటించారు. దీనిపై మహారాష్ట్ర డిపూనయటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ మీకు ధైర్యం ఉంటే అయోధ్యకు రావాలని వస్తే మేం మందిర ప్రాశస్త్యాన్ని స్వయంగా చూపిస్తామని అన్నారు. అయితే ఈకార్యక్రమానికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, ఆధిర్‌రంజన్‌చౌదరి వంటిసీనియర్లు వస్తారా లేదా అన్నదే ఇపుడు చర్చ నడుస్తోంది. రామమందిర ట్రస్టు మాత్రం అందరికీ ఆహ్వానాలు పంపించింది. ఆధిర్‌రంజన్ చౌదరి, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌లకు ఆహ్వా నాలు వెళ్లాయి. అయితే రాహుల్ గాంధీకి ఆహ్వా నం ఉందా అన్నది తెలియరాలేదు. ఒకవేళ పార్టీ కనుక హాజరయితే పార్టీకి పట్టుకొమ్మలుగా ఉన్న మైనార్టీలు దూరం అవుతారన్న భయం కూడా ఉంది. ప్రత్యేకంచి ముస్లిం ఓటుబ్యాంకు దెబ్బతిం టుందని, 80 ఎంపిస్థానాలున్న రాష్ట్రంలో తీవ్రప్ర భావం చూపిస్తుందని భావిస్తున్నారు. దేశ జనాభాలో 20శాతం వరకూ వారే ఉన్నారు. ఆహ్వానాలు అయితే వచ్చాయని అయితే పార్టీ వైఖరి ఏమిటన్నది జనవరి 22వ తేదీనే స్పష్టం అవుతుందని సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ అన్నారు. సీనియర్‌నాయకుడు దిగ్వి జయ్‌సింగ్ మాట్లాడుతూ అభ్యంతరం ఏముం టుందని, సోనియా వెళతారు లేదా ఒక ప్రతినిధి బృందం వెళుతుందనిఅన్నారు. ఆనాడు అయోధ్య రామమందిర నిరానమణంకోసం అవిరళంగా కృషిచేసిన ఎల్‌కె అద్వానీ, మురళీమనోహార్ జోషి లకు ఆహ్వానాలు వెళ్లాయా లేదా అన్నది ట్రస్టు కూడా ధృవీకరించడంలేదు. ఈ ఇద్దరు వృద్ధనే తలను బిజెపి తీవ్రస్థాయిలో అవమానిస్తోందన్న వాదన కూడా లేవనెత్తారు. అయితే విశ్వహిందూ పరిషత్ నేతలు మాత్రం స్పందించారు. ఆహ్వా నాలు పంపించామని వారు వస్తారా లేదా అన్నది స్పష్టత లేదని వెల్లడించింది. విహెచ్‌పి తన ప్రకటనలో ఇద్దరు సీనియర్లు తప్పక వచ్చేందుకు కృషిచేస్తామని చెప్పారని వెల్లడించింది. మొత్తంగా చూస్తే అయోధ్యరామమందిర ప్రారంబోత్సవం వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఓటుబ్యాంకు మైలేజి కోసమేనన్నది ప్రతిపక్షాల విమర్శగా ఉంది.

## ఒకదానితో ఒకటి ఢీ కొని ఆరు వాహనాలు దగ్ధం ముగ్గురు సజీవ దహనం

**భోపాల్, డిసెంబరు 26:** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది. ఓ ట్రక్కు అదుపు తప్పి ముందున్న వాహనాల పైకి దూసు కెళ్లింది. దీంతో ఒకదానితో ఒకటి ఢీకొన్ని వాహనాల్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ట్రక్కుతోపాటు మరో ఐదు వాహనాలు దగ్ధమ య్యాయి. ముగ్గురు సజీవ దహనమయ్యారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, థార్ జిల్లాలోని ఆగ్రా-ముంబై జాతీయ రహదారిపై ఓ ట్రక్కు బ్రేక్ ఫెయిలై అదుపు తప్పింది.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-టెండర్ ప్రకటన నం. 05/ DY.CSTE/C-I/SC/2023-24, తేది: 23.12.2023**

PUB/1387

భారత రాష్ట్రపతి తరఫున దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ (నిర్మాణం-I) సమర్థులైన అథారిటీ ఆమోదంతో ఈ క్రింది పనులకు ఇ-టెండర్ (బహిరంగం) **05.02.2024** మ.15.00 గం. వరకు ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ నం.: C-SG-C-36-5-199-2023 పనిపేరు : దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ డివిజన్ యొక్క సిర్‌పూర్ కాగజ్‌నగర్-మందమర్రి (SKZR-MMZ) సెక్షన్‌లో ఆటోమేటిక్ సిగ్నలింగ్ పనులు యొక్క ఏర్పాటుకు సమగ్ర సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు. సుమారు విలువ (రూ.లలో) : 84,25,65,337.96 పైసలు. బిడ్ సెక్యూరిటీ : (రూ.లలో) 43,62,800/-. పూర్తి చేయు కాలం : 18 నెలలు.


1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు వెబ్‌సైట్ https://ireps.gov.inకు దయచేసి లాగిన్ అవ్వండి.
2. బిడ్ సెక్యూరిటీ యొక్క చెల్లింపు ఇ-చెల్లింపు గేట్ వే ద్వారా నగదు రూపేణా లేదా భారతదేశంలోని ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్ ద్వారా డిపాజిటెడ్ చేయవలెను.
3. టెండరుదారులు వారి ఆఫర్‌లను ఆన్‌లైన్‌లో టెండర్ ముగింపుకు కాలం 15 రోజుల ముందు కాలంలో దాఖలు చేయవచ్చును.
4. టెండరుదారులు, టెండర్ దాఖలు కాలం యొక్క ప్రారంభ తేదీ వరకు ఏ సవరణ అయినా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ అయినది) తప్పక చూసి పరిశీలించు కొనవలెను.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్, (కన్‌స్ట్రక్షన్-I) సికింద్రాబాద్.

A1908

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.


# నెతన్యాహుకు చేదు అనుభవం



**టెల్‌అవీవ్, డిసెంబరు 26:** ఇజ్రాయెల్-హామాస్ యుద్ధం మొదలై 80 రోజులు దాటింది. ఇప్పటికీ హామాస్ చెరలో ఉన్న బందీలు ఇంకా విడుదల కాలేదు. మరోపక్క ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రత్యేక పార్లమెంటరీ సెషన్‌లో మాట్లాడారు. అయితే బందీల కుటుంబాల నుంచి ఆయన వ్యతిరేకత ఎదుర్కొన్నారు. నెతన్యాహు మాట్లాడుతున్న సమయంలో పార్లమెంట్ గ్యాలరీలో ఉన్న బందీల బంధువులు ఆందోళనకు దిగారు. బందీల ఫోటోలు, పేర్లు ఉన్న పోస్టర్లు, ప్లకార్డులను ప్రదర్శించారు. బందీలను విడిపించేందుకు మరింత సమయం కావాలని నెతన్యాహు చెప్పగా, వారంతా సమయం లేదని కేకలు వేశారు. ఇప్పుడే! ఇప్పుడే! అంటూ నినాదాలు చేశారు. 'మీరు వారిని తిరిగి తీసుకువస్తారని మేం నమ్ముతున్నాం', 'అక్కడ మీ బిడ్డలే ఉంటే ఏం చేసేవారు?' 'ఇప్పటికే 80 రోజులు గడిచాయి. ఒక్కో నిమిషం నరకంలా అనిపిస్తుంది' అని ప్లకార్డుల ద్వారా ఆ కుటుంబాలు తమ ఆవేదనను వెళ్లగక్కాయి. వారిని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నిరంతర చర్యలు చేపడుతూనే ఉందని ఈ సందర్భంగా నెతన్యాహు వెల్లడించారు. 'నేను ఇప్పటికే బందీల కుటుంబాలతో సమావేశం అయ్యాను. వారి బాధలు విన్నాను. ఈ పవిత్ర మిషన్ మనల్ని ఏకం చేసింది' అని అన్నారు. మధ్యలో యుద్ధానికి స్వలనప విరామాలు ఇవ్వడంతో కొంతమంది బందీలు విడుదలైన విషయం విదితమే. ఇప్పటికే 129 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ వెల్లడించింది. ఈ ప్రసంగానికి ముందునెతన్యాహు గాజాలో పర్యటించారు. యుద్ధానికి విరామం ఇస్తారంటూ మీడియాలో వస్తోన్న ఊహాగానాలను కొట్టిపా రేశారు. తాము యుద్ధాన్ని ముగించడం లేదని స్పష్టం చేశారు. సైనికపరంగా ఒత్తిడి ఉంటేనే, బందీల విడుదల సాధ్యమవుతుందన్నారు. హామాస్ అంతంకాకుండా శాంతి ఉండదని వ్యాఖ్యానించారు.

# పాక్ ఎన్నికల్లో తొలిసారి హిందూ మహిళ





**ఇస్లామాబాద్, డిసెంబరు 26:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నిక లకు సిద్ధమవుతోంది. వచ్చే యేడాది ఫిబ్రవరిలో అక్కడ జాతీయ అసెంబ్లీతో పాటు ప్రావిన్షియల్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ పోటీ చేస్తుండడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని బునేర్ జిల్లా నుంచి డాక్టర్ సవీరా పర్కాశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పికె-25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలుచేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్య ర్థులు ఉండాలంటూ పాకిస్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లాలోని జనరల్ స్థానం నుంచి డాక్టర్ సవీరా పరానకశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పికె-25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్యర్థులు ఉండాలంటూ పాకి స్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లా లోని జనరల్ స్థానం నుంచి పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ టిక్కెట్‌పై సవీరా పోటీ చేస్తున్నారు. బునేర్ నుంచి సార్వత్రిక ఎన్నికలకు పోటీ చేస్తున్న తొలి మహిళ కూడా ఈమే కావడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని అబోటాబాద్ ఇంటర్నేషనల్ మెడికల్ కాలేజీ నుంచి సవీరా పర్కాశ్ 2022లో ఎంబిబిఎస్ పూర్తిచేశారు. ఆమె తండ్రి ఓం పర్కాశ్ రిటైర్డ్ డాక్టర్. గత 35 యేళ్లుగా ఓం పర్కాశ్, బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వం వహిస్తున్న పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) సభ్యుడిగా వ్యవ హరిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లోనే సవీరా కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె, బునేర్‌లో పిపిపి మహిళా విభాగానికి జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 8న పాక్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 28,600 మంది పోటీ చేస్తుండగా, ఇందులో దాదాపు 3వేల మంది మహిళలున్నారు. అయితే హిందూ కమ్యూనిటీకి చెందిన ఏకైక మహిళ సవీరానే. ముస్లిం ప్రాబల్యం ఎక్కువగా ఉన్న బునేర్ నుంచి ఆమె పోటీ చేస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ఆమెకు పలువురు హక్కుల కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మద్దతు ప్రకటిస్తున్నారు.



## జెడియులో కీలక పరిణామం

# అధ్యక్షపదవికి లలన్‌సింగ్ గుడ్‌బై!

**పాట్నా,డిసెంబర్ 26:** బీహార్‌లోని అధికార పార్టీ జనతాదళ్-యునైటెడ్ కీలక రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. పార్టీ అధ్యక్షపదవికి లలన్ సింగ్ మంగళవారం రాజీనామా చేశారు. జేడీయూలో కీలక వ్యక్తిగా పేరున్న లలన్‌సింగ్ తన రాజీనామా పత్రాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు పంపినట్లు పార్టీ వర్గాల సమాచారం. పార్టీ కార్యాచరణపై రాజకీయ చర్చలు జరగనున్నట్లు ఊహాగాలు వినిపిస్తున్న నేపథ్యంలో పార్టీ పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రాజీనామాను నితీశ్ వెంటనే ఆమోదించలేదని తెలుస్తోంది. దీనివెనక ఇతమిత్థమైన కారణం ఏమిటనేది కూడా ఇంకా తెలియలేదు. పార్టీలో అంతర్గతంగా చిక్కులు తలెత్తి ఉండవచ్చని, ఈ పరిణామంతో బీహార్ రాజకీయ ముఖచిత్రంలో అస్థిరత తలెత్తే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనావేస్తున్నారు. ఈ నెల 29న జేడియూ కీలక సమావేశం జరగనున్నందున లలన్‌సింగ్ ఆమోదంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్‌ను పార్టీ చీఫ్ పదవినుంచి తప్పించే అవకాశం ఉందని వినిపించింది. అతని స్థానంలో స్వయంగా ఆ బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. పార్టీలో అంతర్గత వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు లలన్‌ను తప్పించాలని నితీష్ సన్నిహితులు ఆయనకు సూచించారని కూడా చెబుతున్నారు. కాగా, లలన్ ప్రవర్తనపై నితీష్‌కుమార్ కొద్దికాలంగా అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్, ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌కు లలన్ సింగ్ దగ్గరవుతుండటం నితీష్ అసంతృప్తికి కారణంగా చెబుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆర్జేడీ టికెట్‌పై ముంగేర్ నుంచి పోటీ చేసే విషయాన్ని ఆయన పరిశీలిస్తున్నారనే సంకేతాలువెలువడటం మరోకారణమని అంటున్నారు. పార్టీ జాతీయ స్థాయి ఆకాంక్షలకు అనుగుణంగా 'ఇండియా'కూటమి సభ్యులను సమన్వయ పరచడంలో లలన్ సింగ్ విఫలమ య్యారనే ఆరోపణలపై నితీష్ అసంతృప్తితో ఉన్నారు. కాగా, నాయకత్వంలో మార్పులు జరుగనున్నాయనే ఊహాగానాలే నిజమైన పక్షంలో లలన్ సింగ్ ఇతర పార్టీల నేతలతో చేతులు కలిపే అవకాశం లేకపోలేదని అంటున్నారు. జార్జి ఫెర్నాండెజ్, శరత్‌యాదవ్, ఆర్సీపీ సింగ్, ఉపేంద్ర కుష్వాహా, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వంటి నేతలతో ఆయన చేతులు కలిపే అవకాశం ఉంది. అదే జరిగితే బీహార్ రాజకీయ ముఖచిత్రంలో కీలకమార్పులు జరిగే అవకాశాలున్నాయని రాజకీయ పండితులు చెబుతున్నారు.

# రూ. 200 కోట్లు దాటిన శబరిమల ఆదాయం

## 39 రోజుల్లో 31 లక్షల మంది అయ్యప్ప దర్శనం



**తిరువనంతపురం, డిసెంబరు 26:** కేరళలో అయ్య ప్పనెలవైన శబరిమలకు భక్తులు పోటెత్తు తు న్నారు. గత కొన్ని రోజుల నుంచి శబరిగిరులు మొత్తం అయ్యప్ప భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. అంచనాలకు మించి వస్తున్న భక్తులతో అక్కడి పోలీసులు, దేవస్థానం అధికారులు కూడా వారిని నియంత్రించలేని పరిస్థితి నెలకొంది. అయితే ఈ యేడాది అయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన వారితో శబరిమల ఆదాయం రూ. 200 కోట్లు దాటింది. 39 రోజుల క్రితం ప్రారంభమైన అయ్యప్ప దర్శ నాల్లో భాగంగా ఇప్పటివరకు 31 లక్షల మంది శబరిమల అయ్యప్పను దర్శించు కున్నట్లు ఆలయ బోర్డు వెల్లడించింది. ఈసారి మండల విరక్కు సందర్భంగా ఆయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శబరిమల ఆలయ ఆదాయం రూ. 200 కోట్లు దాటినట్లు ఆలయ వ్యవహారాలు చూసుకునే ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధికారులు తాజాగా వెల్లడించారు. గత 39 రోజుల్లో రూ. 204.30 కోట్ల ఆదాయం వచ్చి నట్లు తెలిపింది. ఇందులో కానుకల రూపంలో రూ. 63.89 కోట్లు రాగా.. అరవన ప్రసాదం ద్వారా రూ. 96.32 కోట్ల ఆదాయం ఆలయానికి వచ్చిందని తెలిపింది. అయితే కానుకల రూపంలో వచ్చిన ఆదాయం లెక్కింపు ఇంకా పూర్తి కాలేదని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పిఎస్ ప్రశాంత్ వెల్లడించారు. అయితే లెక్కింపు ఇంకా కొనసాగుతోందని.. అది పూర్తయితే ఆదాయం మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇక అప్పం ప్రసాదం ద్వారా రూ. 12.38 కోట్లు వచ్చినట్లు ప్రశాంత్ తెలిపారు.

ఇక ఈ మండల విరక్కు పూజ కాలంలో డిసెం బరు 25వ తేదీనాటికి 39 రోజుల్లో 31,43,163 మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నట్లు ట్రావెన్‌కోర్ బోర్డు వెల్లడించింది. ఆదివారం ఒక్కరోజే 1.12 లక్షల మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారని తెలిపింది. ఇక ఇప్పటివరకు 7,25,049 మందికి ఉచిత భోజనం పెట్టినట్లు తెలిపారు. ఇక బుధవారం రాత్రి 11 గంటలకు ఆలయాన్ని మూసివేయనున్నట్లు ట్రావెన్‌కోర్ బోర్డు తెలిపింది. ఆ తర్వాత మరకవిలక్కు పండుగ కోసం మళ్లీ ఈ నెల 30న శబరిమల ఆలయాన్ని తెరవనున్నట్లు స్పష్టం చేసింది. ఇక జనవరి 15వ తేదీ మరక జ్యోతి పూర్తయ్యే వరకు ఆలయాన్ని తెరిచి ఉంచనున్నట్లు పేర్కొన్నారు. మరో వైపు రోజురోజుకూ శబరి మలలో భక్తుల రద్దీ పెరుగు తుండటంతో కేరళ హైకోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డుకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అయ్యప్పను దర్శిం చుకు నేందుకు వచ్చే భక్తులకు తాగునీరు సహా ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించింది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని కేరళ డిజిపిని ఆదేశించింది.


**జాయింట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్**
(గోవా రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతాల కొరకు)
3వ మరియు 4వ అంతస్తు, ప్లాట్ నం.55-56, ఉద్యోగ విహార్, ఫేజ్-IV, సెక్టార్-18,గురుగ్రామ్, హర్యానా-122015, ఫోన్ నం.0124-4684705
ఇ-మెయిల్: aao.jercuts@gov.in, వెబ్‌సైట్:www.jercuts.gov.in

నం. E-501/1/2020-E- పార్ట్ (1) ఉద్యోగ ఖాళీ భర్తీకి ప్రకటన తేదీ: 19/12/2023

కాంట్రాక్ట్ ప్రాతిపదికపై కన్సల్టెంట్/రీసెర్చ్ ఆఫీసర్ (ఇంజనీరింగ్) యొక్క ఉద్యోగం (02) రెండు ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరబడుతున్నవి. అర్హతలు, అనుభవం, ఉద్యోగానికి అవసరమైనవి, వయస్సు, వేతనం వగైరాలు పేర్కొనబడిన, సవివర వేకన్సీ సర్క్యులర్ "వేకన్సీలు" సబ్ హెడ్ క్రింద కమిషన్ యొక్క వెబ్‌సైట్ www.jercuts.gov.in పై అందుబాటులో ఉన్నాయి. ఈ కమిషన్‌లో దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ 10వ జనవరి, 2024.

సం/- అడ్మిన్-కం-అకౌంట్స్ ఆఫీసర్, JERC

CBC 34124/12/0017/2324


## అరేబియా సముద్రంలో దాడికి గురైె భారత్ చేరుకున్న నౌక



**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** అరేబియా సముద్రంలో దాడికి గురైన ఇండియన్ షిప్ భారత్‌కు చేరుకుంది. దాడికి గురైన వ్యాపార నౌక ఎంవిలో విచారణ చేపట్టారు. భారత నౌకాదళానికి చెందిన పేలుడు పదార్థాలపై విస్తృత విచారణ చేపట్టిన అధికారులు తాజాగా మరింత సమాచారం కోసం ఫోరెన్సిక్, సాంకేతిక విశ్లేషణ చేపట్టామని నౌకాదళా ధికారులు వివరించారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ ఐసిజిఎస్ విక్రమ్ రక్షణలో, ఎంవి కెమ్ ఫ్లూటో ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. ఓడపై దాడి ఎలా జరిగిందనే దానిపై భారత కోస్ట్‌గార్డ్, ఇండియన్ నేవీ, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, సంబంధిత అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు. నౌకపై దాడి చేసేందుకు ఉపయోగించిన క్షిపణినా లేక డ్రోనా అనే విషయాన్ని గుర్తించేందుకు ఏజెన్సీలు ప్రయత్నిస్తాయి. నౌకలో లభ్యమైన పేలుడు పదార్థాలు, శకలాలను బట్టి ఇది ఖచ్చితంగా డ్రోన్ దాడేనని భావిస్తున్నారు. నౌకాదళానికి చెందిన నేవల్ ఎక్స్‌ప్లోజివ్ ఆర్డినెన్స్ డిస్పోజల్ స్పెషలిస్ట్ నౌకను క్షుణ్ణంగా పరిశీలించారని, తదుపరి విచారణ కొనసాగుతోందని నౌకాదళం తెలిపింది. డిసెంబర్ 24న పోర్‌బందర్‌కు 217 నాటికల్ మైళ్ల దూరంలో ఈ నౌకపై దాడి జరిగింది. ఈ దాడి కారణంగా నౌకలో పేలుడు, మంటలు సంభవించాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ సమయంలో ఓడలో 21 మంది ఇండియన్ స్టాఫ్ ఉన్నారని తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన సమాచారమందుకున్న భారత నౌకాదళం, యుద్ధనౌకలు ఆ ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ మొదలు పెట్టి నౌకను ఇండియాకు తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఈ ప్రాంతంలో పెట్రోలింగ్‌ను పెంచిందని రక్షణ అధికారులు తెలిపారు. నావికాదళం మూడు యుద్ధనౌకలు ఐఎన్ఎస్ మోర్ముగావ్, ఐఎన్ఎస్ కొచ్చి, ఐఎన్ఎస్ కోల్‌కతాను కూడా మోహరించింది. పి 81 లాంగ్ రేంజ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కూడా సేవలో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

## ప్రధానిగా ఖర్గే పేరుతో ఇండియా కూటమిలో చీలిక!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** ఇండియా కూటమి తరఫున పిఎం అభ్యర్థిపై ఎన్సీపి అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1977 నాటి లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిపై పేరు ఖరారు చేయకుండానే ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థి ఎవరనే అంశంపై శరద్ పవార్ స్పం దించారు. 1977 ఎన్నికల్లో విజయం సాధిం చిన తర్వాత మొరార్జీ దేశాయ్ ప్రధానిగా అయ్యారు. ప్రధాని అభ్యర్థి పేరును ముందే ప్రకటించకున్నా ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ప్రజలు మార్పును కోరుకున్నారు. కొత్త వ్యక్తులు ప్రధానిగా అయ్యారు అని పవార్ తెలిపారు. అయితే ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గే పేరును పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా కొన్ని పార్టీలు ఇప్పటికే సూచించాయి. శరద్ పవార్ వ్యాఖ్యలపై బిజెపి అధికార ప్రతి నిధి షెహాబాద్ పూనావాల స్పందించారు. దీదీ పేర్కొన్న ప్రధాని అభ్యర్థిపై కాంగ్రెస్ కూడా సం తోషంగా లేదని అన్నారు. ఇండియా కూటమిలో చీలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు.


# మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయిల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగల్ ప్లే స్టోర్ లేదా ఆప్ స్టోర్ నుంచి Vi ఆప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శ్రీ.ఆనంద్ దాని, క్లస్టర్ బిజినెస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమేయిల్ చేసి లేదా శ్రీ.ఆనంద్ దాని, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN – L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్- 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 796671 4000/ఫ్యా: +91 79 2323 2251

Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

# జాతీయ పోలీసు అకాడెమీలో ఘనంగా ఆశ్విక క్రీడలు ప్రారంభం



**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నగర శివార్లలోని శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో 42వ అఖిల భారత పో లీసు ఆశ్విక క్రీడలు (ఈక్వెస్ట్రియన్) పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ పోటీలను సరిహద్దు భద్రత దళం (బిఎస్ఎఫ్) అదనపు డైరెక్టర్ అనురాగ్ గార్గ్ ప్రారం భించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా 22 జట్లు ఈ పోటీలలో పాల్గొంటు న్నాయి. అఖిల భారత పోలీసు స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యం లో ఈ పోటీ లు జరుగుతుండగా మొదటి రోజైన మంగళవారం నాడు పలు రౌండ్లలో మ్యాచ్‌లు జరిగాయి. 22 జట్ల తరపున 610 అశ్వారోహకులు, 340 గుర్రాలు ఇందులో పా ల్గొంటుండడం విశేషం. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ అదనపు డైరెక్టర్ అనురాగ్ గార్గ్ మాట్లా డుతూ పోలీసు ఆశ్వికక్రీడలు ప్రతీ యేడాది కొన సాగుతుండడం మంచి పరిణామని అన్నారు. పోలీసులు క్రీడల్లో రాణిస్తుండడం, ఇందులో అనేక మంది జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో గెలుపొందుతుండడం సంతోషానిస్తోందని తెలి పారు. గత ఏడాది బిఎస్ఎఫ్ ప్రధాన కేంద్రం టెకాన్‌పూర్‌లో ఈ పోటీలు జరిగాయని, ఈసారి హైదరాబాద్‌లోని జాతీయ పోలీసు అకాడమి ఇందుకు వేదికగా నిలిచింద ని ఆయన తెలిపారు. జాతీయ పోలీసు అకాడమిలో ఇంతకు ముందు కూడా అఖిల భారత పోలీసు అశ్విక క్రీడలు జరిగాయని, ఈ సంస్థకు జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించే సత్తా వుందని ఆయన కితాబునిచ్చారు. ఈ పోటీలలో జాతీయ పోలీసు అకాడమి క్రీడాకారులు కూడా పాల్గొంటుండడం శుభసూచకమని ఆయన తెలిపారు. ఈ క్రీడలు జనవరి ఐదవ తేదీ వరకు జరుగుతాయని ఆయన అన్నారు. వాస్తవానికి ఈ పోటీలు ఉదయమే మొదలు కాగా ప్రధాన అంశాలైన క్వాడ్రిల్లే, మిడ్‌లే రిలే, మెంటల్ హజార్డ్స్, సైస్ ఫరియర్ తదితర అంశాలను బిఎస్ఎఫ్ అదనపు డైరెక్టర్ అనురాగ్ గార్గ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 22 జట్లకు చెందిన అ శ్వారోహకులు తమ తమ గుర్రాలపై ఠీవిగా కూర్చొని పరేడ్ నిర్వహించడం ఆహుతులను అలరించింది. అనంతరం పలు చట్ల క్రీడాకారులు ఉత్సా హంగా పోటీపడి ఆ హుతులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రయంలో పోలీసు అకాడమి జాయింట్ డైరక్టర్ మధుసూదన్ రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు వ్యతిరేకంగా తీసిన వ్యూహాం చిత్రం

## సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయండి

### హైకోర్టులో లోకేష్ తరపు న్యాయవాది వాదనలు.. విచారణ 28కి వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** వ్యూహం చిత్రానికి జారీ చేసిన సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ మొదలైంది. లోకేష్ తరపున న్యాయవాది మురళీధర్ రావు వాదనలు వినిపించారు.

ఈ సినిమాను చిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ కేవలం రాజకీయ ఎజెండాతోనే నిర్మించారని,ముఖ్యంగా తెదేపా అధ్యక్షుడు ఎన్ చంద్రబాబును కించపర్చి ఎపి సిఎం జగన్‌కు లబ్ది చేకూరేందుకే నిర్మించారని మురళీధరరావు కోర్టుకు నివేదించారు. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ పరువు ప్రతిష్టలను మంటగలిపే సన్నివేశాలు కూడా చిత్రంలో ఉన్నాయని, ఈ విషయాన్ని అనేక ఇంటర్వ్యూలలో స్వయంగా రాంగోపాల్ వర్మ మీడియాకు వెల్లడించారని విన్నవించారు.

అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలను పెన్ డ్రైవ్‌లో కోర్టుకు సమర్పించారు. భావప్రకటన స్వేచ్ఛకు కూడా హద్దు ఉంటుందని. లక్ష్మణ రేఖను దాటడం సరికాదని కోర్టుకు చెప్పారు. సినిమా ప్రొడ్యూసర్ రామదూత క్రియేషన్ ్స అనీ, సంస్థ చిరునామా కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేరు మీదే ఉందని తెలిపారు. సినిమా పాటల విడుదలకు ఎపి మంత్రులు హాజర య్యారని నివేదించారు. వాదనలు విన్న న్యాయ స్థానం తదుపరి విచారణను 28కి వాయిదా వేసింది. ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కావాల్సి ఉంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి

## ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి

## మాతా, శిశు సంరక్షణకు పెద్దపీట వేయాలి

## వైద్య, ఆరోగ్య సమీక్షలో శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ల (పీహెచ్‌సీ)ను బలోపేతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌పై మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. సమీక్షలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సైతం మంత్రి సమీక్షించారు. సమావేశంలో మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్, జేడీలు డాక్టర్ పద్మజ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్య లక్ష్మి, డాక్టర్ రాజేశం, డాక్టర్ జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేసిందని మంత్రి దామోదర తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువగా ఉండి వారి ఆరోగ్యానికి ముఖ్యంగా గర్భిణీలకు అవసరమైన పోషకా హారంపై అవగాహన కల్పిస్తూ, వారికి సరైన మందులు అందిస్తూ, బాలింత, శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే తీసుకుంటున్న చర్యలను మంత్రి అభినం దించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

అర్హులైన నర్సులకు మిడ్‌వైఫరీ ట్రయినింగ్‌ను ఇచ్చి ప్రభుత్వం ఆసుపత్రుల్లో సహజంగా డెలివరీలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మాతా, శిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలని, చైల్డ్‌హెల్త్‌లో భాగంగా టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా అవసరమైన శాంపిల్స్ కలెక్ట్ చేసి టెస్టులను వేగవంతం చేయాలని మంత్రి దామోర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. పల్లె, బస్తీదవాఖాన, పీహెచ్‌సీల పనితీరును మెరుగుపర్చడానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ఇతర వైరల్ ఇన్ఫెక్షన్‌ల నివారణకు అవసరమైన మందులు, పరీక్షలను అందుబాటులో ఉంచాలని, టీబీ, కుష్టు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.

# నేడు కోరల పౌర్ణమి.. చంద్రుడితోపాటు యమధర్మరాజు, కోరల అమ్మవారికి పూజలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** హైందవ పురాణాల్లో మార్గశిర మాస పౌర్ణమికి మరో విశిష్టత వుంది. కార్తిక పౌర్ణమి మహా విష్ణువు, పరమ శివుడికి ఎంత ఇష్టమైనదో తెలిసిందే. శివ కేశవులకు ఇష్టమైన మాసం కార్తికం అవడంతో ఆ నెలలో వైష్టవ, శివాలయాలలో నెలంతా ప్రత్యేక పూజలు కొనసాగుతుండం తెలిసిందే. దీని తరువాత వచ్చే మార్గశిర మాస పౌర్ణమికి మరో విశిష్టత వుంది. హిందూ పురాణాల ప్రకారం కార్తిక పౌర్ణమి నుంచి మార్గశిర పౌర్ణమి వరకు యమ ధర్మరాజు కోరలు తెరచుకుని వుండడం వల్ల మానవులకు సోకే అనేక రకాల వ్యాధులు తొలగి పోతాయని విశ్వసిస్తారు. దీనికి కృతజ్ఞతగా మార్గశిర పౌర్ణమి నాడు యమ ధర్మరా జును ఆరాధించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే మార్గశిర పౌర్ణమిని కోరల పౌర్ణమి లేదా నరక పౌర్ణమిగా పిలుస్తుంటారు. ఇదే రోజున కోరల అమ్మవారిని పూజించడం కూడా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే మార్గశిర పౌర్ణమికి కోరల పౌర్ణమిగా పిలుస్తుంటారు. ఇక కోరల అమ్మవారు ఎవరంటే యమ ధర్మరాజు వద్ద చిట్టాలు రాసే చిత్ర గుప్తుడికి స్వయానా చెల్లెలు. తన చెల్లెలిని పూజించే వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు వుండవని, నరక బాధలు, మృత్యు భయం వుం డవని చిత్ర గుప్తుడు ఆశీర్వదించాడని పురాణాల్లో వుంది. ఇక చిత్ర గుప్తుడి మీద గల అభిమానంతో యమ ధర్మరాజు కూడా కోరల అమ్మవారిని పూజించే వారికి శు భాలు కలుగుతాయని వరమిచ్చాడని పురాణాల్లో వుంది. కోరల పౌర్ణమి నాడు యమ ధర్మరాజు, చంద్రుడితో పాటు కోరల అమ్మవారిని కూడా పూజించాలని పురాణాలు చెబుతున్నాయి. ఇక పాతబస్తీలోని ఛత్రినాకలో గల పురాతన చిత్రగుప్తుడి ఆలయంలో మార్గశిర పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి.



కోరల పౌర్ణమి నాడు ఆకాశంలో నిండు చంద్రుడు

# రేపటి నుండి గిరిజన గురుకుల రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ గురుకులాల 7వ రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు ఈ నెల 28వ తేదీ నుండి జరగనున్నాయి. దీనికి సంబంధించి ఖమ్మం జిల్లా సుదిమళ్ల గిరిజన గురుకుల కళాశాలలో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలను నాలుగు జోన్లుగా విభజించారు. జోన్ 1లో ఆదిలాబాద్, జోన్ 2లో కరీంనగర్, భూపాలపల్లి, జోన్ 3లో ఖమ్మం, నల్లగొండ, జోన్ 4లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి వారీగా ఏర్పాటు చేశారు. ప్రతీ జోన్ నుండి 300 మంది విద్యార్థుల చొప్పు

న 1,200 మంది అండర్ 14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర ఆటలు, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని నిర్వహకులు తెలిపారు అక్టోబరు నెలలో నల్లగొండలో జరిగిన జోన్ స్థాయి క్రీడల్లో గెలుపొందిన వారు ఈ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

# జిఓ 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలు కేటాయించాలి

## హైకోర్టులో పిటిషన్ దాఖలు.. ప్రభుత్వానికి నోటీసులు

### విచారణ 4 వారాలు వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** జీవో 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలు కేటాయించకపోవడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు విచారించింది. దుకాణాలు ఎందుకు కేటాయించ లేదో సవివరంగా తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆబ్కారి శాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనర్, గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు నోటిసులు జారీ చేసింది. తదుపరి విచారణను 4 వారాలు వాయిదా వేసింది. గిరిజన నేత భూక్యానాయక్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున న్యాయవాది మంగీలాల్ నాయక్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలను కేటాయించాల్సి ఉందని, అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తు న్నారని మంగీలాల్ నాయక్ కోర్టుకు విన్నవిం చారు. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయా లని, లేకపోతే జీవోను రద్దు చేయాల్సి వస్తుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యా నించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.




సమావేశంలో అభివాదం చేస్తున్న వివిధ రాష్ట్రాల రైతుసంఘం నేతలు

# ప్రధాని రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతు సంఘాల నేతల డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నల్ల చట్టాలను రద్దుచేస్తూ ప్రధాని నరేంద్రమోడీ రైతులకు ఇచ్చిన కనీస మద్దతు ధర, ఇతర హామీలను తక్షణమే నెరవేర్చాలని రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిం చారు. తెలంగాణ టర్మరిక్ ఫార్మర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు కె.ఎన్.నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా రైతు సంఘాల నేతలు శాంతి కుమార్, జగ్జీత్‌సింగ్ దలేవాల్, లక్ష్మీందర్‌సింగ్, కె.వి.బిజ్జు, అభిమాను కోర్, సచిన్‌మల్హోత్రా తదితరులు పాల్గొని ప్రసంగించారు. కేంద్రం తీసువచ్చిన నల్లచట్టాల రద్దుకోసం రోజుల తరబడి సాగిన ఉద్యమంతో వెనక్కి తగ్గిన కేంద్రం చట్టాలను రద్దు చేసిందని అన్నారు. ఆ సమయంలో రైతులకు కనీస మద్ధతుధర తప్పకుండా కల్పిస్తామని, ఇతర సమస్యలను సైతం పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారన్నారు. అప్పటినుంచి ప్రధాని మాటలు హామీగానే మిలిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో అసువులు బాసిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాలల్లో రైతు కుటుంబాలకు చెందిన అభ్యర్థులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# కొత్త రేషన్‌కార్డుల జారీకి ఖరారుకాని విధివిధానాలు

- జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రజాపాలనపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారికి సంబంధించి విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రజాపాలన నిర్వహణ ఏర్పాట్లపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో 150 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజాపాలనలో స్వీకరించే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేస్తామన్నారు. రేషన్ కార్డులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కొత్తవి చేర్చడం, పాతవి తీసేయడం జరగలేదన్నారు. కొత్త రేషన్ కార్డుల జారికి విధి విధానాలు ఇంకా ఖరారు కాలేదన్నారు. లబ్ధిదారుల ఎంపికకు నిబంధనలు రూపొందించాల్సి ఉందన్నారు. ఆశావాహుల డేటా సేకరణ కోసమే దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఇప్పటికే ఫించన్ తీసుకుంటున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు కావాలనుకునే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరురి చేస్తామన్నారు. ప్రజావాణిలో ఇప్పటి వరకు 25వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని మంత్రి పొన్నాం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో హైదరాబాద్ నగర కాంగ్రెస్ నాయకులతో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ అయిన మంత్రి రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు హనుమంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. అన్ని పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 28వ తేదిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ కేడర్ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ప్రభుత్వం 28వ తేదిన వచ్చే నెల 6వ తేది వరకు ప్రజాపాలన కారన్యరకమాలు జరుగుతాయని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు సేవలందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విషయంలో కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి పనిచేయాలన్నారు.

# మాజీ ప్రియుడిపై 'గంజాయి' కుట్ర

## కేసులో ఇరికించేందుకు యువతి పన్నాగం

## చివరికి పోలీసులకు చిక్కిన నిందితులు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మాజీ ప్రియుడిని గంజాయి కేసులో ఇరికించి జైలుకు పంపించేందుకు ఓ యువతి పన్నిన పన్నాగం పోలీసులను నివ్వెరపోయేలా చేసింది. హైద రాబాద్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనలో అసలు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..రహమత్‌నగర్‌లో నివాసం ఉంటున్న రింకీ.. అమీర్‌పేట్‌లోని ఓ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నది. సరూర్‌నగర్‌కు చెందిన శ్రవణ్ కూడా అదే ప్రాంతంలో పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఆ తర్వాత శ్రవణ్ ఆమెను దూరం పెడుతూ వచ్చాడు. దీంతో అతనిపై కక్ష పెంచుకున్న రింకీ ఎలాగైనా అతడిని జైలుకు పంపి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంది. పథకం ప్రకారం ..తన స్నేహితులతో కలిసి మంగళహాట్‌లో రూ.4వేలకు 40గ్రాముల గంజాయి కొనుగోలు చేసింది. 8 గ్రాములు చొప్పున 5 ప్యాకెట్లు తయారుచేసి తన వద్ద పెట్టుకుంది. తన స్నేహితులతో శ్రవణ్‌కు ఫోన్ చేయించి.. అమీర్‌పేట సమీపంలోని ఓ పార్క్ వద్దకు రప్పించింది.

ఆ తర్వాత రింకీ, ఆమె స్నేహితులు శ్రవణ్‌తో కలిసి జూబ్లీహిల్స్‌లోని ఓ పబ్‌కు వెళ్లారు. అందరూ పబ్‌లో ఉన్న సమయంలో రింకీ..తనకు తెలిసిన ఓ కానిస్టేబుల్‌కు ఫోన్‌చేసి..శ్రవణ్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నారు. ఫలానా నంబర్ కారులో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని చెప్పింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారును తనిఖీ చేయగా గంజాయి పొట్లాలు లభ్యమ య్యాయి. వెంటనే శ్రవణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. కారు నాది కాదు.. వేరేవాళ్ల కారులో వచ్చానని చెప్పాడు. దీంతో కారులో వచ్చిన వారందరినీ పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయం వెలుగు చూసిం ది. తనను దూరం పెట్టాడనే కక్షతోనే మాజీ ప్రియుడు శ్రవణ్‌పై రింకీనే ఇదంతా చేసిందని పోలీసులు తేల్చారు. ఈ కేసులో రింకీతోపాటు ఆమెకు సహకరించిన మరో ఆరురురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# యాక్సెస్ బ్యాంకులో ఇంటి దొంగలు

## సత్తుపల్లిలో రూ. 1 కోటి లూటీ..

## నలుగురిపై కేసు నమోదు

**సత్తుపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రజల సొమ్ముకు రక్షణ కల్పించాల్సి న సిబ్బందే చేతివాటం ప్రదర్శించి వినియోగదారుల ఖాతా నుండి కోటి రూపాయల మేర లూటీ చేసిన ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని యాక్సెస్ బ్యాంకులో వెలుగు చూసింది. స్థానిక సిఐ జె.మోహన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌విఆర్ కాంప్లెక్స్‌లోని యాక్సెస్ బ్యాంకులో వినియోగ దారులు డిపాజిట్ల రూపేణా కరంట్ ఎకౌంట్స్, ఓడీల రూనేణా, జనరల్ అకౌంట్స్ రూపేణా జమ చేసుకున్న డబ్బులపై బ్యాంకు సిబ్బంది కన్నేసి వీరి పేర్లతోపాటు ఓ ఉద్యోగి భార్య ఎకౌంట్‌లోకి లక్షలాది రూపాయల నిధులు ట్రాన్స్‌ఫర్ చేసి ఖాజేశారని ఆ బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. నిధుల స్వాహా జరిగి నెల అవుతున్నా వినియోగదారులు బ్యాంకులో తెలుసుకునే వరకు వారు ఎవరికీ చెప్పకపోయేటప్పటికి బ్యాంకు అధికారులను బాధితులు నిలదీశారు. దాంతో వినియోగ దారులలో భయం, ఆందోళన నెలకొంది.

### మేనేజర్ ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు

వినియోగదారులు వివిధ ఎకౌంట్ల పేరుతో దాసుకున్న డబ్బులను అక్రమంగా డ్రా చేసుకున్నారని, యాక్సెస్ బ్యాంకు మేనేజర్ నాగరాజు సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ మేనేజర్ ప్రశాంత్, అసిస్టెంట్ మేనేజర్ సైదులురెడ్డి, ఈయన భార్య స్వప్న, మరో ఉద్యోగి చెన్నారావు కోటి రూపా యలపైగా డబ్బులు డ్రా చేసి వాడుకున్నారని మేనేజర్ ఫిర్యాదు చేశారు. దాంతో నలుగురిపై 409, 420, 468, 471 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్‌బాబు తెలిపారు.

# రేపటి నుంచి కాకతీయ వర్సిటీలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్

- విసి ఆచార్య తాటికొండ రమేష్

**ఎడ్యుకేషన్ కెయు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** ప్రతిష్టాత్మక ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ 82వ సదస్సుకు కేయూ వేదిక అవుతుందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ వెల్లడించారు. ఈనెల 28నుంచి 30వ తేదీ వరకు కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సందర్భంగా విశ్వవిద్యాలయ సనెట్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ భారతదేశంలోనే కాదు దక్షిణ ఆసియాలోని వృత్తిపరమైన చరిత్రకారుల అతిపెద్ద సంస్థ అని వెల్లడించారు. భారత ఉపఖండంలో 35వేల మంది చరిత్రకారులు, చరిత్ర బోధకులు సభ్యులుగా కలిగి ఉన్న సంస్థ నిర్వహించు 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు 30సంవత్సరాల తరువాత కాకతీయ విశ్వవిద్యాలయ వేదిక అవుతుందన్నారు.

గతంలో 1993లో తెలంగాణ సిద్ధాంత కర్త డాక్టర్ కె.జయశంకర్ వైస్ ఛాన్సలర్‌గా, చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య బొబ్బిలి విభాగ అధిపతిగా ఉన్నప్పుడు నిర్వహించడం జరిగిందని ఆచార్య రమేష్ తెలిపారు. మూడురోజులు మొత్తం ఆరు సెషన్‌లలో ప్రాచీన భారతదేశం, మధ్యయుగ భారతదేశం, ఆధునిక బారతదేశం, భారతదేశం ఇతర దేశాల చరినరతతోపాటు అర్కేయలజి, సమకాలిన భారత చరిత్రపై సెషన్‌లు ఉంటాయని, వీటితోపాటు రెండు ప్రత్యేక ఉపన్యాసాలు ఆచార్య ఎస్‌సి మిశ్రా మెమోరియల్ లెక్చర్, సనాతన హ్యూమనిజం అనే అంశాలపై, ఒక సింపోసియం రీజియన్ అండ్ ఐడియాలజి ఇన్ ఇండియన్ 'హిస్టరీ' అనే అంశంతో అదేవిధంగా సమాంతర సెషన్‌లు 'రీకన్‌స్ట్రక్టింగ్ ఇండియన్ ఎకనామిక్ హిస్టరీ', డెక్కన్ పాస్ట్ అండ్ ప్రజంట్', 'డెలైట్ హిస్టరీ'పై జరుగుతాయని, మొత్తం 1030 పరిశోధన పత్రాలు సమర్పించ బడుతాయని వెల్లడించారు. ఇండియన్ హిస్టరి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆచార్య సయ్యద్ అలీ నదీం రేజవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జవరహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య ఆదిత్య ముఖర్జీ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని, చరిత్ర జీవిత సాఫల్య పురస్కారం ఆచార్య రామచంద్రగుహాకు అందచేస్తామని, ఆయనకు రూ.50వేల నగదు బహుమతి కూడా అందుతుందని, ఉత్తమ పుస్తకానికి ఇచ్చే అవార్డు ఆచార్య కె.ఎం. శ్రీ



మాలికి అవార్డుతోపాటు నగదు బహుమతి రూ.50వేలు అందచేస్తామని, వివిధ రకాల చరిత్ర పుస్తకాలలో మరో ఆరు అవార్డులకు అందచేస్తామని, 2022లో చెన్నై మద్రాస్, క్రిస్టియన్ కళాశాలలో చివరి సెషన్‌లో సమర్పించిన 11మంది యువ పరిశోధకుల పరిశోధన పాత్రలకు అవార్డులు, బహుమతులు ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు.

28వ తేదీన వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన జరుగు ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ విశ్రాంత ఆచార్యులు న్యూఢిల్లీ నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీ పూర్వపు సంచాలకులు డాక్టర్ మ్రిదుల ముఖర్జీ విచ్చేస్తారని, అతిథులుగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ఆదిత్య ముఖర్జీ, కార్యదర్శి ఆచార్య ఎస్ఎఎన్ రేజవి, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస రావు, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్ పాల్గొంటారని, 30వ తేదీన జరుగు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క విచ్చేసానతరని ఆచార్య రమేష్ తెలిపారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్, విశ్రాంత చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.శ్రీనాథ్ పాల్గొన్నారు.

# 'ప్రజా పాలన'కు పకడ్బందీగా ఏర్పాట్లు

### వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

### పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి




**నల్లగొండ అర్బన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని, ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరించాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అధికారులకు సూచించారు. మంగళవారం నల్లగొండలోని ఎంఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రజాపాలన కార్యక్రమం ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం మంత్రివర్గం జిల్లా కలెక్టర్లతో సమావేశమై దిశా నిర్దేశం చేశారని అన్నారు. ఈనెల 28వ తేది నుండి జనవరి 6వ తేది వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని ప్రణాళిక బద్దంగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రభుత్వ ఉద్దేశాలను అధికారులు నెరవేర్చాలని అన్నారు. రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం త్వరలో మొదలుపెడుతామని ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అభయ హస్తం కింద ఆరు గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు ప్రారంభించుకున్నామని తెలియజేస్తూ, పాలసీలను ప్రజాప్రతినిధులమైన మేము తయారు చేస్తామని వాటిని ప్రతి పేదవారికి అందించేది మీలాంటి అధికారులేనని అన్నారు. జిల్లా ఇంచార్జికలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 28 నుండి జనవరి 6వరకు నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రజాపాలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అంతటా గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో మొత్తం 151 టీమ్స్ ఏర్పాటు చేసామని అన్నారు.

**సంక్షేమ అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా ముందుకు నడిపిస్తాం: మంత్రి తుమ్మల**

సంక్షేమం అభివృద్ధిని జోడొద్దుల్లా మాదిరిగా ముందుకు నడిపిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. సమష్టి కృషితో జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు ముందుకుసాగాలని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చొరవ చూపుతానని తెలిపారు. రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరిట స్వేతపత్రం పేరుతో విడుదల చేసిన పత్రం రాష్ట్ర ప్రగతి కాదని త్వరలోనే బిఆర్ఎస్ నాయకులు దోచుకున్న దోపిడి పత్రాన్ని విడుదల చేస్తానని అన్నారు.

# శాంతి భద్రతలు భేష్.. ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికలు

**మావోయిస్టుల కట్టడిలో సఫలం**
**పేట్రేగిపోతున్న వైట్‌కాలర్, సైబర్ నేరగాళ్లు**
**ఒక్క యేడాదిలో రూ.రెండు వేల కోట్ల లూటీ**
**డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పడుతున్న టి.నాబ్..**
**అయినా ఆగని మాదకద్రవ్యాల దందా**

## పోలీసు రివ్యూ 2023



**డి.మురళీధర్ అమర్‌నాథ్, హైదరాబాద్:** తెలంగాణ పోలీసు శాఖ ఈ ఏడాది (2023) కూడా మొత్తం మీద మెరుగైన ఫలితాలనే సాధించింది. శాంతి భద్రతల పరంగా భేషుగ్గా వుండడంతో పాటు రాష్ట్ర అ సెంబ్లీకి జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం పోలీసు శాఖకు పెద్ద ఊరట. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌లో వరుస దాడులతో హడలెత్తిస్తున్న మావోయిస్టులను కట్టడి చేయడంలో పోలీసులు పూర్తిగా విజయవంతం అయ్యారు. అయితే ఈ అంశాలను పక్కన పెడితే వైట్ కాలర్, సైబర్ నేరాలు పెరిగి పోవడం అ న్ని వర్గాలను కలవర పరుస్తోంది. ఈ ఏడాదిలో వైట్ కాలర్, సైబర్ నేరగాళ్లు రెండు వేల కోట్ల రూపాయలను లూటీ చేయగా ఇందులో ఒక్క సైబరాబాద్‌లోనే 232 కోట్ల రూపాయలుండడం గమనార్హం. ఇక డ్రగ్స్ మాఫియా భరతం పట్టేందుకు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) వరుస దాడులు చేస్తూ పదుల సంఖ్య లో అరెస్టు చేస్తున్నా మాదకద్రవ్యాల దందా మాత్రం ఆగడం లేదు.

రాష్ట్ర పోలీసు శాఖ వరుసగా ఐదవ ఏడాది కూడా మంచి ఫలితాలనే అందుకుంది. 2022తో పోలిస్తే శాంతి భద్రతల నిర్వహణ, మావోయిస్టుల కార్యకలా పాలను అదుపు చేసే అంశంలో పోలీసులు భేష్ అనే విధంగా ఫలితాలను అందుకు న్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లా లలో పట్టుకోసం నక్సలైట్లు ప్రయత్నాలు చేస్తూనే వున్నా పోలీసుల ఎత్తుగడల ముందు వారి వ్యూహాలు సాగడం లేదు. నక్సలైట్లపై పైచేయి సాధించే క్రమంలో పలు వురు పేరున్న నక్సలైట్లను లొంగిపోయేలా చేసిన పోలీసులు ఇదే క్రమంలో మావోయిస్టుల కొత్త భర్తీలను అడ్డుకోగలి గారు. మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహించ డం కూడా సత్ఫలితాలనిచ్చింది. పొరుగు రాష్ట్రాలు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌లలో మావోయిస్టులు వరుసగా దాడులు చేస్తూ అక్కడి పోలీసులకు సవాల్‌గా మారుతుండగా రాష్ట్రంలో వారిని కట్టడి చేయగలిగారు. ముఖ్యంగా సరిహద్దు గ్రామాల్లో నిఘాను మరింత పటిష్టం చేయడంతో పాటు కేంద్ర బలగాలతో కలిసి నిరంతరం పహారా కా య సాగారు. ఇక శాంతి భద్రతల విషయానికి వస్తే ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు అన్ని పండగలు, ఉత్సవాలు, వేడుకలు సాఫీగా సాగడం ఎక్కడా ఎ లాంటి అపశృతి జరగక పోవడం పోలీసులకు ఊరట కలిగించే అంశం. ఇక టెక్నాలజి అమలులో పోలీసు శాఖ మరింత ముందడుగు వేసింది. సిసిటిఎన్ఎస్ అమలు లో జాతీయ స్థాయిలో అవార్డును సొంతం చేసుకోగా సిసి కెమెరాలు అధికంగా వున్న పలు నగరాలలో హైదరాబాద్ అగ్రభాగాన వుండడం గమనార్హం.

**బరితెగించిన వైట్ కాలర్, సైబర్ నేరగాళ్లు... ఆగని డ్రగ్స్ మాఫియా ఆగడాలు**

ఈ విషయం ఇలావుంటే ఈ ఏడాది కూడా వైట్ కాలర్ నేరాలు, సైబర్ నేరాలు పోలీసులకు సవాల్ విసిరాయని చెప్పాలి. వైట్ కాలర్ నేరాల, సైబర్ నేరాలు ఎంతగా పెట్రేగాయంటే సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు దీనిబారిన పడని వారు లేరంటే అతిశయోక్తి కాదు. రాష్ట్ర స్థాయిలో, కమిషనరేట్ స్థాయిలో, జిల్లాల స్థాయిలో ప్రత్యేకంగా సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలను విచారించేందుకు ప్రత్యేక వ్యవస్థలు వున్నా కూడా ఈ నేరాలు ఆగడం లేదు. ఇక ఈ తరహా నేరాలకు పాల్పడే వారి లో 25 నుంచి 30 శాతం కేసుల్లోనే నిందితులు పట్టుబడుతున్నా పట్టుబడ్డ నేరగాళ్ల వద్ద నయాపైసా కూడా దొరక్కపోవడంతో పోలీసులు కూడా ఏమీ చేయలేక పో తున్నారు. ఈ ఏడాది రెండు వేల కోట్ల రూపాయలను వైట్ కాలర్, సైబర్ నేరగాళ్లు లూటీ చేయగా ఇందులో ఒక్క సైబరాబాద్‌లోనే సైబర్ నేరగాళ్ల 232 కోట్ల రూపాయలు వున్నాయి. ఇక మహిళలపై జరుగుతున్న నేరాలు కూడా అంకెల పరంగా తగ్గినట్లుగానే వు న్నా వాస్తవంలో భిన్నంగా వున్నాయని ఆయా ప్రాంతాలలో వెలుగు చూస్తున్న ఘటనలు చెబుతున్నాయి. మహిళలపై జరిగే తీవ్రమైన నేరాలను వేగంగా విచారించేం దుకు సర్కారు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసింది. ఈ కోర్టులు వేగంగా పనిచేయాలని, నిందితులకు ఐదారు నెలలలోనే శిక్షలు వేయాలని నిపుణులు కోరుతున్నారు.

ఇక పోలీసు శాఖకు ఈ ఏడాది కొత్త బాస్‌గా రవి గుప్తా వచ్చారు. అంతకు ముందు వున్న అంజనీ కుమార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సమయంలో అప్పటి పిసిసి అ ధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసినందుకు కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడంతో పాటు ఆయన స్థానంలో రవి గుప్తాను నియమించింది. ఇక ఎన్నికలు ముగిసిన త రువాత అంజనీ కుమార్‌పై ఎన్నికల సంఘం సస్పెండ్‌ను ఎత్తివేసినా కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ సర్కారు రవి గుప్తానే కొనసాగించాలని నిర్ణయించింది. ఇక ఈ ఏడాది లో హైదరాబాద్ కమిషనరేట్‌కు ముగ్గురు పోలీసు కమిషనర్లు వచ్చారు. మొదట సి.వి ఆనంద్ వుండగా ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం అనూహ్యంగా ఆయన్ను విధుల నుంచి తొలగించి సందీప్ శాండిల్యాను నియమించింది. దీని తరువాత కొత్త ప్రభుత్వం సందీప్ శాండిల్యాను బదిలీ చేసి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డిని నియమించింది. ఇలా ఒక్క ఏడాదిలో హైదరాబాద్‌కు ముగ్గురు పోలీసు కమిషనర్లు వచ్చారు. దీంతోపాటు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో కూడా కొత్త పోలీసు కమిషనర్లు అవినాష్ మొహంతి, సుధీర్ బాబు కొలువు తీరారు.

# ఇరాన్ సముద్రంలో షిప్ బోల్తా!

**నీళ్లల్లో మునిగి ముగ్గురు గల్లంతు**
**తెలియని ములుగు జిల్లా బయ్యక్కపేట యువకుడు ఆచూకీ**
**శ్రీకాకుళం యువకుడు, మరొక కెప్టెన్ మృతదేహాలు లభ్యం**

**మేడారం, ప్రభాతవార్త :** పొరుగున గల ఇరాన్ దేశంలోని సముద్రంలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. సముద్రంలో ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఇందులో ములుగు జిల్లా బయ్యక్కపేట యువకుడు గుర్రం శ్రీమాన్‌తో పాటు శ్రీకాకులం యువకుడు మరొక కెప్టెన్ గల్లంతయ్యారు. ఈ సంఘటన జిల్లా కేంద్రానికి సమాచారం అందించారు. మృతుని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమాచారం అందించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి సమాచారం తెలుసుకున్నారు. సాయంత్రం 5 గంటల వరకు ఆచూకీ లభించకపోవడంతో స్వగ్రామానికి వెళ్లారు. బయ్యక్కపేటలో విలేకర్లతో మాట్లాడుతూ .. తన కుమారుడు ఉద్యోగానికి ధరఖాస్తు చేయగా ఇరాన్‌లోని జైపూర్ సమీపంలో గల రుద్రాక్షపురం కంపెనీలో ఉద్యోగం దొరకడంతో జాయిన్ అయ్యాడు. కంపెనీ ఆదేశాల మేరకు కంపెనీలో పనిచేస్తున్న గుర్రం శ్రీమాన్‌తో పాటు శ్రీకాకుళం యువకుడు, మరొక కెప్టెన్ కువైట్‌కు బయలుదేరారు. షిప్ ఎక్కి సముద్రంలో ప్రయాణిస్తున్న క్రమంలో మధ్యదూరం వెళ్ళాక షిప్ మునిగిపోయింది. తలకిందులు కావడంతో విపరీతంగా వచ్చిన అలల దాటికి షిప్ యధాక్రమంలో తిరిగి పడింది. దీంతో షిప్‌లో ప్రయాణిస్తున్న అందరిలో ప్రయాణికులు




అందరూ సురక్షితంగా ఉండగా ముగ్గురు మాత్రమే నీళ్ళల్లో మునిగిపోయారు. గంట సమయం తరువాత షిప్ నడుపుతున్న డ్రైవర్ గమనించి ముగ్గురు తప్పిపోయిన విషయాన్ని తెలుసుకున్నాడు. పోలీసులకు సమాచారం అందించగా రెండు గంటల్లో రిస్క్ టీం అక్కడికి చేరుకుంది. నీళ్ళల్లో దిగి గాలించడంతో శ్రీకాకుళం యువకుడి మృతదేహం లభించింది. కెప్టెన్‌తో పాటు తన కుమారుడి ఆచూకీ లభించలేదని తెలిపారు.

**శోకసంద్రంలో బయ్యక్కపేట**

బయ్యక్కపేట గ్రామస్తుడు సర్పంచ్ గుర్రం రమ, సమ్మిరెడ్డిల కుమారుడు ఆచూకీ లభించక పోవడంతో గ్రామస్తులందరూ సర్పంచ్ ఇంటికి చేరుకున్నారు. అప్పటికే భార్య, భర్తలు, సోదరి ఇంట్లో ఏడుస్తున్నారు. పొరుగు దేశాల్లో ఉద్యోగం చేసేందుకు వెళ్ళిన తన కుమారుడు షిప్ బోల్తా పడి ఆచూకీ లభించలేదని గ్రామస్తులకు తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు ఉద్యోగం కోసం వెళ్లి కడుపుకోత మిగిల్చాడని రోధించసాగారు.

# తమిళిసై పోటీకి అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్!

### దక్షిణ చెన్నై లేదా తిరునల్వేలి నుంచి బరిలోకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 26:** రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షాలతో మంగళవారం ఉదయం భేటీ అయినట్లు సమాచారం. ఈ మేరకు వారు కూడా ఆమెకు అనుమతి ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మంగళవారం సాయంత్రం ఆమె ఢిల్లీ నుంచి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు. గవర్నర్ తమిళిసై రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచే వచ్చారు. ఆమె చిన్నాన్న తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పని చేశారు. ఆమె మాత్రం కాంగ్రెస్‌ను కాదని బిజేపి పార్టీలో చేరారు. 2007 నుంచి బిజేపిలో పలు బాధ్యతలు నిర్వహించారు. 2009 లో చెన్నై నార్త్ నుంచి ,2019 లో తుత్తుకుడి నుంచి ఎంపిగా పోటి చేసి ఓడిపోయారు. మరో మూడు సార్లు 2006 లో రాధాపురం, 2011 లో వేలచెర్రి, 2016 లో విరుగంపాక్కం నుంచి ఎమ్మెల్యేగా పోటి చేసి ఓటమిపాలయ్యారు. 2019 సెప్టెంబర్‌లో తమిళిసైని కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం తెలంగాణ గవర్నర్‌గా నియమించింది. 2021 నుండి పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మద్రాస్ మెడికల్ కళాశాల నుంచి ఎంబిబిఎస్ పట్టా పొందారు. రాజకీయాల్లోకి రాకముందు చెన్నైలోని రామచంద్ర మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. గవర్నర్ బాధ్యతల కంటె ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి రాణించాలన్నదే ఆమె లక్ష్యంగా ప్రచారంలో ఉంది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో చిన్నప్పటి నుంచే రాజకీయాలంటే ఆసక్తి ఎక్కువ. తమిళిసై చిన్నాన్న హారిక్రిష్ణ నాడార్ వసంతకుమార్ కాంగ్రెస్ వాది. తమిళనాడు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఎంపిగా పనిచేశారు. కుటుంబం అంతా కాంగ్రెస్‌లో ఉన్నప్పటికీ , తమిళిసై బిజేపిలో చేరటం విశేషం. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా అనుమతినిస్తే దక్షిణ చెన్నై లేదా తిరునల్వేలి నుంచి పోటి చేయాలని ఆసక్తి చూపుతున్నట్టు సమాచారం.

# కదలికలేని రెవెన్యూ కార్యకలాపాలు

### పెండింగ్‌లో భూములకు సంబంధించిన సమస్యలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పదిహేను రోజులు దాటినప్పటికీ రెవెన్యూ కార్యకలాపాల్లో కదలిక కనిపించడం లేదు. గత అక్టోబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో రెవెన్యూ సంబంధింత కార్యకలాపాలన్నీ దాదాపుగా నిలిచిపోయాయి. ముఖ్యంగా ఎన్నికల విధుల నిర్వహణలో రెవెన్యూ అధికారులు కీలక పాత్ర పోషించారు. ఆ తరువాత ఎన్నికల ప్రక్రియ ముగిసి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయినప్పటికీ ఇంకా రెవెన్యూ కార్యాలయాల్లో ఏ పనులూ ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నేపథ్యంలో ఆ ప్రభుత్వ విధానాలు ఎలా ఉంటాయోననే ఉద్దేశ్యంతో కలెక్టర్లు తమ దగ్గరికి వచ్చిన ఫైళ్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పక్కన పెట్టేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత ధరణి పోర్టల్‌పై సమీక్షా సమావేశం నిర్వహించి 10 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్‌ను ఆదేశించారు. కానీ, రెవెన్యూ ఫైళ్ల అంశం ఈ సమీక్షలో చర్చకు రాలేదు.

# పారిశ్రామికవేత్తలకు పూర్తి సహాయ, సహకారాలను అందిస్తాం

### తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని మరింత వేగవంతంచేస్తాం

### సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డితో ఫాక్స్‌కాన్ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలకు పూర్తి సహాయ, సహకారాలను అందిస్తామని, పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు సులభంగా అందించడంతో పాటు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫాక్స్‌కాన్‌కు చెందిన హన్‌హాయ్ ప్రసిడెంట్ ఇండస్ట్రీస్ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సిఎంను కలిసారు. ఈ సమాశంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సిఎస్ శాంతికుమారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలను కాపాడే బాధ్యత కొత్తగా ఏర్పడిన తమ ప్రభుత్వంపై ఉందన్నారు. అన్ని వర్గాలకు స్నేహ పూర్వకంగా ఉండే విధానాన్ని అవలం బిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రా మికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని మరింత వేగవంతంచ ఏస్తామన్నారు. కొంగరకలాన్ ఉత్పాదక కేంద్రం నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఫాక్స్కాన్ సంస్థ చేపట్టబోయే భవిష్యత్తు ప్రాజెక్టులకు కూడా అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

# పరిశ్రమల స్థాపనలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతాం

### ఫాక్స్‌కాన్ ప్రతినిధి బృందంతో ప్రభుత్వం చర్చలు: ఐటి మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని పరి శ్రమల స్థాపనలో అగ్రగామిగా నిలిచేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషిచేస్తుందని రానున్న రోజుల్లో ప్రపంచ పారిశ్రామి వేత్తలను ఆకట్టుకునే విధంగా ఐటీ, పరి శ్రమలకు సంబంధించిన పాలసీని రూపొందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం అంబేడ్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలసి ఫాక్స్కాన్ కు చెందిన హాన్‌హాయ్ ప్రెసిషన్ ఇండ్రస్ట్రీస్ ప్రతినిధి వీలీ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో భేటి అయి పలు వ్యాపార వాణిజ్య అంశాలపైన చర్చించారు. ఈ సందర్భంగా ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దేశంలోనే ఐటీ,పరిశ్రమలను తెలంగాణలో నెలకొల్పేవిధంగా అందరిని ఆకట్టుకునే విధంగా పాలసీని రూపొందించనున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల అనుమతులు వాటికి వసతి సౌకర్యముల కల్పనలో పారిశ్రామిక వేత్తలకు పూర్తి సహాయ సహాకారాలు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచే విధంగా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదరి ్శ శాంతి కుమారి తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనూ డబుల్ డిజిట్‌తో మెజారిటీ స్థానాలు బిజెపి కైవసం

### పార్టీకి వందశాతం ఓటింగ్ పెరిగింది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణాలోనూ డబుల్ డిజిట్‌తో మెజారిటీ స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 28వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో బిజెపి విస్తృత స్థాయి సమావేశం హైదరాబాద్‌లో జరగనుందన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో తాము అనుకున్న మేరకు ఫలితాలు రానప్పటికీ బిజెపి ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. దాదాపు వంద శాతం ఓటింగ్ పెరిగిందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సంసిద్ధం అయ్యేలా డిసెంబరు 28న పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్‌చుగ్, సునిల్‌బన్సాల్, బండి సంజయ్, డా.లక్ష్మణ్‌తో పాటు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జులు పాల్గొంటారని తెలిపారు. కొంగరకలాన్‌లోని శ్లోకా ఫంక్షన్హాల్‌లో ఈ విస్తృత స్థాయి సమావేశం ఉంటుందన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రానున్న 90రోజులలకు గానూ ఎలక్షన్ యాక్షన్ ప్లాన్ రూపకల్పన చేసి ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల్లో ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం పట్ల సానుకూలంగా చర్చ జరుగుతుందన్నారు.దేశ వ్యాప్తంగా మంగళవారం వీర బాల్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. పదవ సిక్కు గురువు శ్రీగురు గోవింద్ సిక్కు కుమారులైన బాబా జోరావర్‌సింగ్, బాబా ఫతేసింగ్ ధర్మరక్షణ కోసం మొఘలులతో పోరాటం చేసి బలి అయ్యారన్నారు. సిక్కుల నుంచి ఇస్లాంలోకి మతం మారాలని ఒత్తిడి చేసి బెదిరింపులకు పాల్పడినా చిన్నారులు తలొగ్గలేదన్నారు. అయితే వీరిని ఔరంగజేబు సైన్యం నిర్ధాక్షిణ్యంగా హింసించి సీజవ సమాధి చేసిందన్నారు.

# దత్తాత్రేయ ఆలయాన్ని దత్తత తీసుకుంటా

### భక్తులకు అవసరమైన బోట్లు ఏర్పాటు చేయిస్తా

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని వరదవెల్లిలోని దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దత్తత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ జాతీయ



ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. వరదవెల్లి ప్రాంతాన్ని ప్రసిద్ధి చెందిన అధ్యాత్మిక, పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. భక్తులకు అవసరమైన పడవలను కూడా అందించేందుకు సిద్ధమని తెలిపారు. త్రిమూర్తుల స్వరూపమైన దత్తాత్రేయ స్వామి జయంతిని పురస్కరించుకుని బండి సంజయ్ కుమార్ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహార్ రెడ్డి, స్థానిక నేతలతో వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పురాతన దేవాలయమైన దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకున్నా, స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉంది.

దత్తాత్రేయ జయంతి సందర్భంగా మూడు రోజులు ఉత్సవాలు నిర్వహిస్తారు. స్వామివారిని దర్శించుకోవడం దారి లేకపోవడం, సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దేవాలయ కమిటీ విజ్ఞప్తి మేరకు దత్తాత్రేయ ఆలయాన్ని దత్తత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్న, అట్లాగే ఈ ప్రాంతాన్ని ప్రసిద్ధి చెందిన ధార్మిక క్షేత్రం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, అట్లాగే భక్తులు వెళ్లడానికి బోట్లు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, అవకాశమిస్తే ఈ దేవాలయాన్ని దత్తత తీసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని చెప్పారు.

# సిఎం దృష్టికి సినీసమస్యలు

### ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** తెలుగు సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ కానున్నట్లు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు తెలిపారు. సినీ పరిశ్రమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇటీవలే సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిని కలిశామని చెప్పారు. కాగా సంక్రాంతి సినిమాల వివాదంపై స్పందిస్తూ ఫిల్మ్ ఛాంబర్‌లో వివాదాస్పదమైన ఐదు చిత్రాల నిర్మాతలతో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. గుంటూరు కారం నిర్మాతలు మినహా మిగిలిన నలుగురు నిర్మాతల్లో ఎవరో ఒకరు వెనక్కి తగ్గితే అందరికీ లాభదాయకంగా ఉంటుందని స్పష్టం చేశారు. సంక్రాంతి రేసు నుండ తప్పుకునే చిత్ర నిర్మా తకు ఎలాంటి పోటీ లేకుండా సోలో తేదీ ఇవ్వడానికి ప్రయత్నిస్తామని వివరించారు.

# సమాచారశాఖలో అక్రమ పదోన్నతిని ఆపండి

### టెక్నికల్ విభాగానికి చెందిన ఓ అధికారికి అక్రమంగా పదోన్నతి కల్పిస్తారా?

### మండిపడుతున్న సమాచార శాఖ అధికారులు.. సిఎస్‌కు వినతిపత్రం

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** సమాచారశాఖలో నిబంధనలకు విరుద్దంగా పొందిన ఆంధ్రా అధికారికి పదోన్నతిని సమీక్షించి రివర్షన్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సమాచారశాఖ ఉద్యోగులు కోరుతున్నారు. ఈమేరకు సిఎస్‌కు వినతి పత్రం అందించారు. సమాచారశాఖలో టెక్నికల్ విభాగంలో మామూలరు స్థాయిలో చేరి స్వరాష్ట్రంలో చేరకుండా, పలువురు అధికారుల అండదండలతో తెలంగాణలో ఆధిపత్యం కోసం వెంపర్లాడుతున్నాని అధికారులు మండిపడుతున్నారు. జర్నలిజంలో ఏ మాత్రం అనుభవం, అర్హతలు లేని అధికారి సమాచారశాఖలో డైరక్టర్ పోస్టు కోసం ప్రయత్నాలు చేసున్నారని ఇదేక్కడి న్యాయం అంటున్నారు. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా, కమలనాథన్ కమిటీని మిస్‌గైడ్ చేసి ఏపికి బదిలీ కాకుండా తెలంగాణలో కొనసాగుతున్నారన్నారు. తెలంగాణాకు చెందిన అధికారి డైరక్టర్‌గా పనిచేస్తుండగా, మరోవైపు పోస్టు ఖాళీగా ఉందని కోర్టులో కేసు వేసి కోర్టును తప్పుదోవపట్టించారన్నారు. సమాచార శాఖలో ఏపిఆర్ఓ నుంచి డైరక్టర్ నుంచి డైరక్టర్ వరకు పనిచేసే అధికారికి డిగ్రీ, పబ్లిక్ రిలేషన్స్, జర్నలిజంలో డిగ్రి, డిప్లమా అర్హత ఉండాలన్నారు. కానీ సదరు అధికారి ఎలాంటి అర్హతలు లేవన్నారు. గతంలో కమిషనర్ కార్యాలయం పనిచేసే ఏ సీనియర్ అధికారుల సిఫారసు మేరకు గత ఏప్రిల్‌లో ప్రతిపాదనలు పంపిస్తే అర్హత లేని సదరు అధికారికి ఇవ్వాలనే సంకల్పంతో సర్వీస్ రూల్స్ సవరించలేదన్నారు. దేశంలో చాలా రాష్ట్రాలలో సమాచాశాఖ సంబంధాలశాఖలో ఒక ఇంజనీర్ ఇంజనీరింగ్ విభాగం లేదని, కొన్ని రాష్ట్రాలలో ఉన్నప్పటికీ ఇంతవరకు ఏ రాష్ట్రంలో ఇంజనీరింగ్ అధికారులకు డైరక్టర్, అదనపు డైరక్టర్ పదోన్నతులు ఇవ్వలేదన్నారు నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో ఆనాటి యుపిఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి తెలంగాణ ఇచ్చారన్నారు.



లేటెస్ట్ ఫొటో షూట్: శ్రీలీల

రవికాంత్ పేరపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్ గమ్.. మానస చౌదరి హీరోయిన్.. ఇప్పటికే ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈసినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ మానస చౌదరి మీడియాతో మాట్లాడారు...

# నా పాత్ర అందరికీ నచ్చేలా ఉంటుంది

**బబుల్‌గమ్‌తో జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది.? మీ నేపథ్యం గురించి చెప్పండి?**

నేనుచిత్తూరు జిల్లా పుత్తూరులోపుట్టాను... చెన్నైలో పెరిగాను.. నాన్న బిజినెస్ చేస్తారు. నాకుఎలాంటి సినిమా నేపథ్యం లేదు.. పరిశ్రమలోకి వెళ్తానని చెప్పినపుడు ఫ్యామిలీ చాలా సపోర్ట్ చేసింది.. చదువు పూర్తయ్యాక తర్వాత మోడలింగ్ స్టార్ట్ చేశాను.. ఒక స్నేహితుడి ద్వారా దర్శకుడు రవికాంత్ గారికి నా ప్రొఫైల్ సెండ్ చేశాను.. ఆయనకు నచ్చి టీం నుంచి నాకు కాల్ వచ్చింది.. తర్వాత ఫొటో షూట్ చేశాం... అలా జర్నీ స్టార్ట్ అయ్యింది.

**ఇది మీ మొదటి సినిమా కదా.. ఈ అనుభవం గురించి చెప్పండి?**

రవికాంత్ అండ్ టీం చాలా సరదాగా ఉంటారు.. బబుల్‌గమ్ కథ లవ్, రెస్పెక్ట్ గురించి ఉంటుందఇ.. సినిమా యూనిట్ కూడ నాపై ఎంతో ఆప్యాయత, గౌరవాన్ని చూపించింది.. సెట్‌లో చాలా కంఫర్టబుల్‌గా చూసుకున్నారు.. మోడలింగ్ వలన నాకు కెమెరా ఫియర్ లేదు.. సినిమా విషయానికొస్తే దర్శకుడి విజక్ న్యాయం చేస్తున్నానా లేదా అనే దానిపైనే దృష్టిపెట్టాను..



**బబుల్‌గమ్ కథ విన్నపుడు ఎలా అన్పించింది?**

రవికాంత్ ఈ కథ చెప్పినుడు చాలా నచ్చింది.. 22 ఏళ్ల ఏజ్ గ్రూప్ వాళ్లు ఎలా ఉంటారో అలానే అన్పించింది. చాలా రియలిస్టిక్‌గా ఉండే కథ. అందులో ఉండే సన్నివేశాలను బోల్‌నడ అనటం కంటేచాలా బ్యూటిఫుల్‌గా ప్రజెంట్ చేశారని చెప్పాలి.

**ఇందులో హీరో సుమగారి అబ్బాయి అనగానే మీ ఫీలింగ్ ఏంటి?**

భవిష్యత్ చాలా బావుంటుందని అన్పించింది.. మరో ఆలోచన లేకుండా సినిమా చేశాను.

**మీరు మోడల్ కదా.. ఈ పాత్ర కోసం మీరు ఇచ్చిన ఇన్‌పుట్ ఏంటి?**

ఇందులో జాన్వీ పాత్రలో కన్పిస్తా.. తను ఫ్యాషన్ డిజైనర్.. దర్శకుడు ఈపాత్రకు సహజంగా కన్పించే నటులనే ఎంపిక చేసుకున్నారు.. ఇందులో రియల్ లైఫ్‌కి దగ్గరగా ఉన్న పాత్రలనే తీసుకున్నారు.. ఫొటోషూట్ జరిగినపుడు నా లైఫ్‌కి సంబం ధించి కొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాత్ర సహజంగా దగ్గరగా తీర్చిదిద్దటానికి వాటిని ఊడా మౌల్‌నడ చేశారని అన్పించింది.. గతంలో ఏమోజీ అనే వెబ్‌సిరీస్ చేశాను. అయితే అప్పటికీ నటన నాకు కొత్త. బబుల్‌గమ్ విషయానికొస్తే చాలా మెరుగయ్యాను.. పాత్రస్వరూపాన్ని అర్థం చేసుకుని చేశాను. జాన్వీపాత్ర ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది.. అలాగే రోషన్ నుంచి కూడ చాలా నేర్చుకున్నాను.

# సినీపాత్రికేయంలో ఆరు దశాబ్దాలుగా వాశిరాజు

అరవై సంవత్సరాల విజయవంతమైన , నిర్వివాదమైన పాత్రికేయ జీవనం పూర్తిచేసుకున్న సీనియర్ జర్నలిస్టు వాశి రాజు ప్రకాశం.. ఈ సుదీర్ఘ కాలంలో ఎన్నో విజయాలు, గౌరవాలు అందుకున్నారు. జర్నలిజమే తన జీవిత పరమావధిగా, అంకితం అయిన వాశిరాజు పాత్రికేయ జీవనంతోపాటు చలన చిత్ర నిరానమతగా తనదైన ముద్ర వేసుకున్న సవ్యసాచి.. తెలుగు పాత్రికేయుడిగా రెండుసార్లు భారత రాష్ట్రపతి పురస్కారం అందుకోవటం ఆయన చేసిన కృషి, పరిమళించిన రచనా ప్రతిభకు చక్కటి నిదర్శనం.. 2001, 2005 సంవత్సరాల ఈ జాతీయ పురస్కారాలను న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో అప్పటి రాష్ట్రపతుల చేతులమీదుగా అందుకున్నారు. జర్నలిస్టుగా హైదరాబాద్‌కు చెందిన 'గోలకొండ పత్రిక'లో విలేకరిగా, సహాయ సంపాదకునిగా పనిచేసిన వాశిరాజు తనకు 18 ఏటనే తొలి అవకాశం ఇచ్చిన నూకల సర్వోత్తమరెడ్డి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞత తెలియజేశారు.. ఆ తర్వాత దశలో చెన్నై పయనించి అక్కడే కొంత కాలం ఆంధ్రపత్రిక వారపత్రికలో ఉప సంపాదకునిగా, తదనంతరం ఇంగ్లీషు పత్రికలు ఫిల్మ్‌ఫేర్, స్టార్ అండ్ స్టైల్ , కన్నడ, తమిళ, మలయాళ పత్రికల చెన్నై సినిమా విలేకరిగా పనిచేస్తూ, అదే కాలంలో చలనచిత్ర నిర్మాతగా బంగారు నంది, మరెన్నో



నందులు అందుకున్న ప్రసిద్ధ తెలుగు చిత్రం 'కాలం మారిందఇ' అగ్రశ్రేణి దర్శకుడు కె.విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మించారు. అదే ప్రయాణం లో చలనచిత్ర రంగానికి సన్నిహితులవుతూ, మరోవైపు 'వార్త' ఆదివారం సంచికలో 25 సంవత్సరాల కాలం నిర్విరామంగా 'చిత్రభారతి' శీర్షికలో పాఠకుల అభిమానం సంపాదించుకున్నారు. ఢిల్లీ చలనచిత్ర పురస్కారాలతో పాటు మూడు సార్లు జ్యూరీ సభ్యులుగా సినీ పరిశ్రమకు ఆత్మీయులయ్యారు..

**దళిత వైభవం ఆయన కలల పంట:**

దళిత పరిమళం.. ప్రధాన లక్ష్యంగా 1972లో కాలం మారింది.. అనే సినిమా నిర్మించిన వాశిరాజు ఏభై సంవత్సరాల తర్వాత అదే దళిత మానవతా ప్రగతి లక్షనయంగా ఇటీవలే మానవతా పరిమళం నిర్మించారు.. ఒకటే కులం, ఒకటే మతం ఆదర్శంతో తయారైన ఈ విద్యా విషయ చిత్రం నేటికీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అందరి అభిమానం అందుకుంది. మరో జాతీయ సమైక్యతా చిత్రం నిర్మించి, ఆస్కార్ అవార్డు అందుకోవాలని ఆయన నిర్విరామ కృషిచేస్తున్నారు. కథ, దర్శకత్వం శ్రీమతి గెడ్డం పద్మ స్థానికంగా ప్రముఖ న్యాయవాది.. కావటంతో తెలుగు సినిమాకు తొలి మహిళా దర్శకురాలిగా పరిశ్రమ విరబూసింది.. మరోవైపు జర్నలిస్టుగా కృషి, రచనలు సాగుతున్నాయి.

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌టైటిల్ పాత్రలోనటించిన భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ సలార్ 1 సీజ్ ఫైరన.. హోంబలే ఫిల్మ్ బ్యానర్‌లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈసినిమాను రూపొందించారు. మోస్ట్ అవెయిటెడ్ మూవీగా అనౌన్స్‌మెంట్ రోజు నుంచి ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా డిసెంబర్ 27న విడుదల కానుంది.. సలార్ సీజ్‌ఫైర్ చిత్రంలో రాధా రమ పాత్ర చేసిన శ్రియారెడ్డి సినిమా గురించి విషయాలను వెల్లడించారు.

# సలార్ సీజ్ ఫైర్..ను మించి సలార్ పార్ట్ 2 ఉంటుంది

ప్రశాంత్‌నీల్ సింపుల్‌గా సలార్ గురించి చెప్పినపుడు ముందు వద్దన్నానుజ కానీ ఆ సమయంలో నేను సినిమాలు చేయకూడదని అనుకున్నాను.. అయితే నీల్ మాత్రం తన పట్టు వదల్లేదు.. నన్ను నటించాలని అన్నారు.. ఓసారి స్క్రిప్టు విని నిర్ణయం తీసుకోమని అన్నారు. హీరో ఎవరైనా పర్లేదు. నా క్యారెక్టర్‌కు ప్రాధాన్యత ఉండాలని చెప్పాను.. .లేదు నీ రోల్ చాలా బావుందని నన్ను నమ్ము అన్నారు. నిజానికి ఒరిజినల్ స్క్రిప్టు నా క్యారెక్టర్ లేదు.. అయితే ప్రశాంత్ సలార్ మీద వర్క్‌చేసున్ననపుడు లేడీ విలన్ ఉంటే బావుంటుందని భావించారు. నీల్ గారికి నాపాత్రను ఏదో విలనీగా, అరుస్తున్నట్టు చూపించాలనే ఉద్దేశ్యం లేదు.. విలనిజం టచ్ ఉంటూనే అందంగా కన్పించేలా నా పాత్రను డిజైన్ చేసుకున్నారు.. ముందు నుంచి అదే విషయానిన ఆయన చెబుతూవచ్చారు. రాధా రమ పాత్రను డిజైన్ చేస్తున్నపుడు లుక్ పరంగా చాలా డిస్కషన్స్ చేసుకున్నాం.. వెండితో నా ఆభరణాలు చేయించారు.. టాటూ కూడ ఉండాలని అనుకున్నాం. కానీ మళ్లీ లుక్ పూర్తి విలనీగా అన్పిస్తుంది.. అలా ఉండకూడదు కదా.. అని టాటూ కూడ వద్దనుకున్నాం.. సినిమా ఆసాం తం నేను, నీల్ ఎపుడూ గట్టిగా డిస్కస్ చేసుకుంటూ ఉండేవాళ్లం పొగరు సినిమా చూసిన తర్వాత ప్రశాంత్ నీల్ నన్ను రాధా రమ పాత్రకు ఎంపిక చేసుకున్నారు.. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్.. చాలా కూల్‌గా ఉంటారు.. తన పని తాను చేసుకుంటూ పోతారు.. పృథ్వీరాజ్ సుకుమార్ విషయానికొస్తే.. తను కూడా ఎక్కువగా మాట్లాడరు.. తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోతుంటారు.. గేమ్ ఆఫ్ థ్రోన్స్, కేజీఎఫ్, బాహుబలి సినిమాలను గమనిస్తే వాటి మొదటి భాగాలు ఎవరికీ అర్థంకావు.. సలార్ కూడ అంతే.. సలార్ సీజ్ ఫైర్ మేం అసలు కథేంటి అనే విషయాన్ని ఎస్టాబ్లిష్ చేయటానికి ప్రయత్నించాం.. ఇక సెకండ్ పార్ట్ చూస్తే నెక్ట్స్ లెవల్‌లో ఉంటుంది... దాని కోసం వెయిట్ చేయాల్సిందే.. రాధా రమ పాత్రను చూసిన తర్వాత ఇండ్రస్టీ నుంచి చాలా మంది ఫోన్‌చేశారు. అభినందించారు. సాలార్ సీజ్ ఫైర్‌లో నా పాత్ర పెద్దగా కన్పించదు. సెకండాఫ్ పార్ట్‌లోఎక్కువగా కన్పిస్తాను. సలార్ సీజ్‌ఫైర్‌ను మించేలా సెకండ్ పార్ట్ ఉంటుంది.. పవన్‌కళ్యాణ్ ఓజీ సినిమా విషయానికొస్తే.. అద్భుతమైన స్క్రిప్ట్ అనే చెబుతాను.. ఎమోషనల్ రోలర్ కోస్టర్ మూవీ.. యాక్షన్ ఎలిమెంట్స్‌తోపాటు బలమైన ఎమోషన్స్ ఉంటాయి.. ప్రకాష్‌రాజ్, అర్జున్ దాస్, ఇమ్రాన్ హాష్మి వంటి గొప్ప నటీనటులు అలరించ బోతున్నారు.. ఓజీ చిత్రంలో నేను నెగటివ్ రోల్ చేయటం లేదు... సినిమాలో నాకు, కళ్యాణ్‌గారికి ఉన్న రిలేషన్‌పాత్ర గురించి చెప్పను..ఇపుడు ఎక్కువ వివరాలు చెప్పలేను.. సలార్, ఓజీల్లో చాలా డిఫరెంట్ పాత్రల్లో కన్పించబోతున్నా.. ఓజీ తర్వాత రిటైర్ అయిపోతానేమో (నవ్వుతూ). నారోల్ అంత గొప్పగా ఉంటుంది.



# కమర్షియల్ అంశాలున్న 'డెవిల్': నందమూరి కళ్యాణ్‌రామ్

డిఫరెండ్ పాత్రలను,.చిత్రాలను ఎంపిక చేసుకుంటూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్.. తాజా చిత్రం డెవిల్ ... అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈసినిమాను రూపొందిస్తున్నారు. డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈ సందర్భంగా హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

2021లో శ్రీకాంత్ విస్తా నచ్చి నాకు డెవిల్ కథను నెరేట్ చేశారు... అపుడు 1940 బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథలో హీరో క్యారెక్టర్ డిఫరెంట్‌గా అన్పించిది.. ఈ తరహా సినిమా డెవిల్.. కథ వినగానే నన్ను దృష్టిలోపెట్టుకునే ఈ కథనుచేశారా? అని అడిగాను.. అపుడాయన నేను దీన్ని కథగానే చేశాను... అభిషేక్ మీకు నెరేట్ చేయటమంటే కమర్షియల్ హీరో కదా.. ఆయన ఒప్పుకుంటారి అని అనున్నానని అన్నారు.అపుడు నేను శ్రీకాంత్‌కు రెండు విషయాలు చెప్పాను.. హీరో క్యారెక్టర్ బ్యాక్‌డ్రాప్ అలాగే ఉండనిచ్చి కమర్షియల్ పంథాలో స్క్రిప్టు మార్పులుచేస్తే సినిమా చేద్దామని చెప్పా... అప్పటికే బింబిసార సినిమా సగం పూర్తయింది.. ఆ తర్వాత దీనికి ఏడాది సమయం పట్టింది.. మేకింగ్ కోసం ఏడాది సమయం తీసుకోవటం జరిగింది. ప్రేక్షకులకు కొత్త సినిమాలను అందిం చాలని నేను ఎపుడూ ప్రయత్నిసుంటాను..ఒక్కసారి కమర్షియల్ ఎలిమెంట్స్ మిస్ అవుతుంటాను.. ఉదాహరణకు ఎమిగోస్ సినిమా విషయానికొస్తే.. అందులోడాపల్ గ్యాంగర్ అనే కొత్త కాన్సెప్ట్ ఉంటుంది.. దాన్ని చెప్పేక్రమంలో ఎక్కడో ఇంకొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలనే ఆలోచన నాకు ఆరోజు రాలేదు.. డైరెక్టర్‌తో కూర్చొన మాట్లాడే ఆ పని చేసుండాల్సింది. ఆ తప్పు నాదే. అందువల్ల మిస్ అయ్యిందని అనుకుంటున్నాను.. ఈ సినిమా విషయంలో కమర్షియల్ అంశాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను.. ఇన్వెస్టిగేషన్ మూవీలో కమర్షియల్ ఎలిమెంట్స్ మిక్స్ అయ్యి ఉండటం నాకు కొత్తగా అన్పించింది. ఇది పాక్క ఫిక్షనల్ మూవీ.. మేంచేసిన సినిమాలు గొప్పగా ఉండాలని అనుకుంటాం... అందుకనే అవుట్‌పుట్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటాం.. నేను, తారక్ దేవర విషయంలో క్లియర్‌గా ఉన్నాం.. ఇద్దరికీ మాకొక క్లారిటీ వచ్చి క్లియర్‌గా లేకపోతే ఓ న్యూస్ గురించి స్పందించకూడదని నిర్ణయించుకున్నాం. నటుడిగా 20 ఏళ్ల జర్నీ పూర్తయింది.. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నా.తండ్రిగా, భర్తగా, సినిమాల పరంగా చాలా విషాలు నేర్చుకున్నాను.





# అక్కినేని నాగచైతన్య 'తండేల్' ముచ్చట్లు

అక్కినేని నాగచైతన్య, చందూమొండేటి , గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్నచిత్రం తండేల్.. రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం ఉడిపిలోప్రారంభమైంది... అల్లు అరవింద్ సమర్పణలో నిర్మాత బన్నీ వాసు నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుగుతున్న ఈ మూవీ షెడ్యూల్‌లో టీం కొన్ని సన్నివేశాలు, యాక్షన్ పార్ట్‌నుషూట్ చేస్తోంది.. ప్రస్తుతం సముద్రం మధ్యలో అడ్రినలిన్



పంపింగ్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు.టీం షేర్ చేసినఫొటోలోనాగచైతన్య,సముద్రం వైపు నడుస్తూ ఆనందంగా కన్పిస్తునానననరు. మేకర్స్ త్వరలోన కొన్ని ఎక్సయిటింగ్ ఆప్‌డేట్స్‌తో రానుంది.. కంప్లీట్ మేకోవర్ అయిన నాగచైతన్య ఈసినిమాలో మునుప్నెడూ లేని గెటప్‌లో కన్పించను న్నారు.. షూట్ ప్రారంభించటానికి ముందు ఇంటెన్స్ ట్రైనింగ్ హోంవర్క్‌చేశారు యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతునన ఈచిత్రంలో నాగచైతన్య సరసన సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. తండేల్ చిత్రం పూర్తి భిన్నమైన నేపథ్యలోసాగే ప్రేమకథగా రాబోతోంది.

# కొత్త రవితేజను చూస్తారు: రవితేజ



మాస్ మహారాజు రవితేజ చిత్రం ధమాకా విడుదలై ఏడాది పూర్తిచేసుకుంది.. మరోవైపు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలోన రవితేజ తాజా చిత్రం ఈగల్... ఈచిత్రం సంక్రాంతి కానుకగా రానుంది.. జనవరి 13న విడుదల కానుందని తెలిపారు. ఈనేపథ్యంలో ఈగల్ అండ్ ధమాకా సెలబ్రేషన్స్ నునిర్వహించారు.. రవితేజమాట్లాడుతూ, నిర్మాత విశ్వప్రసాద్ గారికి అభినందలు అని తెలిపారు. ధమాకా నిన్నో, మొన్నో విడుదల అయినట్లు ఉందన్నారు. ఈగల్ సినిమా విషయానికొస్తే.. కార్తీక్‌ని కెమెరామెన్‌గా చూశామన్నారు.. ఇపుడు దర్శకుడిగా చూడబోతున్నామని తెలిపారు. ఈసినిమాతో కార్తీక్‌ను చాలా బ్రైట్ ఫ్యూచర్ ఉంటుందని నా బలమైన నమ్మకం అన్నారు. ఇందులో ప్రేక్షకులకు ఒక కొత్త రవితేజను చూపించబోతున్నారని అన్నారు.. అది నాకు చాలా తృప్తిని ఇచ్చిందన్నారు.. ఈసినిమాలో కొత్త కావ్యాథాపర్ కన్పిస్తుందన్నారు. ఆపాత్ర నాకు చాలా నచ్చిందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కావ్యా థాపర్, శ్రీలీల, హైపర్ ఆది, శ్రీనివాస్ అవసరాల తదతరులు మాట్లాడారు.



మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యే కొడుకు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి



అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్



అప్పటి కమిషనర్ యూసుప్

# మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై అట్రాసిటి కేసు

## ఆయన తనయుడు, అప్పటి కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌పై కూడా కేసులు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై అట్రాసిటి కేసు నమోద య్యింది, అయన తోపాటు అయన కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అప్పటి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమీషనర్ యూసుఫ్‌పై కూడ అట్రాసిటి కేసు నమోదయ్యింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనకు మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ సీటు ఇస్తానని చెప్పి తన మామ కప్పరి లక్ష్మయ్య వద్దకు వచ్చి రూ.3కోట్లు డిమాండ్ చేసినట్లు దీంతో మాజి ఎమ్మెల్యేకు తన మామ కప్పరి లక్ష్మయ్యకు రూ.2.5కోట్లుకు రాజి కుదిరిందని అదేవిదంగా ఐదేళ్ల వరకు ఛైర్‌పర్సన్ పదవికి ఇబ్బందులు పెట్టబోమని హామీ ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అప్పులు తెచ్చి మాజి ఎమ్మెల్యేకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. తమూ తక్కువ కులం వారని ఎప్పుడు గౌరవించేవాడు కాదని, మాజీ ఎమ్మెల్యే తన కుమారుడు, పలువురు కౌన్సి లర్లు కలిసి మానసికంగా ఇబ్బందులకు గురిచేసేవారని, అదేవిదంగా మాజి ఎమ్మెల్యే ప్రతి నెల రూ.5లక్షలు ఇవ్వాలని బెదిరించేవారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతిని ఆరు నెలలు సెలవు పెట్టుకోవాలని ఇబ్బందులకు గురిచేసారని లేదంటే సస్పెండ్ చేస్తామని అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ కూడ ఇబ్బందులకు గురిచేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌కు ప్రత్యేక చాంబర్ కేటాయించాలని మున్సిపల్ కమీషనర్ యూసుఫ్‌ను అదేశించినట్లు దీంతో కమీషనర్ వైస్ ఛైర్మెన్‌కు ప్రత్యేక చాంబర్ కేటాయించినట్లు పోలీసులకు చేసిన ఫిర్యాధులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతి పేర్కొన్నారు. దీంతో పోలీసులు మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తన తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్, అప్పటి మున్సిపాలిటీ కమీషనర్ యూసుఫ్‌లపై క్రైం నెంబర్. 574/2023 యూ/ఎస్ 3 (1) (ఆర్) (ఎస్) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ పిఓఏ ఆక్ట్, ఐపిసి 504,506ల క్రింద కేసు నమోదు చేసారు. కేసు దర్యాప్తులో ఉంది.

# బావ-బావమరిది చెమటోడ్చి సంపాదించారా?

**అప్పలను తీర్చాలంటే ప్రజలు స్వేదం చిందించాలి**

**అభివృద్ధి పేరిట చేసిన అక్రమాలపై జ్యుడీషియల్ విచారణ జరిపిస్తాం**

**మీడియాతో మాట్లాడిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** 'బిఆర్ఎస్ స్వేదపత్రం అంటూ ఏదో సాధించినట్లు విడుదల చేశారు.. ఆ బావ, బావమరిది. వాళ్లేదో కష్టపడి చెమట చిందించి సంపాదించినట్లు చెబుతున్నారు. తెలంగాణ ప్రజల చెమటతో వచ్చిన ఆదాయం అది, వాళ్లు చేసిన అప్పుల్ని తీర్చాలంటే తెలంగాణ ప్రజలు స్వేదం చిందించాలి' అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అపహాస్యం చేశారు. మంగళవారం ఢిల్లీకి వెళ్లే ముందు బేగం పేట విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. ఆర్థికశాఖను కూడా నిర్వహించే ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ ప్రభుత్వ శ్వేత పత్రానికి పోటీగా బావాబావమరుదులు చెమట కక్కి సంపాదించినట్లుగా 'బిఆర్ఎస్ స్వేద పత్రం' విడుదల చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారం సమయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ నేతలు తిన్నవన్నీ కక్కిస్తామని ప్రజలకు హామి ఇచ్చారని అది జరిగి తీరుతుందని సుస్పష్టంగా ప్రకటించారు. జ్యుడిషియల్ విచారణ కూడా త్వరలోనే మొదలు పెట్టబోతున్నామని విక్రమార్క హెచ్చరించారు. ఏడులక్షల కోట్ల అప్పులు చేసి హరీష్‌రావు, కెటిఆర్‌లు ఆస్తులు సృష్టించామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. దశాబ్దకాలంగా బిఆర్ఎస్ పాలనలో పేదలు మరింత పేదలైనారని ధనవంతులు మరింత ధనవంతులయ్యారని దుయ్యబట్టారు. హైదరా బాద్‌లో రెండులక్షల చదరుపు అడుగులలో నివసించే వ్యక్తి ఆదాయం గ్రామాల్లో 40 చదరుపు అడుగలలో నివసించే పూరిగుడిసెలోని ఆదాయం ఒకటే అని చెప్పే తలసరి ఆదాయం సగటులతో ప్రజలను ఎన్ని రోజులు నమ్మిస్తారి ప్రశ్నించారు.



మీరు సృష్టించిన ఆస్తులు కండ్లకు కనిపించాలి కదా అని ఆయన ప్రశ్నించారు. 1956నుంచి 2013 వరకు కాంగ్రెస్ హయాంలో ఒక శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల, శ్రీరాంసాగర్,కడెం, శ్రీపాదాఎల్లంపలి, దేవాదుల వంటి అనే సాగునీటి ప్రాజెక్టులు కట్టామని ఏవీ కూడ దశాబ్దకాలంగా చెక్కుచెదరకుండా గట్టిగా ఉండి సాగునీటి వసతి కల్పిస్తున్నాయని ఆయన తెలిపారు. మీరు కట్టిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పేకమేడల్లా కూలిపోతున్నాయని ఇది మీరు చేసిన అభివృద్ధి అని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ హయాంలో ఇటు కేంద్ర ప్రభుత్వం అటు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గడ్డమీద అనేక పబ్లిక్‌రంగ సంస్థలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేను ఇద్దరం కలువబోతున్నా మని విభజనహామిల అమలుచేయాలని కోరుతామని ఆయన తెలిపారు.

## పౌర సరఫరాల అంశాలపై మంత్రి ఉత్తమ్‌తో మహేశ్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కరీంనగర్ జిల్లా మంత్రిగా నియామకమైన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి డా.కొనగాల మహేశ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. మంగళవారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఆయన కలిశారు. నీటిపారుదలశాఖ, పౌరసరఫరాలశాఖ గత ప్రభుత్వవైఫల్యాలు కార ణంగా రుగ్మతకు గురయ్యాయని ఉత్తమ్‌కు మార్ నాయకత్వంలో అవి పునర్జీవనం చెందేం దుకు దోహదపడుతుందని మహేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలుచేసి చూపిస్తాం

**ప్రాజెక్టుల పేరిట రూ. లక్షల కోట్లు దోచుకున్నారు: మంత్రి కోమటిరెడ్డి**

**సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తాం: మంత్రి తుమ్మల**

**పేదవాడి గుమ్మం వద్దకే ప్రభుత్వ ఫలాలు: మంత్రి పొంగులేటి**




**ఖమ్మం, డిసెంబరు 26, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల్లో 6గ్యారంటి పథకాలను అమలు చేసి చూపిస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని అప్పులమయంగా తయారు చేసిందని రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజా పాలన అమలుపై ఖమ్మం కలెక్టరేట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశం అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందే విధంగా ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టు పేరుతో రూ. లక్షల కోట్లు దోపిడీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రజల ముంగిటకు తీసుకువెళ్లామని అందులో భాగంగానే ఈ నెల 28 నుండి జనవరి 6వరకు గ్రామాల వారీగా ప్రతి గడపకు ఈ పథకాలు అందే విధంగా ధరఖాస్తుల స్వీకరణ చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో రూ. 1.40లక్షల కోట్లను దారి మళ్ళించాలని, మేదిగడ్డ ప్రాజెక్టు చూస్తే వారు చేసిన నిర్వాహకం ప్రజలకు తెలుస్తుందన్నారు.

వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... జిల్లాల కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రం నలుమూలల ప్రధాన రహదారుల నిర్మాణ పనులు పూర్తి చేసి తీరుతామని, నాగపూర్ నుంచి అమరావతి వరకు, ఖమ్మం నుంచి రాజమండ్రి వరకు కోదాడ నుంచి కొరవి వరకు ఇలా అన్ని వైపులా జాతీయ రహదారులు పూర్తి చేసుకునే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని ఆ దిశగా అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసామని అన్నారు. రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి తీరుతామని, ఇప్పటికే 2గ్యారంటి పథకాలను అమలు చేశామని, మిగతావి 100రోజుల్లోపే అమలు చేసి చూపిస్తామని అన్నారు. పేదవాడి ప్రతి గుమ్మం వద్దకు సంక్షేమ ప్రభుత్వ పథకాలు అందజేయటం తమ బాధ్యతని పేర్కొన్నారు.

# కారు నడిపింది షకీల్ కొడుకే..

**నిర్ధారించిన పోలీసులు ఏ1గా కేసు నమోదు**

**పరారీలో ప్రధాన నిందితుడు సాహిల్**

**సిఐ దుర్గారావుపై సస్పెన్షన్ వేటు**

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** పంజాగుట్ట ర్యాష్‌డ్రైవింగ్ కేసులో కీకలమలుపు చోటు చేసుకుంది. బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు సాహిల్ అలియాస్ రహేలిని ప్రధాన నిందితులుగా చేర్చారు. ఏ1గా సాహిల్, ఏ2గా అబ్దుల్ అసిఫ్ పేర్లను చేర్చారు. అబ్దుల్ అసిఫ్ రిమాండ్ రిపోర్టులు కీలక అంశాలను పోలీసులు ప్రస్తావించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసి బారికేడ్లను ఢికొట్టింది సోహెల్అని పోలీసులు తేల్చారు. యాక్సిడెంట్ జరిగిన వెంటనే ఈకేసు నుంచి తప్పించుకునేందుకు ఇంట్లో డ్రైవర్‌ను లొంగిపోవాల్సిందిగా సాహిల్ మొదటగా ఆదేశించాడు. దీంతో సాహిల్ ఆదేశాలతో పోలీస్ స్టేషన్‌లో అబ్దుల్ అసిఫ్ లొగిపోయాడు. ఆతర్వాత అబ్దుల్ అసిఫ్‌ని అరెస్ట్ చేసిన పంజాగుట్ట పోలీసులు రిమాండ్‌కు పంపారు. అయితే ఈకేసుపై వివిధ రకాలుగా ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు దృష్టిసారించి సమగ్ర విచారణకు ఆదేశించారు. దీంతో పశ్చిమ మండల డిసిపి విజయ్ నేతృత్వంలో విచారణ చేపట్టగా ఈనెల 24న తెల్లవారు జామున సమయంలో అత్యంత వేగంగా వచ్చి న ఓకారు ట్రాఫిక్ బారికేడ్స్‌ను ఢికొట్టినట్లు గుర్తించారు. ఆకారులో సాహిల్‌తో పాటు మరో నలుగురు ఉన్నట్లు పోలీసులు విచారణలో తేలింది. ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలతో కలిసి అర్ధరాత్రి సమయంలో లాంగ్‌డ్రైవ్‌కు బయలుదేరగా.. పంజాగుట్ట వద్ద ప్రమాదం జరిగింది. ఆతర్వాత పోలీసులు అతన్ని స్టేషన్‌కు తీసుకెళ్లగా తర్వాత షకీల్ అనుచరులు వచ్చి సాహిల్‌ను తీసుకెళ్ళినట్లు సమాచారం. ఆతర్వాత పోలీసులకు దొరకుండా సాహిల్ దుబాయ్‌కి పారిపోయినట్లు తెలుస్తుంది. దీంతో సాహెల్‌పై 17సెక్షన్లకింద కేసు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు అతనికోసం గాలిస్తున్నారు. అయితే ఈకేసులో నిర్లక్ష్యం వహించినందుకు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావునుపై సస్పెన్షన్ వేటువేశారు.



## రోహిత్ రికార్డు బ్రేక్ చేసిన విరాట్ కోహ్లీ

**సెంచూరియన్, డిసెంబరు 26:** దక్షిణాఫ్రికాతో తొలిటెస్టులో టీమిండియా స్టార్ బానయటర్ విరాట్ కోహ్లీ పర్వాలేదనిపించాడు. వరుసగా మూడు వికెట్లుకోల్పోయిన సమయం నరకీజులోకి వచ్చినక ఓహ్లీ తన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. 64 బంతుల్లో ఐదుఫోర్ల సాయంతో 38 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈనరకమంలో పలు అరుదైన రికార్డులు విరాట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా కింగ్ కోహ్లీ నిలిచాడు. కోహ్లీ ఇప్పటివరకూ 57 ఇన్నింగ్స్‌లలో 2101 పరుగులుచేసాడు. అంతకుముందు ఈరికార్డు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ పేరిట ఉండేది. రోహిత్ 42 ఇన్నింగ్స్‌లో 2097 పరుగులుచేసాడు. ఇక రోహిత్ తర్వాతస్థానంలో వెటరన్ క్రికెటర్ ఛతేశ్వర్‌పుజారా 1769 పరుగులతో ఉన్నాడు. దక్షిణాఫ్రికా టెస్టుల్లో అత్యధిక పరుగులుసాధించిన మూడో భారతీయ ఆటగాడిగా కోహ్లీ రికార్డులకెక్కాడు. 17 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద విరాట్ ఈ రికార్డు సాధించాడు.

# తొలిటెస్ట్‌కు వర్షం అంతరాయం

## 8 వికెట్ల నష్టానికి 208 పరుగుల చేసిన టీమిండియా

**సెంచూరియన్, డిసెంబరు 26:** భారత్ దక్షిణాఫ్రికా జట్లమధ్య జరుగుతున్న తొలి టెస్ట్‌కు వర్షం అంతరాయం కలిగిస్తోంది. సెంచూరియన్ వేదికగా మంగళవారం జరిగిన ఈమానయచ్‌లో టాస్ ఓడిన టీమిండియా ముందు బానయటింగ్‌చేసింది. వర్షం కారణంగా మైదానం చిత్తడిగా మారడంతో ఆలశ్యంగాప్రారంభం అయింది. రెండు సెషన్లపాటు ఎలాంటి అంతరాయం లేకుండా సాగింది. మూడో సెషన్ ప్రారంభం అయిన కొద్దిసేపటికే వర్షం రావడంతో అంపైర్లు ఆటను నిలిపివేసారు. ఆట ఆగిపోయే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్ 59 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 208 పరుగులుచేసింది. క్రీజులో ఉన్న కెఎల్‌రాహుల్ 105 బంతుల్లో పదిఫోర్లు, రెండు సిక్స్‌లతో 70 పరుగులుచేసి నాటౌట్‌గా ఉన్నాడు. సెంచరీ దిశగా దూసుకుపోతున్నాడు. ఆతడికి మహ్మద్ సిరాజ్ అండగా నిలిచాడు. వర్షం ఆగితేనే మ్యాచ్‌ప్రారంభం అవుతుంది. లదంటే మూడో సెషన్ ఆటపూర్తిగా నిలిచిపోతుంది. సెంచరియన్ వాతావరణశాఖ బుధవారంకూడా వర్షం కురుస్తుందని హెచ్చరించింది. తొలి టెస్ట్‌మానయ చ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. పేస్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై దక్షిణాఫ్రికా పేసర్లు చెలరేగడంతో టీమిండియా 24 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. కోహ్లీ, అయ్యర్ నాలుగో వికెట్‌కు 88 పరుగులుజోడించారు. నాలుగు ఓ వర్ల వ్యవధిలోనే ఇద్దరు వెనుదిరిగితే ఆ తర్వాత అశ్విన్ ఎనిమిదిపరుగులే చేసి నిరాశపరిచాడు. ఈపరిస్థితుల్లో శార్దూల్ ఠాకూర్‌తోకలిసి కెఎల్‌రాహుల్ జట్టును ఆదుకున్నాడు. ఏడో వికెట్‌కు 43 పరుగులుజోడించిన తర్వాత శార్దూల్ ఔట్ కాగా జస్‌ప్రీత్‌బుమ్రా సాయంతో రాహుల్ 80 బంతుల్లో అర్థసెంచరీపూరినతచేసాడు. తర్వాత ధాటిగా ఆడుతూ స్కోరుబోర్డుపరుగులు పెట్టించాడు. మార్కో జాన్సెన్ బౌలింగ్‌లోబుమ్రా ఒకే ఒక్కపరుగుతో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. సిరాజ్ సాయంతో రాహుల్ జట్టుస్కోరును 200 దాటించాడు.




మాట్లాడుతున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ

## ఒలింపిక్స్ కోసం గుజరాత్‌లో ఐదు భారీ స్టేడియాలు నిర్మాణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** ఒలింపిక్స్ కోసం బిడ్‌వేసే పట్టుదలతో ఉన్న భారత్ ఆదిశగా మరో కీలక అడుగు వేసింది. ప్రధాని స్వరాష్ట్రం గుజరాత్‌లో ఒలింపిక్స్‌ను నిర్వహించాలని భావిస్తున్న కేంద్రం అహ్మదాబాద్‌లో ఐదు భారీ స్టేడియాల నిర్మాణాలుచేపట్టనున్నట్లు తెలు స్తోంది. కేంద్రం గుజరాత్‌ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ నిర్దిష్టప్రణాళికతో పోతోంది. అక్టోబరులోనేప్రధానిమోడీ 2036 ఒలింపిక్ గేమ్స్‌తోపాటు 2030 యూత్ ఒలింపిక్స్‌కు కూడా బిడ్ వేస్తామని ప్రకటించారు. ఒలింపిక్‌క్రీడలకు 509 నుంచి 65 దేశాలు పాల్గొనే అవకాశం ఉంది. 50 నుంచి 65 దేశాలు పాలొనగనే కామన్వెల్త్‌గేమ్స్ నిర్వహణకు గత ఏడాది బర్మింగ్‌హామ్ వేలకోట్లరూపాయలు ఖర్చుచేసింది. 2026లో ఈ నరకీడలకు ఆసీస్‌లోని విక్టోరియా ముందుకొచ్చినా తర్వాత ఖర్చు భయంతో వెనక్కి తగ్గింది. ఒలింపిక్స్ నిర్వహణ ఖర్చు కామన్వెల్త్‌కంటే మూడురెట్లు అవుతుంది. అందువల్లనే గుజరాత్‌లో ఒలింపిక్స్ ఆడేందుకు అనువైన స్టేడియాలు నిర్మించాలని చూస్తున్నారు. ఇప్పటికే మోతేరా స్టేడియంలో 1.30 లక్షలమంది సామర్థ్యంతోఉంది. కానీ ఒలింపిక్స్‌కోసం మరో ఐదు భారీ స్టేడియాలు నిర్మించాలి. ఇందుకు ఇరుప్రభుత్వాలు అంగీకారానికి వచ్చాయి.

# నిన్ను కలవనీయడం లేదు జొరావర్

## కొడుకు పుట్టిన రోజున ధావన్ ఉద్వేగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** టీమిండియా స్టార్ ఓపెనర్ శిఖర్ ధావన్ తన కెరీర్‌తోపాటు తన వ్యక్తిగత జీవితంలోకూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. ఇప్పటికే భారత జట్టులో చోటు కోల్పోయిన ధావన్, తన భార్య ఆయేషా ముఖర్జీనుంచి విడిపోయి ఒంటరిగా ఉన్నాడు. ఇటీవలే ఢిల్లీలోని ఫ్యామిలీకోర్టు శిఖర్‌ధావన్ ఆయేషా ముఖర్జీకి విడాకులు మంజూరుచేసింది. అప్పటినుంచి తన కుమారుడు జొరావర్‌నున శిఖర్ కలుసు కోలేకపోయాడు. ఈక్రమంలోనే తన కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా ధావన్ ఎమోషనల్ అయ్యాడు. జొరావర్‌కు బర్త్‌డే విషెస్‌చెపుతూ ఇన్‌స్టాలో ధావన్ భావోద్వేగపూరిత పోస్టుపెట్టాడు. జొరావర్ ఆస్ట్రేలియాలో ఆయేషాతో కలిసి ఉంటున్నాడు. నిన్నునేరుగాచూసి ఏడాది అవుతోంది. మూడునెలలుగా అన్నిచోట్లా నన్ను బ్లాక్‌చేసారు. నీనుంచి నన్ను దూరంచేయడానికి ప్రయత్నిస్తున్నారు. నీతో విడియోకాల్‌లోకూడా మాట్లాడి చాలా రోజులైంది. అందుకే నీకు పుట్టిరోజు శుభాకాంక్షలు చెప్పడానికి పాతఫోటోనే పోస్టుచేస్తున్నాను. హ్యాపీ బర్త్‌డే మైడియర్‌బాయ్. నేను నీతో నేరుగా మాట్లాడలేకపోయినాఎల్లప్పుడూ టెలిపతిద్వారా కనెక్ట్ అవుతాను. నిన్ను చూసి గర్విస్తున్నా. నువ్వుబాగున్నావని తెలుసు. ఈనాన్న నిన్నెప్పుడూ మిస్‌వుతాడు. ప్రేమిస్తూనే ఉంటాడు. మనం మళ్లీ కలుసుకునే రోజుకోసం ఎదురుచూస్తుంటా. లవ్‌యు జొరా అంటూ ఇన్‌స్టాలో రాసాడు.



# వ్యవస్థలను ధ్వంసం చేస్తోన్న మోడీ సర్కార్




**ప్రజాసమస్యల కోసమే కమ్యూనిస్టు పార్టీలు**

**99వ వార్షికోత్సవ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** దేశంలోని సంస్థాగత వ్యవస్థలను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ మండిపడ్డారు. మోడీ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. మతోన్మాద, ఫాసిస్టు విధానాలతో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఖూనీచేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర, లౌకికశక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని నారాయణ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో సభను నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ఎగురవేశారు. 99 ఏళ్ల కాలంలో మరణించిన అమరవీరులకు జోహార్లర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహించగా.. జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ బివి విజయలక్ష్మి, ప్రేంపావని, చాయదేవి, రావి ప్రతిభ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి హక్కుల కోసం పోరాటం చేయాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల వరకు పార్టీని బలోపేతం చేయాలని నారాయణ పిలుపు నిచ్చారు. సీపీఐ చేసిన త్యాగాలు ఏ రాజకీయ పార్టీ చేయలేదన్నారు.

ప్రజా ఉద్యమాల్లో ఎంతో మందిని కోల్పోవలసి వచ్చిందన్నారు. ఇండియా కూటమిని బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తు న్నామని, వామపక్షాల భాగస్వామ్యం లేకుండా కూటమి బలపడటం సాధ్యం కాదన్నారు. పార్లమెంట్ నాటకీయంగా పొగబాంబు కుట్రచేసి అందరి దృష్టిని మళ్ళించారని పార్లమెంట్ సమావేశాల్లో దీనిపైన నిరసనకు దిగిన ప్రతిపక్ష ఎంపీలను బయటకు పంపించి, కేంద్రంలోని బీజేపీ కోరుకున్న బిల్లులకు ఆమోదించుకున్నారని విమర్శించారు. పొగబాంబు కేవలం ముందస్తు నాటకమని నారాయణ విమర్శించారు. దేశాన్ని కాపాడుకోవాలంటే ముందు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు.

నిజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ పాత్ర లేదన్నారు. అప్పటి బ్రిటిష్ వారికి ఆర్ఎస్ఎస్ అనుకూలంగా వ్యవహరించిందని నారాయణ మండిపడ్డారు. మతం పేరుతో బీజేపీ రెచ్చ గొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీకి అద్భుతమైన చరిత్ర ఉందని సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి సుర వరం సుధాకర్‌రెడ్డి అన్నారు.

వ్యవస్థను సమూలంగా నిర్మూలించి వర్గ దోపిడిలేని నూతన వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. సృష్టి ఉన్నంత వరకు ఎర్రజెండా ఉంటుం దని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని ముఖ్య కర్తవ్యాలతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. సీపీఐ బడుగు, బలహీన వర్గాలకు గుండె ధైర్యంగా నిలిచిందన్నారు.

# గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:** జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు పకడ్బందిగా స్వీకరించాలని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లతో కలిసి ప్రజాపాలన గ్రామ, వార్డు సబల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్చలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించడానికి ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ నెల 28 నుంచి జనవరి6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం తేవడంలో అదే సహకారం ప్రభుత్వ అధికారులు సిబ్బంది కొనసాగించాలని మంత్రి కోరారు.

ప్రజా పాలన గ్రామ సభ నిర్వహణ సమయంలో ప్రతి దరఖాస్తుదారుని 4 నుంచి 5 నిమిషాలు కేటాయించాలని అన్నారు.

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేసే కార్యాచరణ ప్రభుత్వం ప్రారంభించిందని, అర్హులందరికీ పథకాలు వర్తింప చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సమయంలో 6 గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులతో పాటు ప్రజలు తమకు ఉన్న ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తే వాటిని పరిశీలించి జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో తహసీల్దార్, ఎంపిడివో ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యటించి ప్రతి రోజు ప్రతి బృందం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు షెడ్యూల్లో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.